

పాఠకుల సేవలో మాకిది 15 సంవత్సరములు..
website : www.yagnopaveetham.com e-mail : yagnopaveetham@gmail.com
యజ్ఞోపవీతం
బ్రాహ్మణ చైతన్య మాస పత్రిక
సంపాదకులు :
"సమాజ సేవారత్న" ఓరుగంటి మల్లిక్
విడిప్రతి : రూ. 15/-
నవంబర్ 2017 పేజిలు : 40 జీవితచందా : రూ. 2000/- వార్షికచందా : రూ 200/-
ద్వాదశ జ్యోతిర్లింగాలు
సోమనాథ్
నాగేశ్వర్
వైద్యనాథ్
మహా కాళేశ్వర్
ఓంకారేశ్వర్
రామేశ్వరం
త్రయంబకేశ్వర్
మల్లికార్జున
ఘృష్ణేశ్వర్
భీమశంకర్
కేదార్‌నాథ్
కాశీ విశ్వనాథ్
యజ్ఞోపవీతం పాఠకులకు కార్తీకమాస శుభాకాంక్షలతో....
మయూర్ అగరుబత్తులు
మయూర్
లిక్విడ్ బ్లూ వారి
విశిష్ట ఉత్పత్తులు
ఉచితం
మయూర్ టాయ్‌క్లీన్
టాయిలెట్ క్లీనర్‌తోపాటు
45-00 రూ॥ల
విలువ గల
మయూర్ హెర్బల్ ఫినాయిల్
ఉచితం

Type-1

## " యజ్ఞోపవీతం "

పత్రిక నూతన చందాదారులుగా చేరాలనుకునే వారికి అద్భుత అవకాశం.

జీవిత సభ్యులుగా రూ. 2000/-లు చెల్లించే వారికి 14 సం॥రాల పాటు " యజ్ఞోపవీతం " పత్రిక పంపబడుతుంది. వీరికి యజుర్వేద సంధ్యా వందనం వి.సి.డి + సంధ్యా వందనం పుస్తకం + గాయత్రి అమ్మవారి ల్యామినేషన్ ఫోటో ఉచితంగా ఇవన్నీ పంపబడుతాయి. అంతే కాదు యజ్ఞోపవీతం పత్రిక ప్రచురించే గ్రంధాలకు మరియు ప్రమోట్ చేసే పుస్తకాలన్నింటికి 10% కమీషన్ తగ్గించి ఇవ్వబడుతుంది.

అక్టోబరు 1వ తేది నుండి డిశంబర్ 31 లోపు చెల్లించే వారికి ఈ సదవకాశం కలదు. త్వరపడండి.

జీవిత చందా రూ. 2000/- చెల్లించిన భార్యభర్త వారి ఫోటో మల్టీకలర్‌లో పత్రికలో ప్రచురించబడును.


Type-2

## జీవిత సభ్యత్వ పొందే వారికి మరో అద్భుత అవకాశం.

రూ. 2000/-లు రెండు విడతలుగా పంపే అవకాశం కలదు. మొదటి విడతగా రూ. 1000/- చెల్లిస్తే వారికి యజుర్వేద సంధ్యా వందనం వి.సి.డి. + సంధ్యా వందన పుస్తకం పంపబడుతుంది. రెండు నెలల కాలపరిమితిలో రెండవ విడత రూ. 1000/-లు చెల్లిస్తే శ్రీ గాయత్రి మాత ల్యామినేటెడ్ ఫోటో పంపబడును.

ఈ సదవకాశం అక్టోబరు 2017 నుండి డిశంబర్ 17 వరకు మాత్రమే.

రెండు విడతల పైకం చెల్లించిన వెంటనే జీవిత చందా దారుని భార్యభర్తల ఫోటో మల్టీకలర్‌లో ప్రచురించబడును.



Type-3

## యజ్ఞోపవీతం పత్రిక కొత్తగా చందాదారులను చేర్పించే వారి కోసం

10 మంది వార్షిక చందాలు చేర్పించిన వారికి శ్రీ గాయత్రిమాత ల్యామినేషన్ ఫోటో పంపబడును.

20 మంది వార్షిక చందాలు చేర్పించేవారికి యజుర్వేద సంధ్యా వందనం వి.సి.డి. + సంధ్యా వందనం పుస్తకం ఉచితంగా పంపబడును.

ఈ సదవకాశం అక్టోబరు 1 నుండి డిశంబర్ 31 వరకు మాత్రమే.

Type-4

## " యజ్ఞోపవీతం "

పత్రికకు 2 సం॥రాలు చందా రూ. 400/- చెల్లించే వారికి శ్రీ గాయత్రి మాత ల్యామినేషన్ ఫోటో ఉచితంగా పంపబడును.

వివరములకు : యజ్ఞోపవీతం, 5/51, శివాలయం వీధి, మార్కాపురం - 523 316.

అకౌంట్ నెం. స్టేట్ బ్యాంక్ ఇండియా ఆన్‌లైన్ నెం. 30186257961

ఇంటర్‌నెట్ బ్యాంకింగ్ వారి కొరకు IFS Code : SBIN0012918

సిండికేట్ బ్యాంక్ ఆన్‌లైన్ అకౌంట్ నెం. 36673070001720, IFS Code:SYNB00013667, యజ్ఞోపవీతం, మార్కాపురం పేరుతో పంపవచ్చు.

# ఈ పత్రిక ముఖ్యోద్ధేశ్యం

**పురాణ ఇతిహాసాలు వెల్లడించినట్లు బ్రాహ్మణుడు ఆదర్శవంతుడుగా ఉండాలి. అపుడే సమాజం బాగుంటుంది. "సర్వేజనా సుఖినోభవంతు" అని కోరుకునే బ్రాహ్మణుడు తాను ఆచరించాల్సిన బాధ్యతలను గుర్తుచేసి, తద్వారా సమాజంలో మంచి ఆదర్శవంతమైన మార్పు తేవడానికే ఈపత్రిక కృషిచేస్తుంది.**

ఈ పత్రికలోని ప్రతి అంశం ప్రతి మనిషీ ఆచరిస్తే **"స్వర్గధామమే"** అవుతుంది.

**ఇది ఒక కులపత్రిక కాదు.ఇది ప్రజాహిత పత్రిక**

**ప్రతి బ్రాహ్మణుడిపై వున్న బాధ్యతలు :**

**1.దేశభక్తి** **2.హిందుత్వం**
**3.ఆస్తికత్వం** **4.సదాచారాల సంరక్షణ**
**5.వేదాల పరిరక్షణ** **6.శీలత**

ఇత్యాది గుణాలు కలిగి, సంఘంలో ఆదర్శపాత్రుడై వుండాలని 'యజ్ఞోపవీతం' అభిలషిస్తుంది.

## యజ్ఞోపవీతం పత్రిక చందా వివరాలు

**వార్షిక చందా రు. 200/-**
**3సం॥లకు రు. 580/-**
**5సం॥లకు రు. 950/-**
**జీవితచందా రు. 2,000/-**

గమనిక:- పైకం యం.ఓ. లేదా ఆన్‌లైన్ ద్వారా పంపగలరు.
చిరునామా :-యజ్ఞోపవీతం,5/51,శివాలయం వీధి, మార్కాపురం- 523316కు పంపండి.

**S.B.I.Online A/C No: నెం:30186257961For NETT BANKING I.F.S.Code: S.B.I.N0012918**
**SYNDICATE BANK.Online A/C No: నెం:36673070001720, I.F.S.Code: Sy.NB.00013667,**నెట్‌బ్యాంకింగ్/ చెక్కుట్రాన్ఫర్ చేసేవారికి అదనపు ఖర్చులేదు.
**S.B.I.ఆన్‌లైన్‌లో నగదుగా** చెల్లించేవారు అదనంగా రు.60/- చెల్లించవలెను.

**డి.డి.లు యజ్ఞోపవీతం,మార్కాపురం పేరుతో పంపవచ్చు.**

వివరాలకు: యజ్ఞోపవీతం,5/51,శివాలయం వీధి,మార్కాపురం-523316,ప్రకాశంజిల్లా.
సెల్: 9966250595.
ప్రకటనదారులు కూడా పైచిరునామాను సంప్రదించగలరు.
సెల్:9440458966.
ఫోన్: 08596-222325.
08596-222216.

ప్రారంభం: అక్టోబర్-2004

# యజ్ఞోపవీతం

5/51,శివాలయం వీధి,మార్కాపురం-523316,ప్రకాశంజిల్లా
సెల్: 9966250595, ఫ్యాక్స్: 08596-222325.





**గాయత్రి మంత్రం**

ఓం భూర్భువ స్సువ: । ఓం తత్సవితు ర్వరేణ్యం
భర్గో దేవస్య ధీమహి । ధియో యోన:ప్రచోదయాత్

సంపుటి : 15(9) నవంబర్ -2017 సంచిక : 8

## విషయసూచిక

యజ్ఞోపవీతం వివాహబంధం లభించు ప్రాంతాలు : 4
సంపాదకీయం : 5
డిసెంబరు,జనవరి ముహూర్తాలు,పండుగలు,సెలవులు : 6
సమాజాన్ని జాగృతం చేసిన ఎందరో బ్రాహ్మణులున్నారు. కానీ..
బ్రాహ్మణ జాతిని జాగృతం చేసే నాయకులు ఎవరూ లేరా? : 7,8,9
కార్తీక పూర్ణమినాడే త్రిపురాసుడ్ని వధించింది : 10,11
వార్తలు :12
నక్షత్ర గాయత్రి మంత్రములు :13
వార్తలు :14
చనిపోయినవారిని హిందువులు ఎందుకు దహనం చేస్తారు? దానికి కారణం:15
**ధారావాహికం:** ఆధ్యాత్మరామాయణం :16,17
వార్తలు : 18
ఆంధ్రప్రదేశ్‌లో అర్చకుల గతి ఇంతేనా? : 19
ఎదుటివారు చెప్పేది నిజమా కాదా తెలుసుకోవచ్చు : 20
ఈ ఐదు అద్భుతాలను ఇప్పటికీ సైటిస్టులు కనుక్కోలేకపోతున్నారు : 21
**ధారావాహికం:**బ్రాహ్మణౌన్నత్వము -శ్రీమేరికపూడి సీతాపతిరావు : 22,23
**ధారావాహికం:**:ఉపనిష్కధలు -ఉద్గిదోపాశన : 24,25
**ధారావాహికం:** వ్యక్తిత్వ వికాసం- మీకు మీరే వెలుగొందండి. : 26
ఎలాంటివారినైనా మనదారిలో తెచ్చుకోవచ్చు తెలుసా? : 27
**ధారావాహికం: మహనీయులు:** విజయకృష్ణగోస్వామి : 28
**ధారావాహికం:** ఆరోగ్య యజ్ఞం-మీపండ్లపై మరకలు, పాచిని ఇలా తొలగించుకోవచ్చు : 29
**ధారావాహికం:** మహిళాపేజి-దేవయాని కథ : 30
పుట్టిన తేదీతో మీ లక్కీని తెలుసుకోండి : 31
**ధారావాహికం:** ఉద్యోగ సమాచారం : 32
**ధారావాహికం:** చిన్నారుల పేజి- బకాసుర వధ : 33
**ధారావాహికం:** నవంబరు నెల రాశిఫలాలు : 34,35
యజ్ఞోపవీతం-వివాహబంధం,వధూవరుల సమాచారం : 36
*వివాహసమాచారం* : 37
వివాహపరిచయ వేదికల సమాచారం : 38

email : yagnopaveetham@gmail.com
Website : www.yagnopaveetham.com

గమనిక: ఈపత్రికలో ప్రచురించిన వ్యాసాలు రచయిత వ్యక్తిగత అభిప్రాయాలే. వాటికి పబ్లిషర్‌కు గానీ, ఎడిటర్‌కు గానీ సంబంధంలేదని స్పష్టం చేయుచున్నాము. - **సంపాదకులు**

## మా స్వచ్ఛంద ప్రతినిధులు

శ్రీఏ.సుదర్శనరావు,మియాపూర్,హైదరాబాద్,సెల్: 9963203924
శ్రీదోర్భాల కాశీనాథ్‌శర్మ,ఫత్తేనగర్,హైదరాబాద్,సెల్: 9441674418.
శ్రీకొండూరి వెంకట సుబ్రహ్మణ్యం,ఉండి,సెల్:9292659347,8816276614.
శ్రీచీమలమర్తి వెంకట సుబ్బారావు,ఒంగోలు, ఫోన్: 08592-237035.
శ్రీముప్పాళ్ళ శివప్రసాదరావు,నరసరావుపేట,సెల్:9247332807,08647-231580.
శ్రీ యం.సుబ్రహ్మణ్యశర్మ,రైల్వేకోడూరు,కడపజిల్లా,సెల్:7702632655.

### విలేకరులు

శ్రీ వంకా శ్రీహరిప్రసాదరావు,నెల్లూరు,సెల్: 8019979039.
శ్రీ గుదె అనంతరామయ్య,దుర్గి,గుంటూరుజిల్లా,సెల్: 9959147854.
శ్రీమతి కంభాలూరు వాణీమూర్తి(భాగ్యలక్ష్మి),సోమశిల,నెల్లూరుజిల్లా,
శ్రీ ద్వారకా శ్రీనివాస్,విజయనగరం,సెల్: 9849434509/7396560574.
శ్రీ కె.కృష్ణకిషోర్,ధర్మవరం,అనంతపురం జిల్లా,సెల్:9246865655.
శ్రీ నిట్టూరు జగదీష్‌బాబు,కానాల,కర్నూలుజిల్లా,సెల్:8978328266.
శ్రీవి.రమేష్‌శర్మ,విజయపురం,చిత్తూరుజిల్లా,సెల్:8096875111.
శ్రీసోమయాజుల రవీంద్రశర్మ,తోప్రాన్,మెదక్‌జిల్లా,సెల్:9440324181.
శ్రీలోకా రమేష్ చంద్ర,కనిగిరి,ప్రకాశంజిల్లా,సెల్: 9912309893.
శ్రీఅన్నవరం సత్యనారాయణరావు,నెల్లూరు,సెల్:9000744463

*గమనిక:* ప్రాతినిధ్యంలేనిప్రాంతాల్లో విలేకరులను తీసుకొనబడుతుంది. ఆసక్తి ఉన్నవారు సెల్:9966250595 ను సంప్రదించగలరు.2పాస్ పోర్టుసైజు ఫోటోలు,బయోడేటా, రూ.200/- పంపిన, వారికి ఐడెంటిటి కార్డు, ఒక బ్యానర్,రసీదు పుస్తకము పంపబడును. నియమితులైనవారు వార్తలు పంపుతూ,యజ్ఞోపవీతంపత్రిక చందాలు బుక్ చేయ వచ్చును.

## యం.ఓ పంపే చందాదారులకు సులువైన మార్గం

మీరు పోస్టాఫీసులో ఈ.యం.ఓ పంపుతున్నారు. అలాగాక మీ ఊరిలోని పోస్టాఫీస్ ఆన్‌లైన్ సదుపాయం వున్నవారు ఈ విధంగా చేయవచ్చు. ఓరుగంటి అశ్వర్థ మల్లికార్జున్ పేరుతోగల పోస్టల్ సేవింగ్ ఖాతా నెం.3038427696,మార్కాపురం శాఖకు మీ ఊరి నుండి ఈ ఖాతాకు జమ చేయవచ్చును.మీరు ఈ. యం.ఓ కు అయ్యే రూ.100/-లకు రూ.5/- పోస్టల్ కమీషన్ ఖర్చు కూడా లేకుండా నేరుగా మాఖాతాకు జమచేయవచ్చు. అయితే మీరు ఏరోజు, ఎంత మొత్తం, ఎందుకోసం జమచేసింది *మాసెల్:9966 250 595/ 9440458966కు యస్.యమ్.యస్ తప్పక పంపాలి.* అలాచేయలేని వారు పోస్టాఫీసులో 0.50 పైసల కార్డు తీసుకుని మీరు పైకం కట్టిన తేది, ఎందు కోసం, ఎంత మొత్తం పంపింది మా కార్యాలయానికి తప్పక తెలియపర్చాలి. *అలా చేయకపోతే మాకు వివరాలు తెలియక మీరు కోరుకున్నది పంపడానికి వీలు పడదని గమనించగలరు.*

**యజ్ఞోపవీతం,శివాలయంవీధి, మార్కాపురం-523316, ప్రకాశంజిల్లా,ఆంధ్రప్రదేశ్**

గమనిక: యజ్ఞోపవీతం పత్రికపై మీ అభిప్రాయాలను ఒక పోస్టు కార్డుమీద అర్థయ్యేలా వ్రాసి పంపండి.ప్రచురిస్తాం!
– సంపాదకులు

## యజ్ఞోపవీతం పత్రిక, సాయిసన్నిధి,వివాహబంధం -5 ఈ ప్రాంతాల్లో కూడా లభించును.

హైదరాబాద్‌లో – శ్రీఏ.సుదర్శనరావు,మియాపూర్,హైదరాబాద్,సెల్: 9963203924.
హైదరాబాద్‌లో – చందానగర్,హైదరాబాద్,సెల్: 7702221053.
తమిళనాడులో – పోరూరు,మద్రాసు,సెల్:9500039386.
కర్ణాటకలో: ధార్వాడా – సెల్:8660478528.
నెల్లూరులో– శ్రీకామేశ్వరప్రసాద్–సెల్: 9492933026,8309768129.
ఒంగోలులో –ఖద్దర్‌రోడ్ సెల్:8886133123.
వారిని సంప్రదించి అక్కడనే డబ్బు చెల్లించి పొందవచ్చును.

### నవంబరు నెలలో యజ్ఞోపవీతం పత్రిక చందాలు చేర్పించిన ఆత్మీయులు

శ్రీకొండూరి వేంకట సుబ్రహ్మణ్యం,ఉండి– 2మంది వార్షికచందాలు
శ్రీవంకా శ్రీహరి ప్రసాదరావు,నెల్లూరు – ముగ్గురి వార్షిక చందాలు
అఖిల బ్రాహ్మణ నిత్యాన్న దాన సత్రం,త్రిపురాంతకం–2వార్షిక చందాలు.
వీరందరికీ ధన్యవాదాలు!

**యజ్ఞోపవీతం చేతపట్టి బ్రాహ్మణుడిగా గర్వపడండి!**
**బ్రాహ్మణ కార్పోరేషన్ సేవలను వినియోగించుకొని తలెత్తుకు జీవించండి!**
**తోటి బ్రాహ్మణునికి సహాయపడండి !!**


### చందాదారులకు గమనిక:

ప్రతినెలా 20వతేదీలోగా మీకు "యజ్ఞోపవీతం"పత్రిక అందనట్లయితే 20–30లోగా మీరు మీచందానెంబరు తెలుపుతూ, సెల్:9966250595కు యస్.యం.యస్.తెలపండి!

### రచయితలకు విజ్ఞప్తి

బ్రాహ్మణులను చైతన్యపరిచే వ్యాసాలు,బ్రాహ్మణ ఔన్నత్యం చాటే వ్యాసాలు,కవితలు,ప్రముఖుల పరిచయాలు(వారిఫోటోతో) మాకు పంపిన మీ పేరుతో ప్రచురించగలం.
–సంపాదకులు.

గాయత్రీ యంత్రం






# సంపాదకీయం

## ఇక గుళ్ళో దళిత అర్చకులు
## గుడి బయట భిక్షగాళ్ళగా మాజీ అర్చకులు!

శబరిమల అయ్యప్పస్వామి దేవాలయంలో ఈఏడాది అర్చకునిగా దళిత వ్యక్తిని ఎంపిక చేశారు. ఇది దళితులకు ఎంతో అనందింపజేసింది. మరి బ్రాహ్మణులకు తీరని ఆవేదన కలిగించింది. అంటే దళితులకు అర్చకులుగా కొలువిచ్చి నందుకు కాదు. అర్చకత్వం చేసే బ్రాహ్మణుల కడుపుకొట్టడమే కదా అని కడుపు రగిలిపోతున్నవారు అనేకమంది బ్రాహ్మణులకు ఎవరు సమాధానమిస్తారు. ఎవరి వృత్తి ధర్మాలను వారు నిర్వహించాలన్నది శాస్త్రం. అన్ని కులాలు వారి వారి వృత్తి ధర్మాలను వారు విడిచివేస్తున్నారు. బ్రాహ్మణుల్లో కూడా కులవృత్తిని పాటించేవారు కేవలం 30నుండి 40శాతం మందే ఉన్నారు. వారినీ ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాల కారణంగా బ్రాహ్మణులు వారి వృత్తిని వదులుకుంటున్నారు. తాతతండ్రుల కాలంగా గుళ్ళను వంశపారంపర్యంగా అంటిపెట్టుకొని వారి ఇంటిని, భార్యాపిల్లల కన్నా, తన ఆరోగ్యం కన్నా గుడే తమ సర్వస్వమని,దాని బోగోగులు చూస్తూ,ఆస్తికత్వాన్ని కాపాడుతున్నా బ్రాహ్మణులకు చివరకు దక్కేది తాము అర్చకత్వం చేసే గుడి బయట భిక్షచేసుకోవడమే అవుతున్నది. దళితులు తమ వృత్తి ధర్మాన్ని వీడడం,ఇతరుల వృత్తిని కోరుకోవడమేనా? ఏం మీరే (బ్రాహ్మణులే) అర్చకులుగా ఉండాలా? మిగతావారు ఉండకూడదా? అనేది కొందరి వితండ వాదం. ఓకే అదాం!. రిజర్వేషన్ల ఫలాలతో తాత,తండ్రులు, ఆఖరుకు భార్యాభర్తలతోపాటు కుటుంబమంతా రిజిర్వేషన్లు విద్య,ఉద్యోగ,ఉపాధిరంగాల్లో లబ్ధి పోందుతున్నట్లే, **బ్రాహ్మణులకు కూడా రిజర్వేషన్లు ఇవ్వండి**,మీ కులవృత్తి కాని అర్చకత్వంను మీరే తీసుకోండి మాకెలాంటి అభ్యంతరం లేదనే బ్రాహ్మణులు అనేకులు ఉన్నారు. తమ వృత్తిధర్మాలనే అంటిపెట్టుకొనే జనరేషన్‌వారు తమ ఇల్లే గుడిగా మలుచుకొని వారి వారి వృత్తి ధర్మాలను ఆచరిస్తారు. దళితులకు గానీ,దళితులను ఆ విషయంగా సమర్ధించేవారు కూడా తోటి మానవులైన బ్రాహ్మణులతో జాలిచూపైనా రిజర్వేషన్ కల్పించి,వారి బ్రతుకుల్ని కాపాడండి. ఇంతకంటే బ్రాహ్మణ అర్చకులు ఏమీ కోరరు. ఇందుకు ప్రభుత్వం అంగీకరిస్తే,వారికి వంశపారంపర్యంగా చేస్తున్న కులవృత్తిని వదిలి,అన్యుల మాదిరిగా తమకు ఇచ్చిన రిజర్వేషన్ల పరంగా వచ్చిన ఉద్యోగులు చేసుకొంటూ బ్రతుకీడుస్తారు. ఇలాగాక ప్రభుత్వం అర్చకత్వాలను బ్రాహ్మణులకు గాక,అన్యులకు ఇచ్చే అన్యులు దేవాలయ అర్చకత్వం చేసుకొంటే, ఇక మాజీ అర్చకులుగా మిగిలిన బ్రాహ్మణులు,తాము అర్చకత్వం చేసిన గుడి మెట్ల దగ్గర అడుక్కోవలసి వస్తుంది. దీనివల్ల బ్రాహ్మణులు అన్నివిధాలా చితికిపోవచ్చు, అన్యులు బాగుపడతారనుకుంటే అది అత్యాసే అవుతుంది. ఈపాపం ప్రభుత్వం మీద,పాలకులమీద,అర్చకత్వం చేసే అన్యుల మీద పడకమానదు.



– ఓరుగంటి మల్లిక్,
సంపాదకులు



# డిసెంబర్,జనవరి నెలల ముహూర్తాలు,పండుగలు,

**శుక్రమౌఢ్యమి:** **29-11-2017రా.1:26ని॥ల** నుండి **20-2-2018ఉ.5:21** వరకు

**పుష్యమాసం 19-12-2017 నుండి 17-1-2018 వరకు డిసెంబరు 2017**

22శుక్రవారం: పుష్య శుద్ధ చవితి శ్రవణం కుంభ ఉ.11.34 వ్యాపారం

24ఆదివారం: పుష్య శుద్ధ షష్ఠి శతభిషం కుంభ ఉ.11.26 వ్యాపారం.

## డిసెంబరు,జనవరి నెలల పండుగలు,సెలవులు

**1**వతేది మిలాద్-ఉన్-నబీ
**2**వతేది జ్యేష్ఠకార్తె
**3**వతేది దత్తాత్రేయ జయంతి
**5**వతేది పరశురామ జయంతి
**6**వతేది సంకటహర చతుర్ధశి
**9**వతేది ఫలసప్తమి
**10**వతేది కాలభైరవాష్టమి
**16**వతేది మూల కార్తె,మాసశివరాత్రి.
**24**వ తేది సుబ్రహ్మణ్యషష్ఠి.
**25**వతేది క్రిస్మస్
**26**వతేది బాక్సింగ్ డే
**29**వతేది ముక్కోటి(వైకుంఠ)ఏకాదశి
పూర్వాషాఢ కార్తె

**1**వతేది ఆంగ్ల నూతన సంవత్సర ప్రారంభం
**5**వతేది సంకట హర చతుర్థి
**6**వతేది శ్రీత్యాగరాజస్వామి ఆరాధన
**11**వతేది ఉత్తరాషకార్తె
**12**వతేది స్వామి వివేకానంద జయంతి
**13**వతేది భోగి
**14**వతేది మకర సంక్రాంతి
**24**వ తేది రథసప్తమి,సూర్యజయంతి
**24**వతేది శ్రవణకార్తె
**26**వతేది గణతంత్ర దినోత్సవం
**28**వతేది భీష్మ ఏకాదశి
**29**వతేది విశ్వకర్మ జయంతి
**31**వతేది సంపూర్ణచంద్రగ్రహణం.

# శివపంచాక్షరీ స్తోత్రమ్

నాగేంద్రహారాయ త్రిలోచనాయ
భస్మాంగరాగాయ మహేశ్వరాయ
నిత్యాయ శుద్ధాయ దిగంబరాయ
తస్మై'**న**' కారాయ నమశ్శివాయ.

మందాకినీ సలిల చందన చర్చితాయ
నందీశ్వర ప్రమథనాథ మహేశ్వరాయ
మందారపుష్ప బహుపుష్ప సుపూజితాయ
తస్మై'**మ**' కారాయ నమశ్శివాయ.

శివాయ గౌరీ వదనాబ్జ భృంగ
సూర్యాయ దక్షాధ్వర నాశకాయ
శ్రీనీలకంఠాయ వృషధ్వజాయ
తస్మై'**శి**' కారాయ నమశ్శివాయ.



వశిష్ఠకుంభోద్భవ గౌతమార్య
మునీంద్ర దేవార్చిత శేఖరాయ
చంద్రార్క వైశ్వానర లోచనాయ
తస్మై'**వ**' కారాయ నమశ్శివాయ.

యక్షస్వరూపాయ జటాధరాయ
పినాక హస్తాయ సనాతనాయ
దివ్యాయ దేవాయ దిగంబరాయ
తస్మై'**య**' కారాయ నమశ్శివాయ.

పంచాక్షరమిదం పుణ్యం యః పఠేత్ శివసన్నిధౌ
శివలోక మవాప్నోతి శివేన సహ మోదతే.

ఇవాళ కాదు రేపు అని ఎప్పుడూ అనేవారు పెద్ద సోమరిపోతులు

# సమాజాన్ని జాగృతం చేసిన బ్రాహ్మణులున్నారు కానీ,బ్రాహ్మణులను జాగృత పరిచే నేతలే లేరా?

**స్వా**తంత్రోద్యమంలో భారతీయులను జాగృతపర్చిన వారు బ్రాహ్మణులు.ప్రతి పార్టీలకు నాయకత్వం వహించిందీ బ్రాహ్మణులు,ఆస్తికత్వానికి,నాస్తికత్వానికి రెంటికీ ఎదురీడి నిలించిందీ బ్రాహ్మణులు. దేశ రక్షణకు ఎదురీడి నిలిచిందీ, దేశంకోసం నావీ,ఎయిర్‌లైన్,మిలటరీలో ధైర్యంగా పాల్గొన్నదీ బ్రాహ్మణులు.వేదవేదాంగాలను ఔపోసనపట్టి,జాతికి అంకితం చేసిందీ బ్రాహ్మణులే. ఉపాధ్యాయ,కళారంగంలో, సినీరంగంలో, క్రికెట్‌వంటి రంగాల్లో,రాజకీయ రంగాల్లోసైతం బ్రాహ్మణులే జాతిని జాగృతం చేసి,ఆదర్శంగా నిలిచారు.

కానీ..కానీ... ఇప్పటి మన దౌర్భాగ్యం.

మన జాతిని జాగృతపర్చేనాయకులే కరువయ్యారు.బ్రాహ్మణులను ఒకే ఒక్కసారి జాగృతం చేసిన కోట శంకర శర్మ బ్రహ్మగర్జన అనంతరం ఇక ఎవరూ లేరనే చెప్పాల్సి వస్తుంది.వారు మన ఐక్యతను చాటిచెప్పగలిగారు కానీ, జాతి అభ్యున్నతికి ఏమాత్రం వినియోగపడలేదనే చెప్పక తప్పదు.

“మొండివాడు అంతరికంటే బలవంతుడు” అన్నట్లు ఆనాటి బ్రహ్మగర్జన సమయంలో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబును బ్రాహ్మణులకు కొన్ని సీట్లు కేటాయించాలని కోరారు. అయితే అపుడు చంద్రబాబు బ్రాహ్మణులు కూడా సీట్లడిగేవరా? అంటూ హేళనగా మాట్లాడారని ప్రచారం జరిగింది.ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో బ్రాహ్మణులకు సీట్లు కేటాయించలేదు.ఇది గత చరిత్ర. ఇపుడు బ్రాహ్మణుల కూడా సీట్లు కేటాయించాలన్న స్థితిలో అన్ని రాజకీయ పార్టీలు గుర్తించాయనే భావిస్తున్నాం.

నిస్వార్ధంగా తమ మానప్రాణాలు,ఆస్థిపాస్తులు త్యాగం చేసిన బ్రాహ్మణుడు నేడు అన్నిరంగాల్లోను నిరాధరణకు గురి అవుతున్నాడు.అందుకే జాతీయస్థాయిలోనూ,రాష్ట్రస్థాయిలో బ్రాహ్మణ జాతిని జాగృత పర్చే నాయకులు కావాలి. వారు రావాలి.

బ్రాహ్మణజాతిలో ఉన్న జాడ్యం. ఈర్ష్యాద్వేషాలే. దీనివల్ల మనం అధ:పాతాళానికి నెట్టవేయబడుతున్నాం. ఒకరు ఎదుగుతుంటే మనం వారిని ఎదగనీయం.వాడిని ఎలా క్రిందికి పడేయాలో అని వాడి గురించే విషప్రచారం చేసి, వాడిని ఎదగనీయ కుండా చేస్తున్నాం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో **ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘాల సమాఖ్య** ఒక్కటే ఉండేది. రాష్ట్ర మంతా ఒకే నాయకత్వం ఉండేది.

ప్రభుత్వ పరంగా ఎలాంటి లబ్ధి పొందలేదు. కనీసం సంఘానికి స్థలం కానీ,భవనంగానీ,నిధులు కానీ పొందలేకపోయాం. ఒకటిగా ఉన్నప్పుడే మనం ప్రభుత్వ పరంగా లబ్ధి పొందనిది, ఇపుడు రాష్ట్రంలో రాష్ట్రస్థాయిలో రిజిష్టర్ కాబడిన సంఘాలు డజనుకు పైగా ఉన్నాయి. అరడను సంఘాలు ఒకమోస్తరుగా ఉంటే, కేవలం రెండు,మూడు పంఘాలు పోటీపోటీ పడుతున్నాయి.ఇన్ని సంఘాలు ఏర్పడ్డం వల్ల జాతీ జాగృతం కావడంలేదు. పదవులకోసం అర్రులు చాచే వారికి పదవులు పొందుతున్నారు. ఆయా నాయకత్వాలు ఇదే అదునుగా వారినుండి డబ్బులు దండుకూంటూ పదవులు కట్టబెడుతున్నాయి. దీంతో బ్రాహ్మణుని కష్టనష్టాలు,గ్రామ,మండల స్థాయిలో బ్రాహ్మణుల సమస్యలు తెలియనివారు నాయకులుగా తీసుకుంటున్నారు. శీలత కొరవడిన వారు సైతం దీంట్లో జొరబడుతున్నారు. అలాగే రాష్ట్ర నాయకత్వంలో కొందరు క్రిందిస్థాయి సంఘ స్థాపన వాటి సాధక బాధకాలు,వారి సమస్యలు-పరిష్కరాలనేవి తెలియనివారు రాష్ట్రస్థాయి అధ్యక్ష,కార్యదర్శులు వంటి కీలక పదవులు చేపట్టి, వారి సంఘంలో చిన్నా,చితకా పదవులు పొందినవారిని వారి ప్రాంతాలలో సభలు నిర్వహింపజేసి,సన్మానాలు పొందుతూ కాలం వెళ్ళదీస్తున్నారు. ఇలా ఇటీవల ఒక ప్రాంతంలో తాను పదవి అందుకున్న నేరానికి, అధినాయకత్వం సభ ఏర్పాటుకు లక్ష రూపాయలు అప్పుచేసినా,ప్రాంతీయంగా

మిగతా 8వ పేజీలో . . .

7వ పేజీ తరువాయి. . .

ముపై మంది కూడా హాజరు కానీ స్థితిలో బ్రతుకుజీవుడా అని సభను ముగించి వెళ్లారు.ఇలా సభలు నిర్వహించడం వల్ల ఎవరికి ఏ ప్రయోజనం కూడిందో అర్ధంకాదు. కాకపోతే.. స్థానికంగా తనకు రాష్ట్రస్థాయి పదవి వచ్చినందని తెలుపుకునేందుకు,అధినాయకత్వం తాము ఇన్ని సభలు నిర్వహించామన్న లెక్కకు మాత్రమే మిగులుతుంది.

ఇటీవల చంద్రబాబు బ్రాహ్మణకార్పొరేషన్ ఏర్పాటు చేయడంవల్ల చంద్రబాబును విమర్శిస్తూనే కార్పొరేషన్ ప్రవేశపెట్టిన పథకాలు గురించి మాత్రం ప్రచారం చేస్తూ, వాటిని బ్రాహ్మణులందరూ వినియోగించుకోవాలి కోరు తున్నారు. మంచిదే. అయితే మన రాష్ట్రసంఘం ఏమి చేస్తుంది? అనేది వారు చెప్పడం లేదు. బ్రాహ్మణులకు సంబంధించిన సమస్యలు అసలు ఏమిటి? వాటికి పరిష్కారాలు ఏమిటన్నది సూచించారా? అంటే అదీ లేదు. పోనీ జాతీయ స్థాయిలో అటు మోడీనో,బ్రాహ్మణుడైన కేంద్ర ఆర్ధికమంత్రి జైట్లీనిగానీ,లేదా రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రాబాబు ను కలిసి మా సమస్యలివి పరిష్కరించండి విజ్ఞప్తి చేశారా అంటే అదీలేదు.పోనీ ప్రతిపక్ష నేతను కలిసి బ్రాహ్మణుల సమస్యలు ఇవి - అధికార పక్షం ఇవి చేయలేకపోతుందని సమస్యను ప్రజల మరియు ప్రభుత్వ దృష్టికి తీసుకొనిరా గలిగారా? అంటే అదీ లేదు. ఏవీ చేయక మన జాతి ఎట్లా ఎదుగుతుంది చెప్పండి.

2014ఎన్నికలకు ముందు ఎన్నికల ప్రచారంలో భాగంగా పాదయాత్రకు విచ్చేసిన చంద్రబాబుకు బ్రాహ్మణులకు కార్పొరేషన్ లాంటిది ఏర్పాటుచేసి,బ్రాహ్మణులను ఆదుకో వాలని ప్రస్తుత కార్పొరేషన్ చైర్మన్ వేమూరి ఆనంద సూర్య విజ్ఞాపన మేరకు చంద్రబాబు కార్పొరేషన్ ఏర్పాటు చేయబట్టి ఈనాడు రాష్ట్రంలో సుమారు 50వేలమంది బీద బ్రాహ్మణులు లబ్ధి పొందడం జరిగింది.దీన్ని ఎవరైనా కాదనగలరా?

చంద్రబాబును చూచి తెలంగాణాలో ఏ బ్రాహ్మణు డూ,ఏ సంఘ నాయకుడు విజ్ఞప్తి చేయకపోయినా కే.సి.ఆర్ తెలంగాణాలో ప్రవేశపెట్టారు.తెలంగాణాలో ప్రతి బ్రాహ్మణు డూ, ప్రతి అర్చక, పురోహితులు కే.సి.ఆర్‌కు దీవెనలు అంది స్తున్నారు. మన ఆంధ్రప్రదేశ్‌లో మన వ్యక్తిగత ద్వేషాలు లేదా పార్టీపరంగా ఆలోచిస్తూ కార్పొరేషన్‌ను డిగ్రేడ్ చేయడమో లేదా కార్పొరేషన్ బాధ్యులను విమర్శించడం ఎంతవరకు సబబో మనం ఆలోచించుకోవాలి. కార్పొరేషన్ నిర్వహించే పథకాల్లో లోపాలు ఉంటే వాటిని కార్పొరేషన్ దృష్టికి తీసుకొనివచ్చి,తద్వారా మనవారికి మేలు కలిగేలా చూడాలి. కార్పొరేషన్ నియోజకవర్గ సమన్వయకర్తలను,జిల్లా స్థాయి సమన్వయకర్తలను తొలగించడంలో విపరీతమైన దుమారం వాట్సాప్‌లు,యస్.యం.యస్‌లు,ఫేస్‌బుక్‌లో విమర్శించడం కార్పొరేషన్ ప్రతిష్టను దిగజార్చినట్లే అవుతుంది కదా. ఐ.వై.ఆర్‌ను ఏదో మేలుచేస్తున్నామని పనిగట్టు కొని సభలు, సమావేశాలు జరిపినందున మన పరువే బజారునపడింది కదా.

ఐ.వై.ఆర్ తన ఐ.ఏ.యస్ కేడర్‌లో ఆయన స్వతం నిర్ణయాలు,ఆయనకు పిలిచి కట్టపెట్టిన అధినాయకత్వాన్ని ఫేస్‌బుక్ ద్వారా విమర్శించడం వంటి చర్యలు ఆయన్ను దోషిగా నిలబెట్టాయి తప్పితే ఆయన్ను ఎవరూ విమర్శించదగ్గ వ్యక్తేకాదు. మన సంఘంలో ఉండే వ్యక్తే మన సంఘ నాయకుల గురించి విమర్శిస్తే అధినాయకత్వంగా మీరైనా ఆ వ్యక్తిని తొలగించరా? ఆయన పార్టీ వ్యక్తికాదు.ప్రభుత్వ సేవకుడుగా పనిచేశారు. కార్పొరేషన్‌కు రిటైర్డ్ ఐ.ఏ.యస్‌ను నియమించడం వల్ల బ్రాహ్మణ సమాజం అంతా గర్వపడింది. అదే ఆయన ఆ ప్రభుత్వ నిర్ణయాలను విమర్శించడంతో చాలామంది మనవారే సమాధానం ఇవ్వలేకపోయారు. కానీ ఆయన గౌరవాన్ని ఎవరూ పోగొట్టలేరు.ఆగౌరవాన్ని ఆయన అదేవిధంగా కాపాడుకోవాల్సిన స్థితి ఉంది.

ఇక తెలుగుదేశం పార్టీవారికే పదవులు,ఋణాలు ఇస్తున్నారు అనేది కొందరు బ్రాహ్మణ సంఘ నాయకులు విమర్శ. పార్టీకి సేవచేసిన వ్యక్తికే కార్పొరేషన్ ఛైర్మన్ పదవులు,డైరెక్టర్ పదవులు ఇస్తారు. ఇది జగమెరిగిన సత్యం. అదే విధంగా చంద్రబాబు కోరుతున్న బ్రాహ్మణ మైలేజ్ తెలుపుకొనేందుకు శాసనసభ్యులు లేదా అధికార పార్టీ ఇన్‌చార్జీల నుండి శిఫారసు కోరుతున్నారు. ఇది ఏ పార్టీ అయినా ఆశించడంలో తప్పలేదు. అయితే వారిలో బీదా బిక్క కాకుండా ఉన్నవారికే కట్టబెడితే మనం విమర్శించాలి. అంతేకాదు. మనం నిజమైనా బీదవానికి సహాయం కోరి, వారికై మనం పోరరాడి సాధించగలిగాలి.

మిగతా ప్రక్కపేజీలో . . .

8వ పేజీ తరువాయి. . .

ఇవాళ ఈ పార్టీ అధికారంలో చేసిన పనిని,రేపు మరో పార్టీ అధికారంలోకి వస్తే అదే చేయదా? ఎలాగైతేమి అందరూ మన జాతికే న్యాయం చేయగలిగేలా చూడాలి. ఇలా ఆశించడంలో తప్పులేదనుకుంటాను.

ఆంధ్రరాష్ట్రంలో మొట్టమొదటి సమస్య. అర్చకు లది.మన తెలుగువారు,మన ప్రక్క ఉన్న తెలంగాణా రాష్ట్రంలో అర్చకులకు కే.సి.ఆర్.ప్రభుత్వం అర్చకుడంటే తలెత్తుకొని జీవించేలా,ఆత్మాగౌరం,ఆత్మస్థైర్యం పొందేలా ప్రభుత్వ స్కేళ్ళను ఫిక్స్ చేస్తుంటే మనం ఆంధ్రరాష్ట్రంలో రూ. 5వేలు ఇవ్వండి,రూ. 10వేలు ఇవ్వండీ అంటూ దేవుడికన్నా,ప్రభుత్వ పాలకుల్ని కాళ్ళావేళ్ళాపడుతున్నాం.

ఈసమస్యను జాతీయ,రాష్ట్ర బ్రాహ్మణ సంఘనేతలు ఉమ్మడిగా రాష్ట్రముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిని కలిసి సామరస్యంగా,సానుకూలంగా అర్చకులను ప్రభుత్వోద్యోగు లుగా గుర్తింపు, తగిన స్కేళ్ళలో జీతం లభించేలా చూడాల్సిన బాధ్యత ఉంది.

పనిలో పనిగా బ్రాహ్మణులకు రానున్న అసెంబ్లీ, పార్లమెంటు సీట్లను తమకు కూడా కేటాయించాలని,వారిని విజ్ఞప్తి చేస్తూ,మనవాళ్ల ఎక్కువ జనాభా ఉన్న ప్రాంతాలను కూడా తెలుపుతూ అవకాశం ఇవ్వాలని కోరాలి. ఈ పార్టీ కొన్ని సీట్లు కేటాయించగలిగితే మరో పార్టీకూడా మనవారికే ఆయా సీట్లు కేటాయించబడుతుంది.ఇందులో ఎలాంటి సందేహం ఉండదనే భావిస్తున్నాం.

బ్రాహ్మణజాతి అభ్యున్నతికి తగు సూచనలు, సలహాలు ముఖ్యమంత్రికి,ప్రతిపక్ష పార్టీకి ఇపుడే అంద జేయాలి.

మన ప్రగతికోసం మన వ్యక్తిగత ఇగోలను,వ్యక్తిగత ద్వేషాలను మనం ప్రక్కన పెడితో మనం సాధించలేనిది ఏదీ లేదని నిఖ్ఖచ్చిగా చెప్పగలం.

ఈ వ్యాసం,ఒకరిని పొగడ్డానికో,ఒకరిని ధూషించ డానికి కాదు.మన లోపాలను మనం చర్చించుకొని మనం సరిదిద్దుకోవడానికే తప్ప మరొకటికాదని గమనించాలి.

బ్రాహ్మణ సేవకుడిగా. . .

మీ ఓరుగంటి మల్లిక్.

# కార్పొరేషన్ సక్సెస్ స్టోరీస్

ఆంధ్రాలో బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా ఋణం పొంది లబ్ది పొందినవారు అలాగే తెలంగాణాలో బ్రాహ్మణ పరిషత్ ద్వారా ఋణం పొంది లబ్ది పొందిన వారు వారి సక్సెస్ స్టోరీ లను మీ ఫోటోతో గుండ్రని అక్షరాలతో వ్రాసి మా కార్యాలయానికి పంపితే వాటిని మేము ప్రచురిస్తాం.

దీనివల్ల ప్రజలకు,మన సోదరులకు కార్పొరేషన్ రుణాలు ఎంతవరకు వినియోగపడు తున్నాయి. వాటివల్ల లబ్ది పొందిన కుటుంబం ఆర్థికంగా,సామాజికంగా ఎలా ఎదగగలిగిం దన్నది తెలియజెప్పడానికే ఈ శీర్షికను ప్రవేశ పెట్టాం.

ఇతర పథకాలవారు వినియోగించు కున్న వారు కూడా తమ సక్సెస్ స్టోరీలను మీ ఫోటోతో వివరంగా, మీసెల్ నెంబరు తెలుపుతూ మన **"యజ్ఞోపవీతం"** కార్యాలయానికి పం పండి. ఉచితంగానే ప్రచురిస్తాం.

ఇక మరెందుకు ఆలశ్యం. వెంటనే తెల్ల కాగితం తీసుకొని కలంతో వ్రాసి పంపండి. లేదా తెలుగు డి.టి.పి చేయించి పంపండి. ప్రచురిస్తాం.

**యజ్ఞోపవీతం,**
**బ్రాహ్మణ చైతన్యమాస పత్రిక**
**5/51,శివాలయం వీధి,**
**మార్కాపురం-523316,**
**ప్రకాశంజిల్లా,ఆంధ్రప్రదేశ్.**

# కార్తీక పూర్ణమి రోజే త్రిపురాసుర సంహారం జరిగింది



కార్తీకమాసం ఎంతో విశిష్టమైన మాసం. హరిహరులకు కూడా ఇష్టమైన మాసమిది. సూర్యోదయంకు ముందే ప్రతిరోజూ తలస్నానం చేసి శివ దర్శనం చేయడం ఈ మాసంలో ప్రాముఖ్యం. అందుకే శైవక్షేత్రాల్లో ఈ మాసంలో భక్తులతో కిటకిటలాడుతుంది.

కార్తీక పూర్ణమి రోజునే త్రిపురసుర సంహారం జరిగింది. ముల్లోకాలనూ ముప్పుతిప్పలు పెడుతూ పీడాంచిన త్రిపురాసురుడి పీడ విరగడ కావడంతో దేవతలు ఆ రోజున దీపావళి పండుగ చేసుకున్నారని ప్రతీతి. అందుకే ఈ పున్నమిని 'త్రిపురారి పౌర్ణమి' అని కూడా అంటారు.

కార్తీక పున్నమినాడు చిన్నా పెద్దా దేవాలయాలన్నీ అసంఖ్యాకమైన దీపాల వెలుగులతో ధగ ధగలాడుతూ కనువిందు చేస్తాయి. నిత్యదీపారాధన చేయని వారు కార్తీక పున్నమి నాడు 365 వత్తులను ఒక్కటిగా చేసి, అవునేతితో తడిపి మట్టి ప్రమిద లేదా కొబ్బరి చిప్పలో దీపం వెలిగిస్తే ఏడాది పొడవునా దీపారాధన చేసిన ఫలం దక్కుతుందని ప్రతీతి. కార్తీక పున్నమి ఉదయం విష్ణుపూజకు, రాత్రి శివపూజకు అనుకూలమైనవి. శివకేశవుల అనుగ్రహం కోరేవారు ఆ రోజు ఉదయం వైష్ణావాలయాల్లో అర్చనలు జరిపిస్తారు. రాత్రివేళ శివాలయాల్లో అర్చనలు, అభిషేకాలు నిర్వహిస్తారు. కొన్ని ప్రాంతాల్లో అరటి దొప్పల్లో దీపాలను వెలిగించి, వాటిని నీటిలో వదులుతారు. దీపదానాలు చేస్తారు. ఉసిరికాయ మీద దీపాలు వెలిగించే ఆచారాన్ని కూడా కొన్ని చోట్ల పాటిస్తారు.

చాలామంది కార్తీక పున్నమి రోజున క్షేత్రదర్శనం చేసుకునేందుకు ఆసక్తి చూపుతారు. క్షేత్ర దర్శనానికి వీలు లేకున్నా, మంత్రోపదేశం పొందిన వారు కార్తీక పున్నమి వేళ నిష్ఠగా మంత్రజపం సాగించినట్లయితే విశేష ఫలం దక్కుతుందని ఆధ్యాత్మిక గ్రంథాలు పేర్కొంటున్నాయి. ఏకకాలంలో శివకేశవుల అనుగ్రహాన్ని పొందడానికి కార్తీక పున్నమికి మించిన రోజు మరేదీ లేదు. చాలా ప్రాంతాల్లో కార్తీక పున్నమి రోజున తులసి చెట్టును శ్రీమహాలక్ష్మిగా, ఉసిరికొమ్మను శ్రీమహావిష్ణువుగా భావించి, భక్తిశ్రద్ధలతో వాటికి కల్యాణం జరిపించే సంప్రదాయం కూడా ఉంది.

**కార్తీక పూర్ణమి ఎలా వచ్చింది?**

కార్తీక మాసంలో చంద్రుడు పూర్ణమి రోజున కృత్తిక నక్షత్రంలోకి వచ్చినపుడు కార్తీక పూర్ణమి అంటారు.

***కార్తీక దీపం ప్రాముఖ్యత....***

కార్తీక పూర్ణమిరోజు దేవదీపావళి అంటారు. ఏకాదశి శుద్ధ ద్వాదశి, పూర్ణమి, శుక్లపక్షంలో వచ్చే పూర్ణమి కార్తీక మాసంలో ముఖ్యమైనవి.

కార్తీక పూర్ణమి రోజున రుద్రాభిషేకం, శ్రీసత్యనారాయణస్వామి వ్రతం, కేదారేశ్వరవ్రతం, దీపదానం చేయడం వలన మంచి జ్ఞానం, సంపదలు, స్వర్ణప్రాప్తి, కలుగుతుంది. సాలగ్రామ దానం, ఉసిరికాయల దానం చేయడం మంచిది.

**365వత్తుల దీపం....**

సంవత్సరంలో ఉండే 365రోజులు కనుక 365 వత్తులతో శివాలయంలో లేదా నదీ ప్రాంతాల్లోనూ లేదా తులసికోట ముందు ఈ దీపంను వెలిగించడం జరుగుతుంది.

**విజయాల కోసం..**

పూర్ణమి రోజు మన ఇంట్లో తులసికోటవద్ద ఒక పీటను సుభ్రంగా కడిగి, ఆ పీటపై ముగ్గులు వేసి, ఒక వెండి గిన్నెలో పాలుపోసి, చంద్రుని కిరణాలు ఆ వెండి గిన్నెలోని పాలపై పడేలా పావుగంటసేపు ఉంచి, చంద్రుని అష్టోత్తరం చదివి మన కోర్కెలు తలచుకొన్న మనకు విజయం లభిస్తుంది. చంద్రుడు లక్ష్మీదేవికి తమ్ముడు. ఇలా ప్రతినెలా పూర్ణమిరోజుచేస్తే సిరిసంపదలు, మానసిక బత్తిడుల నుండి ఉపసమనం, సకల విషయాల్లో విజయం చేకూరుస్తుంది

పౌర్ణమినాడు లక్ష్మీఅష్టోత్తరంతోపాటు

*ఓం చంద్రసహోదరియ్యే నమ:*

*ఓం శరవణ సుబ్రహ్మణ్యాయనమ:*

*ఓం కార్తీకేయనమ:*

*అంటూ మీశక్త్యానుసారం ధ్యానిస్తే*

*సకల ఐశ్వర్యాలు, సుఖశాంతులు కలుగుతాయి.*

దేవుని దగ్గర దీపం వెలిగిస్తూ. . .

**సాజ్యం త్రివర్తి సంయుక్తం వహ్నినా యోజితం ప్రియం।**
**గృహాణ మంగళం దీపం త్రైలోక్య తిమిరావహమ్॥**
**భక్త్యా దీపం ప్రయచ్ఛామి దేవాయ పరమాత్మనే।**
**త్రాహిమాం నరకాత్ ఘోరాత్ దివ్య జ్యోతిర్నమోస్తుతే॥**



**జ్వాలాతోరణం. ..**

కార్తీక పున్నమి రోజు కొన్ని చోట్ల శివాలయాల్లో జ్వాలా తోరణాన్ని నిర్వహిస్తారు. దీపకాంతులతో ధగధగలాడే జ్వాలాతోరణం కింది నుంచి భక్తులు ఉత్సాహంగా పరుగులు పెడుతుంటారు. ఇలా చేయడం వల్ల సకల పాపాలూ నశిస్తాయని విశ్వసిస్తారు. శివాలయాల్లో జ్వాలా తోరణం నిర్వహించడానికి పౌరాణిక నేపథ్యం ఉంది. క్షీరసాగర మథనంలో మొదటగా హాలాహలం వెలువడుతుంది. లోకాలన్నింటిని కబళించేలా హాలాహలం దూసుకుపోతుండటంతో పరమశివుడు దానిని ఉండగా చేసుకుని మింగబోయాడు. పూర్తిగా మింగేస్తే తన ఉదరంలో పదిలంగా ఉన్న లోకాలన్నీ నశించే ప్రమాదం ఉన్నందున శివుడు దానిని తన కంఠంలోనే బంధించి ఉంచుతాడు. పరమశివుడు హాలాహలాన్ని మింగడంతో పార్వతీదేవి ఆందోళన చెందుతుంది. హాలాహల జ్వాలలు తన భర్తకు హాని కలిగించరాదంటూ అగ్నిదేవుడిని ప్రార్ధించింది. ఆమె ప్రార్ధనతో అగ్నిదేవుడు చల్లబడ్డాడు. అందుకు ప్రతీకగా పార్వతీదేవి అగ్ని స్వభావం గల కృత్తికా నక్షత్రానికి సంకేతమైన కార్తీక పౌర్ణమి నాడు జ్వాలా తోరణం ఏర్పాటు చేసి,తన భర్తతో కలసి దాటింది. ఆ మంటల వేడి నుంచి ఉపశమనం కలిగించడానికే శివుడిని నీటితోనూ,పంచామృతాలతోను అభిషేకం చేస్తారు.

**వనభోజనాలు. ..**

కార్తీకమాసంలో వనభోజనాలు చేయడం అనాదిగా వస్తున్న ఆచారం. సుప్రశిద్ధ శైవ, వైష్ణవ క్షేత్రాలలో, కొండ ప్రాంతాల్లో ఈ వనభోజనాలు నిర్వహిస్తున్నారు. మానవాళి మనుగడకు పత్రహరితమే కీలకమని చెప్పటంతో పాటు **"వృక్షో రక్షతి రక్షిత:"** అని పిలుపు నివ్వడం కార్తీకమాస వనభోజనాల ఆంతర్యం. విష్ణువుకు ప్రతీతికరమైన ఉసిరిక చెట్టు కింద పనస ఆకుల విస్తర్లలో భోజనాలు చేయడం కార్తీక వనభోజనాలు చేస్తారని పెద్దలు చెబుతారు.

# బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ ఛైర్మన్ శ్రీవేమూరి ఆనందసూర్యతో పాఠకుల ముఖాముఖి



ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ వెల్‌ఫేర్ కార్పొరేషన్ ఛైర్మన్

శ్రీవేమూరి ఆనందసూర్యతో
**"యజ్ఞోపవీతం"**
పాఠకులు కార్పొరేషన్ అవలంభిస్తున్న పథకాల గురించి,మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు నిర్వంచేందుకు తగు సూచనలు,సలహాలు,అంతేగాక మీరు కార్పొరేషన్
తరుపున మీరు ఏమైనా సమస్యలు ఎదుర్కొంటున్నా వాటిని
క్లుప్తంగా,గుండ్రని అక్షరాలతో వ్రాసి మా "యజ్ఞోపవీతం"కార్యాలయానికి పంపితే ఛైర్మన్‌గారి సమాధానలతో ప్రచురిస్తాము. ఇంకెందుకు ఆలశ్యం వెంటనే కలంపట్టి మీ సమస్యలను, సూచనలను, సలహాలను
పంపించండి!

**యజ్ఞోపవీతం,**
**బ్రాహ్మణ చైతన్యమాస పత్రిక**
**5/51,శివాలయం వీధి,**
**మార్కాపురం-523316.ప్రకాశంజిల్లా,ఏ.పి.**

## ఘనంగా శ్రీశైలంలో భాగవత సప్తాహం

స్థానిక శ్రీసదాశివానంద ఆశ్రమ ప్రాంగణంలో హైదరాబాద్ వాస్తవ్యులు నందిరాజు రవీంద్రనాథ్‌శర్మ అంజనీకుమారి దంపతుల ఆధ్వర్యంలో అక్టోబరు 12వ తేదీ నుంచి 18వ తేదీ వరకు భాగవత సప్తాహం వైభవోపేతంగా నిర్వహించబడింది. ఆచార్య శలాక రఘునాధశర్మచే భాగవత ప్రవచనం జరుపబడింది. భాగవతంలోని రమణీయ ఘట్టాలను రఘునాధశర్మ ఉపనిషత్ వేదార్ధ ప్రమాణాలతో వివరించి శ్రోతలను మంత్ర ముగ్ధులను కావించారు. రెండు తెలుగు రాష్ట్రాలలోని అనేక ప్రాంతాల నుంచి బ్రహ్మణ బంధువులు కుటుంబ సమేతంగా విచ్చేసి సప్తాహంలో సమన్వయ సహకారాలతో,స్నేహృద్భావ రీతిలో పాల్గొని భాగవత జ్ఞానాన్ని పొందారు. కాట్‌పల్లి రామకృష్ణ శర్మ,చందూ,శంకర్ అర్చకత్వంలో శ్రీలక్ష్మీ గణపతి హెూమం,రుద్రహెూమం,ఆయూష్ హెూమం, చండీ యాగం, శ్రీలక్ష్మీనారాయణ హెూమం నిర్వహింపబడినవి. చివరి రోజున శ్రీరుక్మిణీ కళ్యాణం వైభోవంగా కన్నుల పండుగలా జరిగింది. ఈ కార్యక్రమాలన్నీ లోకకళ్యాణాన్ని సమాజహితాన్ని ఉద్దేశించి నిర్వహింపబడినాయి. ఈ కార్యక్రమాలలో సదాశివానంద ట్రస్టు వ్యవస్థానక అధ్యక్షులు జొన్నలగడ్డ కామేశ్వరశర్మ సహకారం అందించారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఆర్.జె.డి స్వర్ణ ప్రయాగరావు, సూరి వ్యాసకుమార్,యల్లాప్రగడ శ్రీధర్‌రావు,వెంకటేశ్వరరావు ,కె.యజ్ఞప్రసాద్,యం. శ్రీకృష్ణప్రసాద్,యం.యస్.యన్. మూర్తి, బూరరాజు నారాయణమూర్తి,పి.వి.యల్.నరసింహారావు, సూరి శశాంక్,డా॥ సూరి లలిత తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుకు బ్రాహ్మణుల అండ

రాజమహేంద్రవరం: బ్రాహ్మణులంతా చంద్రబాబుకు అండగా ఉంటారని ఏ.పి.బ్రాహ్మణ సేవాసంఘ అధ్యక్షులు జ్వాలాపురం శ్రీకాంత్ అన్నారు. తూర్పుగోదావరిజిల్లా రాజమహేంద్రవరంలో అక్టోబర్ 15వ తేదీన బ్రాహ్మణ మహిళాసదస్సులో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సదస్సులో రాష్ట్ర మహిళావిభాగం అధ్యక్షురాలుగా రెంటచింతలదీప్తిని ఎంపిక చేసినట్లు ప్రకటించారు. మహిళా సాధికారిత సాధించాలంటేచట్ట సభల్లో 33శాతం ప్రాతినిధ్యం ఇవ్వాలని కోరారు. క్షేత్రస్థాయిలో అర్హులకు సంక్షేమ పథకాలు అందించడంలో కొంతనిర్లక్ష్యం జరుగుతోందని, ఆ లోపాలను సరిదిద్ది పూర్తి స్థాయిలో న్యాయం చేయాలని కోరారు. మహిళా విభాగం 8అంశాలతో కూడిన ఎజండాను ఏకగ్రీవంగా తీర్మానించారు. సదస్సుకు మేయర్ పంతం శేషసాయి ముఖ్యఅతిధిగా హాజరయ్యారు.

### యజ్ఞోపవీతం చందాదారులకు గమనిక:-


ప్రతినెలా "యజ్ఞోపవీతం" పత్రిక మీకు 20వ తేదీ లోగా అందక పోతే సెల్:9966250595కు 20వ తేదీ తరువాత యస్.యం.యస్ చేయండి. మీకు మరో పత్రిక పంపుతాం. 30వతేదీ తర్వాత తెలిపితే పత్రికను తిరిగి పంపడం వీలుకాదని మనవి చేస్తున్నాం.

–సంపాదకులు



RDS Prakashh

హోమియోటుడే


Dr. Hahnemann

✆ 98 480 28 655

2011 సం॥ ఏప్రిల్‌లో ప్రారంభమై... రెండు తెలుగు రాష్ట్రాలలోని ప్రముఖ హోమియో వైద్యుల సలహాలు, సూచనలు, ఆరోగ్య వ్యాసాలతో పాటు...

✻ హోమియో విజయాలు ✻ సినీరంగంలో హోమియో అభిమానులు ✻ హోమియో స్టూడెంట్స్ ✻ హోమియో వైద్యరంగ మహనీయులు ✻ హోమియో కవితలు ✻ సింగిల్ డోస్ ✻ హోమియో న్యూస్ తదితర శీర్షికలతో ముస్తాబై రెగ్యులర్‌గా వస్తోంది.

☞ విడి ప్రతి రూ.20/-

చదవండి... చదివించండి..! చందాదారులుగా చేరండి...చేర్పించండి..!

చిరునామా: డోర్ నెం. 8-3-281, సెకండ్ ఫ్లోర్,
హైదరాబాద్ రెస్టారెంట్ పక్కన, యూసుఫ్‌గూడ బస్తీ,
హైదరాబాద్-500045. ఫోన్: 98 480 28 655.

పాత సంచికలు లభించును


| 'హోమియోటుడే' చందా వివరాలు | |
|---|---|
| సంవత్సర చందా | రూ.240/- |
| 2 సం॥ల చందా | రూ. 450/- |
| 4సం॥ల చందా | రూ.900/- |
| జీవిత చందా | రూ.5,000/- |

♦ రూ.1000/- చందా కట్టిన వారికి తొలి ఏడాదికి చెందిన 12 సంచికలు ఉచితం


✻ R.D.S. Publications ఆంధ్రాబ్యాంక్ ఆన్‌లైన్ కరెంట్ అకౌంట్ నెం: 17121110000566 ✻

⟹ వివరాలకు సంప్రదించండి: ఆర్.డి.యస్.ప్రకాష్; ఫోన్: 98 480 28 655


విజయానికి వేయి మంది తండ్రులు.పాపం వైఫల్యమే అనాధ.



# నక్షత్ర గాయత్రి మంత్రములు



*ప్రతిదినము ఆనాటి నక్షత్ర మంత్రమును యధాశక్తిగ జపించిన దైవానుకూలత కలుగును. జన్మ నక్షత్ర జపము.విశేష ఫలము నిచ్చును.ఏ నక్షత్రము వారు ఆ నక్షత్ర జపం చేయవలెను.*

**1.అశ్వని** : ఓం అశ్వముఖాభ్యాం విద్మహే దేవభిషగ్భ్యాం ధీమహి తన్నో శ్వినౌ ప్రచోదయాత్

**2.భరణి** : ఓం మహిషారూఢాయ విద్మహే ధండధరాయ ధీమహి తన్నో కాల: ప్రచోదయాత్॥

**3.కృత్తిక** : ఓం సప్తజిహ్వాయ విద్మహే మేషారూఢాయ ధీమహి తన్నో వహ్ని: ప్రచోదయాత్॥

**4.రోహిణి** : ఓం చతుర్ముఖాయ విద్మహే వేదకర్తేచ ధీమహి తన్నో బ్రహ్మ ప్రచోదయాత్॥

**5.మృగశిర** : ఓం శచీనాధాయ విద్మహే సహస్రాక్షాయ ధీమహి తన్నో ఇంద్ర: ప్రచోదయాత్॥

**6.ఆరుద్ర** : ఓం వృషవాహాయ విగ్మహే శూలహస్తాయ ధీమహి తన్నో రుద్ర: ప్రచోదయాత్॥

**7.పునర్వసు** : ఓం దేవమాత్రే చ విద్మహే దేవగురవే చ ధీమహి తన్నో గురు: ప్రచోదయాత్॥

**8.పుష్యమి** : ఓం తారానాధాయ విద్మహే చక్షుశ్శ్రవసే చ ధీమహి తన్నో పితృభ్య: ప్రచోదయాత్॥

**9.ఆశ్రేష** : ఓం నాందీదేవేభ్యో విద్యహే వంశవర్ధకేభ్యో ధీమహి తన్నో నాగ: ప్రచోదయాత్॥

**10.మఖ** : ఓం నాందీదేవేభ్యో విద్మహే వంశవర్ధకేభ్యో ధీమహి తన్నో పితృభ్య: ప్రచోదయాత్॥

**11.పుబ్బ** : ఓం రశ్మిమాలాయ విద్మహే మహాద్యుతికరాయ ధీమహి తన్నో భగ: ప్రచోదయాత్॥

**12.ఉత్తర** : ఓం ప్రభాదీప్తాయ విద్మహే తేజస్యరాయ ధీమహి తన్నో ర్యమా ప్రచోదయాత్॥

**13.హస్త** : ఓం కాశ్యపేయాయ విద్మహే ఆదిత్యాయచ ధీమహి తన్నో రవి: ప్రచోదయాత్॥

**14.చిత్త** : ఓం వృత్రపుత్రాయ విద్మహే ప్రజాపతయే ధీమహి తన్న స్త్వష్టా ప్రచోదయాత్॥

**15.స్వాతి** : ఓం అంతర్గతాయ విద్మహే బహిశ్చరాయ ధీమహి తన్నో వాయు: ప్రచోదయాత్॥

**16.విశాఖ** : ఓం వజ్రహస్తాయ విద్మహే సప్తజహ్వాయ ధీమహి తన్నో ఇంద్రాగ్నే ప్రచోదయాత్॥

**17.అనూరాధ** : ఓం ఛాయానాధాయ విద్మహే నభశ్చరాయ ధీమహి తన్నో మిత్ర: ప్రచోదయాత్॥

**18.జ్యేష్ఠ** : ఓం గజధ్వజాయ విద్మహే వజ్రాయుధాయ ధీమహి తన్నో శ్శక్ర: ప్రచోదయాత్॥

**19.మూల** : ఓం దైత్యనాధాయ విద్మహే విదికృతయే ధీమహి తన్నో ధనుజ: ప్రచోదయాత్॥

**20.పూర్వాషాఢ** : ఓం ప్రాణాధారాభ్యో విద్మహే రసరూపాభ్యో ధీమహి తన్నో ఆప: ప్రచోదయాత్॥

**21.ఉతకతరాషాఢ:** ఓం పితృప్రీణనేభ్యో విద్మహే శ్రాద్ధాధిపతిభ్యో ధీమహి తన్నో విశ్వేదేవా: ప్రచోదయాత్॥

**22.శ్రవణం** : ఓం విశ్వావాసాయ విద్మహే రమానాధాయ ధీమహి తన్నో విష్ణు: ప్రచోదయాత్॥

**23.ధనిష్ఠ** : ఓం ధ్రువాదిభ్యశ్చ విద్యహే ప్రభాసాన్తేభ్యశ్చ ధీమహి తన్నో వసవ: ప్రచోదయాత్॥

**24.శతభిషం** : ఓం జలాధిపాయ విద్మహే పాశహస్తాయ ధీమహి తన్నో వరుణ: ప్రచోదయాత్॥

**25.పూర్వాభాధ్ర** : ఓం వ్యాఘ్రాజినాయ విద్మహే జైకపాదాయ ధీమహి తన్నో రుద్ర: ప్రచోదయాత్॥

**26.ఉత్తరాభాద్ర** : ఓం మహారుద్రాయ విద్మహే సర్వభూషాయ ధీమహి తన్నో హిర్బుధ్య: ప్రచోదయాత్॥

**27.రేవతి** : ఓం అధన్తాయచ విద్మహే పాయసాన్నాయ ధీమహి తన్నో పూషా ప్రచోదయాత్॥

**28.అభిజిత్** : ఓం మాలాధరాయ విద్మహే కుండీకరాయ ధీమహి తన్నో బ్రహ్మ ప్రచోదయాత్॥

ఆకలితో వున్న వారికి కడుపునిండా తిన్నవారు ఇద్దరూ సహేతుకంగా ఆలోచించలేరు.

# తెలంగాణాలో పూజారుల్ని పెళ్లిచేసుకుంటే రూ.3లక్షలు

హైదరాబాద్: పూజారులు, పురోహితులు,వేదపండితులకు వివాహం కావడం కష్టసాధ్యంగా మారిందని,ఈ నేపధ్యంలో వారి వివాహాల ప్రోత్సాహక ప్రోత్సాహక పథకాన్ని ప్రవేశపెట్టామని తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ అధ్యక్షులు కె.వి.రమాణాచారి తెలిపారు. పెళ్ళైన తర్వాత ఆయా దంపతుల పేర్ల మీద రూ.3 లక్షలను ఉమ్మడి ఖాతాలో ఫిక్సిడ్ డిపాజిట్ చేస్తామని చెప్పారు. రాష్ట్రంలోని పేద బ్రాహ్మణ విద్యార్ధులకు వివిధ పథకాల కింద సాయం చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ఇటీవల సచివాలయంలో జరిగిన బ్రాహ్మణ పరిషత్ కార్యవర్గ సమావేశంలో ఆయన అధ్యక్షత వహించారు. ఎంపి.కెప్టెన్ లక్ష్మీకాంతరావు ఢిల్లీలో ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి వేణుగోపాలాచారి ఎమ్మెల్సీ సతీష్,సువర్ణ సులోచన తదితరులు పాల్గొన్నారు. **"సరస్వతీ విద్యా ప్రశక్తి పథకం"** కింద 150మంది బ్రాహ్మణ విద్యార్ధులకు ఆర్ధిక సాయం మంజూరు చేశామని తెలిపారు. పదోతరగతిలో 90శాతం మార్కులు సాధించిన వారికి రూ.7,500/-లు,ఇంటర్‌లో 90శాత మార్కులు సాధించిన వారికి రూ.10వేలు,డిగ్రీలో 75శాతం మార్కులు పొందిన వారికి రూ.15వేలు,పి.జీలో 70శాతం మార్కులు పొందిన వారికి రూ. 20వేలు,వృత్తివిద్య కోర్సుల్లో 80శాతం మార్కులు పొందిన వారికి రూ.35వేలు,చొప్పున మంజూరు చేశామన్నారు. **వివేకానంద విదేశీ విద్యా నిధి పథకం కింద** 56మందికి కోటి 18లక్షల రూపాయలను అందజేశారు. 14వేద విద్యాలయాలకు రూ.25లక్షల సాయం చేస్తున్న మన్నారు.58మంది **ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ముగ్గురికి 29కోట్ల ఆర్ధిక సాయం అందజేస్తామని రమణాచారి తెలిపారు.భోధనా రుసుముల పథకం కింద** ఆరుగురిని ఎంపిక చేశామని,విద్యార్ధులకు పోటీపరీక్షల శిక్షణ కోసం రూ.2లక్షల చొప్పున మంజూరు చేశామని,**వాగ్దేవి పథకం కింద టోఫెల్,జి.ఆర్. ఈ తదితర కోర్సులకు శిక్షణ కోసం** 52వేల రూపాయలు, ఆర్ధిక సహాయం, **బ్రాహ్మణులు వేయి చెల్లిస్తే పరిషత్ రూ.3వేలు కలిపి రూ.2లక్షల వైద్య భీమాపథకాన్నిచేపడుతున్నామని,దీర్ఘకాలిక వ్యాధులకు రూ.5లక్షల భీమా సాయాన్ని మంజూరు చేస్తామని తెలిపారు.**

# నవంబరు 2వతేదీన చంద్రబాబును అభినందిచనున్న ఏ.ఐ.బి.యఫ్ ప్రతినిధులు

-కోటశంకరశర్మ వెల్లడి

దేశంలో మొట్టమొదటిసారిగా ఆంధ్రప్రదేశ్‌లో బ్రాహ్మణుల అభ్యున్నతి కోరుతూ బ్రాహ్మణ కార్పొరేషన్‌ను ప్రారంభించినందుకు నంబరు 2వతేదీన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబును ఆల్ ఇండియా బ్రాహ్మిణ్ ఫెడరేషన్ ప్రతినిధులతో కలిసి,ఆయన్ను అభినందించనున్నట్లు కోట శంకరశర్మ తెలిపారు. రాష్ట్రంలో 50వేలమంది పేద బ్రాహ్మణులకు ఈ కార్పొరేషన్ పరంగా సహకరించనున్నట్లు ఆయన చెప్పారు.**ఆల్ ఇండియా బ్రాహ్మిణ్‌ఫెడరేషన్‌కు 10ఎకరాల స్ధలం ఉచితంగా కేటాయించాలని వారు చంద్రబాబును కోరనున్నట్లు తెలిపారు.**ఏ.ఐ.బి.యఫ్ ఆంధ్రప్రదేశ్‌లో రిజిస్ట్రేషన్ చేసుకొని గత 20ఏళ్ళగా ఆల్‌ఇండియాలో అగ్రగామిగా ఉన్నదని చెప్పారు.

*దేశవ్యాప్తంగా అగ్రవర్ణాలవారికి 19శాతంరిజర్వేషన్ కల్పించాలి.*

**దేశవ్యాప్తంగా ఉన్న అగ్రవర్ణాల వారికి 19శాతం రిజర్వేషన్ కల్పించి అగ్రవర్ణాలవారిని ఆదుకోవాలని తాము డిమాండ్ చేస్తున్నా మని ,ఇదే విషయాన్ని కూడా చంద్రబాబుకు విన్నవించి,తగురీతిన సహకారం అందించాలని తాము కోరనున్నట్లు శంకరశర్మ వివరించారు.**

## రూ.200కోట్లు మంజూరు చేసేందుకు సి.యం.అంగీకారం

*- కార్పొరేషన్ ఛైర్మన్ ఆనందసూర్య వెల్లడి.*

**ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్‌కు వచ్చే బడ్జెట్‌లో రూ.200కోట్లను మంజూరు చేయగలమని హామీ ఇచ్చిరని కార్పొరేషన్ చైర్మన్ ఆనందసూర్య సింహాచలంలో విలేకర్లకు వెల్లడించారు.**రాష్ట్రంలో బ్రాహ్మణ కార్పొరేషన్ సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని ఆయన అన్నారు.బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేసిన తర్వాత రాష్ట్రప్రభుత్వం ఇప్పటి వరకు సుమారు రూ.140కోట్లను సంక్షేమ పథకాల అమలుకు వినియోగించామని,మిగిలిన రూ.70కోట్లను ఈ ఆర్ధిక సంవత్సరం ముగిసేలోగా ఖర్చు చేసేందుకు ప్రణాళికను రూపొందించామన్నారు.రానున్న ఆర్ధిక సంవత్సరలో రూ.200కోట్లతో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపడతామని ఆయన అన్నారు.

చదవండి! **సాయిసన్నిధి** సెల్:9966250595.

**బాబా ఆత్మీయుల మాసపత్రిక**, వార్షిచందా రూ.200/-, విడిప్రతి రూ.15/-

**చిరునామా:-**సాయిసన్నిధి,5/51,శివాలయం వీధి,మార్కాపురం-523316. ప్రకాశంజిల్లా

# చనిపోయిన వారిని హిందువులు ఎందుకు దహనం చేస్తారు? దానికి కారణాంలేంటి?

ప్రపంచవ్యాప్తంగా అనేక మతాలకు చెందిన ప్రజలు తమ వర్గ ఆచారాలను,సాంప్రదాయాలను పాటిస్తూ జీవనం సాగిస్తున్నారు. అయితే ఏ మతాన్ని తీసుకున్నా అందులో తమ మతానికి చెందిన వ్యక్తి చనిపోతే పూడ్చడమో,కాల్చడమో చేస్తారు. వారి పద్ధతులను పాటిస్తూ కార్యక్రమాలు చేస్తారు. ఇక హిందూమతంలో అయితే చనిపోయిన వ్యక్తులను దహనం చేస్తారు. మరి అలా ఎందుకు దహనం చేస్తారో తెలుసా..? దాని వెనుక ఉన్న ఆచారాలనే ఇపుడు తెలుసుకుందాం.మనిషి బతికి ఉన్నప్పుడు తెలిసో తెలియకో ఎంతో కొంత పాపం చేస్తాడు కదా. ఇక కొందరైతే నిరంతరం పాపాలు చేస్తూనే పోతారు. అయితే ఎవరైనా చనిపోతే హిందూ మతంలో మాత్రం ఆచార ప్రకారం దహనం చేస్తారు. అలా అగ్నిలో వేసి దహనం చేయడం వల్ల అతనికి ఉండే మరుసటి జన్మలోనైనా అతను పాపాలు చేయకుండా పరిశుద్ధుడై జీవిస్తారు. ఇక ఇందుకు గల మరో కారణం ఏమిటంటే. ..

చనిపోయిన వ్యక్తి శరీరాన్ని ఆత్మ అలాగే అంటి పెట్టుకుని ఉంటుంది. ఆత్మ ఆ శరీరాన్ని వదిలి వెళ్లాలంటే దాన్ని దహనం చేయాలి.అలా చేస్తేనే శరీరం నుంచి ఆత్మ విడిపోయి మరొక దేహాన్ని చూసుకుంటుంది.దహనం చేయనంత వరకు ఆత్మ అలాగే ఉంటుంది. కనుకనే దహనం చేసినా నీటి ప్రవాహం ఉన్న నదులు,చెరువుల వద్దే ఆ పనిచేస్తారు.దీంతో ఆత్మ పరిశుద్ధ మవుతుందని నమ్ముతారు.ఈ క్రమంలో దహనం చేశాక బూడిద నీటిలో కలుపుతారు.అలా కలపడం వల్ల ఆత్మ పంచ భూతాలలో కలుస్తుందని అంటారు. అనంతరం 13వ రోజున పిండ ప్రదానం చేస్తారు.దీంతో ఆత్మకు విముక్తి కలిగి మరొక దేహంలోకి వె ళుతుందట. ఈ మొత్తం ప్రక్రియను హిందువులు అంతిమ సంస్కారం అని వ్యవహరిస్తారు. ఒక మనిషికి తన జీవితకాలంలో జరిగే సంస్కారాల్లో ఇదే ఆఖరుది.

## బ్రాహ్మణ గడపకు క్రెడిట్ సొసైటీ సేవలు

-డైరెక్టర్ సుధారవీంద్ర వెల్లడి

నెల్లూరు: రాష్ట్రంలోని 13జిల్లాల్లోని ప్రతి బ్రాహ్మణ కుటుంబాన్ని ఆర్థికంగా బలోపేతం చేసేందుకే ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ ఏర్పాటు చేయడం జరిగిందని ఆ సొసైటీ డైరెక్టర్ తడకపల్లి సుధారవీంద్ర తెలిపారు. రాష్ట్రప్రభుత్వం బ్రాహ్మణు లకు సంక్షేమ పథకాల అమలుకోసం బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేసి వివిధ సంక్షేమ పథకాలు అందజేస్తుంది. దీనికి అనుబంధంగా **బ్రాహ్మణుల్ని వ్యాపారవేత్తలు,పారిశ్రామిక వేత్తలుగా చేయాలని ఈ క్రెడిట్ సొసైటీ ఆవిర్భవించిందన్నారు.** బ్రాహ్మణులందరూ రూ.600 చెల్లించి సొసైటీలో షేర్‌హోల్డర్‌గా చేరాలి. అందులో రూ.500 రీఫండబుల్,రూ.100/-సభ్యత్వం. అలాగే యస్.బి ఖాతాలు రూ. 500తో ఫిక్సిడ్ డిపాజిట్లపై వడ్డీ వాణిజ్య బ్యాంకుల కంటే 0.25 శాతం అధిక వడ్డీని సొసైటీ చెల్లిస్తుంది. షేర్ హోల్డర్‌గా చేరిన సభ్యులైన మహిళలకు అరుంధతి పథకం, చిన్న వ్యాపారులకు సూక్ష్మరుణాలు ఇస్తారు. 3-10సభ్యులు గల సభ్యులకు రూ.25వేల రుణం ఇస్తారు.ఈరుణంను 12నెలల్లో తిరిగి చెల్లించాలి. పురుషు లకు వశిష్ట పథకం కింద 3-10సభ్యులకు భవిష్యత్తులో బ్రాహ్మణుల ఆర్థికా భ్యుదంకు మరిన్ని స్కీములు క్రెడిట్ సొసైటీ అమలు చేస్తుందన్నారు.పూర్తి వివరాలకు రేబాల వారి వీధి,అయిలూరి వెంక య్యపంతుల సత్రం వద్ద గల క్రెడిట్ సొసైటీ కార్యలయంలో పొందా లని విజ్ఞప్తి చేశారు.

## తిప్పరాజువారి సత్రం ద్వారా వేదాధ్యయనం చేసే విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు

నెల్లూరు నగరంలోని టి.వి.యస్.కళ్యాణమండపం కమిటీ **ఈ విద్యాసంవత్సరంలో వేధాధ్యయమనం చేసే విద్యార్ధలకు పది మందికి స్కాలర్‌షిప్‌లు అందజేయనున్నట్లు కమిటీవారు తెలిపారు.** గత పదిసంవత్సరాలు ఈ సత్రం నిర్వహణలో విద్యార్థులకు బి.ఏ., బి.యస్., యం.బి.బి.యస్, ఇంజనీరింగ్ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను అందజేస్తున్న విషయం అందరికీ విదితమే ఈ ఏడాది నుండి వేదాధ్యయనం చేసేవారికి కూడా స్కాలర్‌షిప్‌లు ఇవ్వాలని నిర్ణయించినట్లు డా॥పి.యస్.ఆర్.కె. మూర్తి తెలిపారు. **వివరాలకోసం: 0861-2327488ను సంప్రదించవచ్చు.**

## కూకట్‌పల్లి నగర బ్రాహ్మణ సమాఖ్య ఆధ్వర్యంలో 5వతేదీన కార్తీక సమారాధన!

హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి నగర బ్రాహ్మణ సమాఖ్య ఆధ్వ ర్యంలో నవంబరు 5వతేదీన కార్తీక సమారాధన జరుగుతుందని నిర్వాకులు తెలిపారు. ఉదయం.7గంటల నుండి రుద్రాభి షేకము, శ్రీరమాసత్యనారాయణ స్వామి వ్రతము,లలిత,విష్ణు సహస్రనామ పారాయణము జరుగును. అనంతరం మధ్యాహ్నం ఒంటిగంటకు సమారాధన జరుగుతుంది.**వివరాలకు: సి.వి.రావు సెల్:9989229271ను సంప్రదించవచ్చు.**

వ్యాస ప్రణీతమగు ఆధ్యాత్మ రామాయణం






# ఆధ్యాత్మ రామాయణం





-శ్రీగోటేటి శ్రీరామారావు,చెన్నై, ప్రముఖాంధ్ర సంపాదకులు.

*గతసంచిక తరువాయి...*

## సుందరాకాండము



రామంకితమగు ముద్రిక గల ఉంగరమును జూచి, సీత అత్యంతానంద భరితురాలై, కళ్ళకు అద్దుకుని, శిరమున ధరించి, కళ్ల వెంట ఆనందభాష్పములు రాలుచుండగా- "వానరోత్తమా-నీవు నా ప్రాణదాతవు, బుద్ధిశాలివి, రామునియందు భక్తియుతుడవు, ప్రియ కరుడవు, నీయందు రాఘవునికి ప్రబల విశ్వాసము కలదన్నట్టు తోచుచున్నది. కాకున్నచో అన్యుణ్ణి రాముడెటుల పంపును ?హనుమా -! నా దు:ఖాదికమంతయూ చూచితివి కదా- నాయందు ఎటుల దయ కలుగగలదో ఆ విధముగా రామునికి వివరింపుము. ఉత్తమశీలీ! నా ప్రాణము యింక రెండు నెలలపాటే నిలుచునని రామునికి తెలుపుము. రాముడే ఇటకు రానిచో, ఆ దుర్మార్గుడు నన్ను భక్షించగలడు. అందుచే శీఘ్రముగ కపీంద్రుడగు సుగ్రీవునితో కూడి, వానర సైన్యము వెంట నిడుకుని రావణుని యుద్ధమునందు సపుత్ర సపరివారముగా సంహరించి, నన్నిటనుంచి విడిపించమని తెలుపుము. వేదముల్లో, ఋషులూ మునులచే, బ్రాహ్మణులచే వర్ణింపబడిన అతని పరాక్రమునకు తగినదీ రావణ సంహారమని తెలుపుము. ఎంత శీఘ్రముగా రాముడు రావణున్ని వధించి, నన్ను తరింపచేయునో, అట్టి విధముగా నీవు తెలియచేయుము. హనుమా! నీ వాక్కుతో ఈ ధర్మకార్యమును చేయుము' అనీ సీతమ్మ దీనముగా పలికినది.

తల్లీ! నేను చూచునది చూచినట్లు రామునికి వివరించి చెప్పెదను, అంతట రాముడు లక్ష్మణునితో, సాయుధులైన వానర సైనికులతో సుగ్రీవుడు వేగిరమే రాగలరు. దశకంఠుని సకుటుంబ సపరివారముగ సంహరించి, నిన్ను అయోధ్యకు గొనిపోగలడు. ఇది నిశ్చయము, సందేహము వలదు అంటూ ధైర్యవచనములు పలికెను.

జానకి మరల ఇట్లనెను -'రాఘవుడు అసమాన్యుడైననూ ఇంతటి సువిశాల సాగరమును వానర సైన్యముతో ఎటుల దాటి రాగలడు' అని ప్రశ్నించగా- రామలక్ష్మణ పురుష పుంగవులిరువురూ నా భుజస్కంధములపై నధిరోహించి రాగలరు. వానరేశ్వరులు సుగ్రీవుడు సైన్యముతో సహా ఆకాశ మార్గమున క్షణములో రాగలడు. ఇందెట్టి సందేహము గానీ, సంశయము గానీ పడవలదు.

తల్లీ! నాకనుజ్ఞ నిమ్ము. రాముణ్ణి, అతని సోదరుణ్ణి చూచుటకు త్వరగా వెళ్ళవలెను, వారిని చూచి , నీకడకు తొందరగా వచ్చు టకు త్వరపెట్టెదను. దేవీ- రాఘవుడు నన్ను విశ్వసిం చుటకై ఏదైనా ఒకటి అభిజ్ఞానముగ నీయుము. ఇక నేను వేగిరముగ మరలి పోయెదను' అనంగనే - జనక సుత తన కేశపాశమునున్న చూడామణి తీసి యిచ్చెను. దీనితో లక్ష్మణ సహితుడగు రాముడు తప్పక విశ్వసించగలడు- అని యిస్తూ, నాయనా హనుమా- గుర్తుకై మరోకటి కూడా నీకు చెప్పెదను, వినుము! ఒకనాడు చిత్రకూటమునందు ఏకాంతమున మేముండగా, నా అంకమున రాఘవుడు శిరస్సు నుంచుకుని నిద్రించుచుండెను. అంతట ఇంద్ర పుత్రుడు కాకిరూపమున వచ్చి, మాంసమును ఆశతో నా ఎర్రని పాదాంగుష్ఠమును గోళ్లతో పలుమారులు చీరెను. అంతట నిద్దురనుంచి లేచిన రాఘవుడు నా పాదము గాయ పడినది చూచి, ప్రియసఖీ - ఏ దురాత్మునిచే నీకిట్టి అప్రియ కార్యము జరిగినది' అని అనుచుండగనే ఆ వాయసము మరల రక్తసిక్తమగు గోళ్ళతో పరుగిడిచూ వచ్చుచుండుట జూచి, రాఘవుడు కోపము చెంది. ఒక గడ్డిపరకను తీసి దివ్యాస్త్రముగ అబిమంత్రించి, ఆ వాయసముపై వదలగా, అది జ్వలించుచు వాయసము వెంటపడెను. ఆ వాయసము భయపడుచు లోకములన్నియు తిరిగెను. ఇంద్రబ్రహ్మాదులెవ్వరూ రక్షింపలేకపోయిరి. అప్పుడా వాయసము తిరిగివచ్చి రాముపాదాలపై బడెను. శరణాగతుడగు రామచంద్రుడు అతనిపట్ల కరుణారసభరితుడవుతూ-

'నా అస్త్రమునకు తిరుగులేదు. అందువలన ప్రతిగా ఒక కన్నును సమర్పించి పొమ్ము'-అనగా వాయసము ఎడమ కన్ను యిచ్చి పోయెను. రాముడంతటి పౌరుషశాలీ, ధీశాలీ! నా పట్ల ప్రేమ మూర్తీ అయ్యుండీ, ఎందుకు నాపట్ల ఉపేక్ష వహించుచుండెను, అతడు రఘువంశ దీపకుడే -యని అనుచుండగా- హనుమ- తల్లీ! నీవు యిక్కడ ఉంటివని రఘూత్తము డెరింగియుండిన, రాక్షసులతో నిండిన లంకను క్షణములో భస్మము చేసి యుండెడివాడు.

అపుడు జానకి 'వత్సా! నీవు అతి చిన్న శరీరము కలవాడివే! ఎటుల రాక్షసులతో పోరగలవు, వానరులందరూ నీవంటి వారే అగుదురు కదా' యని సంశయం తెలిపెను.

హనుమ మేరు పర్వత సమానమంత రూపమున కెదిగెను. మహా పర్వతము వంటి హనుమరూపమును చూచి, సీత అత్యంత

**మిగతా ప్రక్కపేజీలో . . .**

ఒక్క ప్రలోభాన్ని మినహా దేనినైనా ప్రతిఘటించవచ్చు.

16వ పేజీ తరువాయి. . .



హర్షము చెంది, హనుమతో "మహాసత్వా –నీవు సమర్థుడవు, రాక్షసులు మహా బలశాలి వగు నిన్ను చూచెదరు. మార్గమున శుభ మగును. రాముని సన్నిధీకి వెంటనే పొమ్ము– అనంగనే హనుమ 'అమ్మా నీ దర్శన మైనది. రామకార్యము సిద్ధించినది, ఇక ఆకలిగ ఉన్నది. నీకంటికి ఎదురుగానున్న ఫలముల న్నియు భుజించి వెళ్లెదను' అని అనుమతిగోరెను.

జానకి అటులనే కానిమ్ము అనంగనే అక్కడ కల ఫలములన్నియు భుజించి, జానకికి నమస్కరించి బయల్దేరెను. కొంత దూరము వెళ్లిన పిదప తనలో తాను ఇట్లు యోచించెను.

ఓ పనినుద్దేశించి దూతగా వచ్చినవాణ్ణి స్వామి కార్యానికి విరోధము కల్పింపనివాడు, అధముడనిపించుకుంటాడు. కావున తాను లంకకు వచ్చి కట్టె కొట్టె తెచ్చె యని వెడలిన ఏమీ ప్రయోజన ముండును! ఏదో ఒక విశేషంతో రావణుని చూచి, సంభాషించి వెడలిన ఒక ప్రయోజనముగా ఉండునని నిర్ణయించుకుని అటు తరువాతనే రామ దర్శనము కేగుదునని తలంచి, చెట్లను పీకి పారవేయుదును అంటూ సీతా మహాదేవి ఉన్న ప్రదేశము తక్క, తక్కిన ప్రదేశముల్లో ఉన్న వృక్షములన్నిటినీ కూల్చివేతును అను నిర్ధారణకు వచ్చి వనమంతా చిందరవందర చేయినట్లు ఒక్కొక్క వృక్షమునే కూల్చివేసెను. ఇది చూచి రాక్షస స్త్రీలు నిశ్చేష్టులైరి. ఎవడితడు, వానరుడై ఉండీ వనమునంతనూ ధ్వంసము చేసినాడు – అంటూ శింశుపా వృక్షనీడనున్న సీతను ప్రశ్నించిరి.

'నాకేమీ తెలియును, రాక్షసుల మాయలు రాక్షసులకే అవగతమగును. నేను దు:ఖపూరితనై ఉంటిని' అని ఆమె జవాబివ్వడం గని, రాక్షస స్త్రీలు రావణుని కడకు వెళ్లి– "దేవా!ఎవడో ఒక వానరుడు సీతాదేవితో మాట్లాడి, ఆలయ మండపమును పెకలించడమే గాకుండా, అశోక వనమునంతనూ చిందర వందర చేసినాడు , వృక్షములన్నిటినీ వేళ్లతో సహితమూ నేలకూల్చినాడు. ప్రాసాదము కావలి వారిని సహితమూ చంపి అక్కడనే వున్నాడు!'అంటూ హనుమ సలిపిన విధ్వంసములను పూసగుచ్చినట్లు వివరింపగా, రావణుడు కోపోద్రిక్తుడై పది లక్షల మంది సైనిక భటులను పంపగా–హనుమ ప్రాసాదపు మొదటి ఆవరణందు నిలిచి, అక్కడున్న లోహస్థంభమును పెరికి తన ఆయుధంబుగా చేసుకుని, వాలంబు నటు నిటు వచ్చిన వారిపై విసురుతూ, ఓ సింహనాదమును అతి బిగ్గరగ చేసెను.

అది విని రాక్షస మూక నిశ్చేష్టులైరి, భీతికొనిరి. మరికొందరు మారుతిపై వివిధ ఆయుధములను విసిరివైచిరి. హనుమ వారం దర్నీ క్రోధావేశంతో నిహతుల్ని కావించిరి. ఇది విని రాక్షసరాజు అయిదుగురు బలిష్ఠులైన సేనాధిపతులను పంపెను.

వారిని కూడా హనుమ లోహస్థంభముతో హతుల్ని చేసి, మిగతా వచ్చు వారికోసం తానున్న యధాస్థాన శిధిల మండపునకే వెళ్లెను. అంతట రావణ కుమారుడూ, ప్రతాపశాలియైన అక్షుడు సైన్యముతో వచ్చెను వారిని హనుమ చూచి ఒక గంతువేసి, ఆకసమున కెగిరి చేతనున్న లోహస్థంభముతో అక్షునితో వచ్చిన సైన్యము నందర్నీ చంపివేసెను. దీనితో రావణుడు చకితుడై, కుమారుని మరణమునకు చింతిల్లుతూ, తన కుమారుడు ఇంద్రజిత్‌తో– వాడెవడో సామాన్యునిగా తోచుటలేదు, ఇంతమందిని చంపగలిగిన వాడు సామాన్యుడు కాడు. నేను వెళ్ళి వానిని స్వయంగా చంపెదను అనెను.

ఇంద్రజిత్ 'తండ్రీ మీకెందుకు విచారము, మీరెందుకు వెడలవలెను, నేను జీవించి వుండగా ఎందులకు మీరు శోకకరమగు మాటలనుచున్నారు. ఆ వానరుణ్ణి నేనే వెళ్లి బ్రహ్మపాశమును సంధించి పట్టి తెచ్చెదను' అంటూ హనుమ వున్న స్థానమునకు ఇంద్రజిత్ రథముపై వెళ్లెను.

హనుమంతుడు మరింత క్రోధావేశముతో లోహస్థంభమును చేబూని, గరుత్మంతుని వలె ఆకాశము కెగసి ముందు సారధిని చంపి, రథమును తునాతునకలు చేసెను.మరో సింహనాదము చేయుచు గుర్రములతో సహా అందర్నీ భస్మము చేసెను. అంతట ఇంద్రజిత్ మరొక రథమును వేగముగా అధిష్టించి– హనుమపై బ్రహ్మాస్త్రము సంధించి, వానర పుంగవుడైన హనుమను బంధించి, కొలువై ఉన్న రావణుని సన్నిధికి గొనిపోయెను.

ఏ నామమును సతతమూ స్మరిస్తూ, అజ్ఞానాకృత బంధముల నుండి విముక్తులగుచున్నారో, అట్టి శ్రీరామచంద్రుని నామము పాదముద్రికల్ని మనసున నిలుపుకున్న మారుతి నీ బంధములేవి బంధించగలవు?హనుమ బ్రహ్మపాశ బద్ధుడైనట్లు నటిస్తూ, ఇంద్రజిత్ వెనుక నడుస్తూ, లంకా నగర వీధులగుండా ఇంద్రజిత్తుచే కొనిపోబడుచున్నట్లు వెళ్లుచున్నాడు. నగర పౌరులతణ్ణి ముష్టి ఘాతములతో మర్దించుచున్ననూ మౌనముగనే వెడుతూ పరిసరములన్నిటినీ పరిశీలిస్తున్నాడు.

మిగతా వచ్చేసంచికలో. . .

మీ నోట్లో ఉన్న ప్రతి దంతము వజ్రం కంటే విలువవైనది.

# అయలూరి వెంకయ్య పంతులు సత్రం ఆస్తులు వృద్ధి చేయండి!



నెల్లూరు: నగరంలోని రేబాలవారి వీధిలో అయలూరి పంతుల సత్రానికి నూతన పాలకమండలి బాధ్యతలు స్వీకరణ, బ్రాహ్మణ క్రెడిట్ సొసైటీ ఏర్పాటు అక్టోబరు 12వ తేదీన జరిగింది. స్థానికంగా గల ఈ సత్రానికి ఎంతో విలువైన ఆస్థులు ఉన్నాయి. వాటిలో చాలామటుకు అన్యాక్రాంతం అయ్యాయి. ఈ నేపథ్యంలో  వెంకయ్యపంతులు సత్రానికి పాలకమండలి అధ్యక్షుడిగా ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ ఆమంచర్ల శంకరనారాయణను నియమించింది ప్రభుత్వం. అలాగే సత్రంలోనే బ్రాహ్మణ క్రెడిట్ సొసైటీ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. ఈ ప్రారంభోత్సవానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ఎంతో ముందుచూపుతో సత్రాలు,దేవాలయాలకు దాతలు ఇచ్చిన ఆస్థులకు కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. వెంకయ్యపంతులు బాటసారుల కోసం ఆనాడు ఎంతో విలువైన స్థలాలను సత్రం కోసం దానం చేశారన్నారు. కోట్ల రూపాయల విలువైన ఆ స్థలాలు నేడు అన్యాక్రాంతం కావడం బాధాకరమన్నారు. వాటిని తిరిగి రాబట్టుకొనేందుకు సాయశక్తులా **కృషిచేస్తామని హామీ ఇచ్చారు. సత్రం పాలకమండలి,బ్రాహ్మణ కార్పొరేషన్ చేసే ప్రయత్నాలకు పూర్తి అండదండలు ఉంటాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బ్రాహ్మణ పక్షపాతి అని,అందుకోసమే బ్రాహ్మణ కార్పొ రేషన్‌ను ఏర్పాటు చేసి కోట్ల రూపాయల నిధితో బ్రాహ్మణులకు సహాయపడుతున్నారని తెలిపారు. ఎంతో నమ్మకంతో ఈ కార్పొరేషన్‌కు మాజీ ఛీఫ్ సెక్రటరి ఐ.వై.ఆర్ కృష్ణారావును నియమిస్తే ఆయన ప్రభుత్వాన్ని,ముఖ్యమంత్రిని విమర్శించడం బాధాకరమన్నారు.** శాసనమండలి సభ్యులు,టి.డి.పి.జిల్లా అధ్యక్షులు బీద రవిచంద్ర మాట్లాడుతూ ఆమచర్ల శంకరనారాయణ, కార్పొరేటర్ ఉచ్చి భువనేశ్వరీ ప్రసాద్,రాళ్ళపల్లి రామ సుబ్బారావు కృషి ఫలితంగానే ఈ సత్రాన్ని బ్రాహ్మణ కార్పొరేషన్‌కు అందజేయడం జరిగిందన్నారు.ప్రతి బ్రాహ్మణ కుటుంబం నుంచి ఒకరు వేదాధ్యయనం చేసేలా ప్రోత్సహించాలన్నారు.వెంకయ్య పంతులు సత్రం పాలకమండలి అధ్యక్షులు ఆమచర్ల శంకరనారాయణ మాట్లాడుతూ వెంకయ్యపంతులు వందలకోట్ల విలువైన ఆస్తులు ఉన్నాయంటూ,ఆయన ఆశయాలను నెరవేరుస్తామన్నారు. బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ వేమూరి ఆనందసూర్య మాట్లాడుతూ ఐకమత్యంగా ఉంటూ ప్రభుత్వం  అందించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో మాజీ యం.యల్.ఏ.ముంగమూరు శ్రీధర్ కృష్ణారెడ్డి,బి.జెపి.జిల్లా అధ్యక్షులు సురేంద్రరెడ్డి,నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనావాసుల రెడ్డి,గ్రంథాల సంస్థ ఛైర్మన్ కిలారి వెంకటస్వామినాయుడు, కొత్తపల్లి రమేష్,స్వరాజ్యలక్ష్మి పాల్గొన్నారు.


## అయలూరి వంశస్థులకు చోటుదక్కని అయలూరి వెంకయ్య పంతులు పాలకవర్గం

అయలూరి వెంకయ్య పంతులు సత్ర పాలకవర్గంలో అయలూరి వంశస్థులకు చోటు దక్కలేదు. ఈ పాలకవర్గాన్ని రాష్ట్రప్రభుత్వం నియమించింది. అధ్యక్షునిగా ప్రముఖ ఆడిటర్ ఆమంచర్ల శంకరనారాయణను నియమించారు. సభ్యులుగా గోవిందరాజు సుధాకర్,రాళ్ళపల్లి రామసుబ్బారావు,సర్వేపల్లి రవికుమార్,శ్రీమతి అరుణ,ఉచ్చి భువనేశ్వని ప్రసాద్,మాచవోలు రమేష్‌శర్మ,నవులూరి శ్రీకృష్ణ,యస్.వి.యల్.వరప్రసాద్‌రావు,ఆర్.విశ్వనాథంలను  నియమించారు.(వంకాశ్రీహరి ప్రసాదరావు)

## హిందీలో పి.హెచ్.డి పొందిన శ్రీమతి కామాక్షికి సన్మానం

నెల్లూరు బాలాజీనగర్ బ్రాహ్మణ సంఘం సర్వసభ్యసమావేశంలో హిందీలో పి. హెచ్.డి పొందిన శ్రీమతి కామాక్షిని సభ్యులు ఘనంగా సన్మానించారు. వీరితోపాటు జిల్లాకోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమితులైన రంగరాజన్‌ను,నెల్లూరు బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా ఎన్నికైన డి.ఫణిరత్నంలను కూడా సభ్యులు ఘణంగా సన్మానించారు.ఈ సమావేశానికి శనగవరపు సత్యనారాయణ మూర్త అధ్యక్షతన అక్టోబరు 15వతేదీన శ్రీకురవాడ లలితమ్మ కళ్యాణమండపంలో జరిగింది. 2016-17సం।7లో అత్యుత్తమ మార్కులు పొందిన నలుగురు విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.3వేలు చొప్పున స్కాలర్‌షిప్‌లను అందజేశారు. **విద్యానిధికి రూ.5వేలు విరాళం ఇచ్చిన కార్యదర్శి యం.యల్.కాంతారావును కూడా ఘనంగా సత్కరించారు.**(వంకాశ్రీహరి ప్రసాదరావు)

**'యజ్ఞోపవీతం" జీవితచందా రూ.2000/-మాత్రమే.జీవితచందా చెల్లించిన**
**వారికి యజుర్వేద సంధ్యావందన**
**వి.సి.డి మరియు సంధ్యావంద పుస్తకమును ఉచితంగా పంపబడును.**



# ఆంధ్రప్రదేశ్‌లో అర్చకుల గతి ఇంతేనా?



ఇటీవల తెలంగాణాలో అర్చకులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ వారికి జీతాలు అందించే తీపి కబురే కాదు,దసరా కానుకను కే.సి.ఆర్ ప్రభుత్వ జీ.ఓలను సైతం వారిచేతిలో పెట్టడం, ఆంధ్రప్రదేశ్‌లోని అర్చకులు మనం తెలంగాణావారమైనా బాగుండేది,మా బ్రతుకులు బాగుపడేవి అనేవి అని ఆంధ్రరాష్ట్ర అర్చకులు నిట్టూర్పువిడుస్తున్నారు. సుప్రీంకోర్టు ఉత్తర్వులు సైతం ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వం ఖాతరు చేయకపోవడం పట్ల వారు ఆవేదన చెందుతున్నారు.

రాష్ట్రంలోని అర్చకులందరికీ ఎన్నికల ముందు చంద్రబాబు కనీసవేతనం రూ.10వేలు ఇస్తామని వెల్లడించారు. ఆ థార్మిక సిబ్బందికి గతంలో కనీస వేతనం రూ.5వేలు ఉన్నదాన్ని రూ.10వేలకు పెంచుతూ దేవాదాయ కమీషనర్  2016 లో ఉత్తర్వులు ఇచ్చారు. ప్రధాన ఆలయాలు,రూ.2లక్షల నుంచి రూ.25లక్షల వరకు ఆదాయం వచ్చే ఆలయాల్లోనే వివిధ పేస్కేళు అములు చేయడంతో పాటు కనీస వేతనం రూ.10వేలు ఇస్తున్నారు.రూ.50వేలకు మించి రూ.2లక్షల లోపు ఆదాయం వచ్చేవి 3వేల 670 దేవాలయాలు ఉన్నాయి. వీటిలో వెయ్యి11మందికి మాత్రమే కనీస వేతనం అందిస్తున్నారు.ఏడాదికి కేవలం రూ.50వేల లోపు మాత్రమే ఆదాయం ఉన్న ఆలయాలు ఏకంగా 19వేల118 ఉన్నాయి. ఇక్కడ ఆదాయం చాలా తక్కువ .ఎంత ఆదాయం ఉందన్న అంచనాలు కూడా వేయలేని దుస్థితి. ఈ ఆలయాల్లో కేవలం 1408 ఆలయాలకు మాత్రమే ధూప,దీప,నైవేద్యం పథకం కింద రూ.5వేలు ఇస్తున్నారు. మిగిలిన ఆలయాలకు అదీ లేదు. ఆ ఆలయాల్లో అర్చకులు కుటుంబ పోషణకు విలవిల్లాడిపోతున్నారు.రూ.2లక్షల ఆదాయం ఉన్న 19వేలకు పైగా ఆలయాల వరకు అంతో ఇంతో భూమి ఉంది. ఆ భూమిపై వచ్చే ఆదాయంపైనే అర్చకులు ఆధారపడుతున్నారు.మిగిలిన ఆలయాల్లో నెలకు రూ.1,000/-,రూ.2,000/-,రూ.3,000/-మాత్రమే అందుతున్నాయి. ఆ కొద్దిమొత్తాన్నే అర్చకుతందరూ పంచుకోవాల్సిన స్థితి ఏర్పడింది.

**క్యాడర్ బలం తక్కువ-పని ఎక్కువ:-** చాలా ఆలయాల్లో అర్చకులు ఒకరికి మించి ఉన్నారు. ఆలయ విధులు ఒక అర్చకునితో నిర్వమజంచడానికి వీలు లేకుండా ఉంటాయి.  వంశపారంపర్యంగా వస్తున్న ఆలయాల్లో కుమారులు ముగ్గురు, నలుగురు ఉంటున్నవారూ ఉన్నారు. వారందరికీ వేతనాలు చెల్లించే పరిస్థితి లేదు. ఇలాంటి చోట ఏ ఆలయానికి ఎంత మంది క్యాడర్ ఉండాలనేది నిర్ణయించారు. రూ.లక్షా50వేల లోపు ఆదాయం ఉన్నవారిలో ప్రభుత్వం ఒక అర్చకుడినే క్యాడర్‌గా నిర్ణయించింది. అలాంటి చోట ఎంత మంది ఉన్నా ,ఒక వేతనమే అందుతుంది.అందులోనూ కనీస వేతనం రూ.10వేలూ దక్కడం లేదు.

ప్రభుత్వం ధూప,దీప,నైవూద్యం పథకం కింద రూ.5వేలు చెల్లిస్తారు..ఇందులో రూ.3వేలు అర్చకుని వేతనంగాను,మరో రూ.2వేలు దూప,దీప,నైవేథ్యాలకు ఖర్చులకు వినియోగించాల్సి ఉంది. కేవలం 1408 ఆలయాల్లో మాత్రమే ఇలా నిధి ఇస్తున్నారు. వేల ఆలయాలకు కనీసం ఈ పాటి ఆసరా లేదు.

***రూ.250కోట్ల నిధి సమీకరణ ఏది?***-అర్చకులకు,ధార్మిక సిబ్బందికి కనీస వేతనం రూ.5వేలు చెల్లించేందుకు ఒక నిధి ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం జీ.ఓ.ఇచ్చింది. దేవాదాయశాఖ రూ.50కోట్లు,తిరుమల తిరుపతి దేవస్థానం రూ.100కోట్లు ఇవ్వాల్సి ఉంది. దీనిపై వచ్చే వడ్డీతో అర్చకులకు కనీస వేతనం చెల్లించేలా ఏర్పాట్లు చేసినా,ఈ నిధి సరిగా జమ కావడం లేదు. కనీస వేతనాలు దక్కడం లేదు. ఈ నిధికి ఇంతవరకు రూ.170కోట్లే జమ అయింది. వడ్డీ రూ.14కోట్లే దక్కుతుంది.(ఈనాడు సౌజన్యంతో)

## ఘనంగా విశాఖ శారదా పీఠాధిపతి జన్మదినోత్సవం





పెందుర్తి: విశాఖ శ్రీశారదా పీఠాధిపతి స్వరూపానందేద్ర సరస్వతి మహాస్వామీజీ జన్మదినోత్సవం అక్టోబరు 23వతేదీన విశాఖజిల్లా పెందుర్తి మండలం చినముషిడివాడాలోని శారదాపీఠంతో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా శారదాపీఠంలో గణపతిపూజ, పుణ్యాహ వచనం చేశారు. వల్లీదేవసేన సహిత సుబ్రహ్మణ్యస్వామి వారికి స్వామీజీ చేతల మీదుగా విశేష పంచామృతాభిషేకం నిర్వహించారు. స్వామివారికి పాదపూజను భక్తులు నిర్వహించారు. పీఠంలో ఆయుష్యహోమం శాస్త్రోక్తంగా నిర్వమజంచారు. సాయంత్రం స్మాఈజీ చేతుల మీదుగా వస్త్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి బి.జే.పి.అధికార ప్రతినిధి జి.వి.యల్.నరసింహారావు, ప్రముఖ గజల్ కళాకారుడు గజల్ శ్రీనివాస్,ప్రభుత్వ మాజీ విప్ ద్రోణంరాజు శ్రీనివాస్,ఉత్తర పీఠాధిపతి బాలస్వామి,ఆస్థిన పండితులు కృష్ణశర్మ,పీఠం ధర్మాధికారి కామేశ్వరశర్మ,పీఠం పాలకవర్గం సభ్యులు, వేలాదిమంది భక్తులు హాజరయ్యారు.

**ఏ.పి.ఆంధ్ర సారస్వత పరిషత్తు అధ్యక్షునిగా గజల్ శ్రీనివాస్**-అమరావతి: ఆంధ్రసారస్వత పరిషత్తు అధ్యక్షునిగా ప్రముఖ గజల్ గాయకుడు డాక్టర్ గజల్ శ్రీనివాస్ నియమితులయ్యారు. నవ్యాంధ్రప్రదేశ్‌లో తెలుగు బాషా వికాసానికి,తెలుగు బాషా పరిరక్షణకు ఉద్యమించడానికి దీన్ని ఏర్పాటు చేసిరట్లు సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి శ్రీరెడ్డప్ప ధనేజి తెలిపారు.

# ఎదుటివారు చెప్పేది నిజమా? కాదా? ఇలా తెలుసుకోవచ్చు!



ఎదుటి వ్యక్తి మనసులో ఏముందో తెలుసు కోవడం నిజం గా ఎవరికీ సాధ్యమయ్యే పని కాదు. ఆ సమయంలో ఆ వ్యక్తి దేని గురించి ఆలోచిస్తున్నాడు? మన గురించి ఏమనుకుంటున్నారు? వంటి విషయాలను ఎవరూ తెలుసుకోలేరు. అయితే.. ఈ విషయం ఏమో గానీ మన ఎదుట ఉన్న వ్యక్తులు అబద్ధం చెబుతున్నారా? నిజం చెబుతున్నారా? అనే విషయాన్ని మాత్రం మనం సులభంగా కనిపెట్టవచ్చు. అందుకు కింద చెప్పిన కొన్ని సూచనలు పాటించాల్సి ఉంటుంది. దీంతో అవతలి వారు చెబుతంది నిజమా, అబద్ధమా అనే విషయం మనకు ఇట్టే తెలిసిపోతుంది . మరి ఆ సూచనలు ఏమిటో చూద్దామా!

**1.ఎదుటివారు అబద్ధం చెబుతున్నారా?** అనే సందేహం గనక మీకు కలిగితే అప్పుడు మీరు వారి బాడీని ఒకసారి పరిశీలించండి. ముఖ్యంగా చేతులను,ఒకవేళ వారు గనక అబద్ధం చెబుతున్నట్టయితే వారి చేతులను మనకు కనబడనీయరు. వెనుక దాచేస్తారు. లేదంటే చేతులను జేబుల్లో పెట్టుకుంటారు. రెండు చేతులను కలిపి నలుపుతుంటారు వారు స్ట్రెయిట్‌గా మనల్ని చూడలేరు. కాళ్ళను నేలకు కొడుతుంటారు. పెదాలను కొరుకుతుంటారు.

**2.అబద్ధం చెప్పి వ్యక్తలు శ్వాస హెవీగా ఉంటుంది.** గొంతు సన్నగా వస్తుంది. ఎందుకంటే వారు అబద్ధం చెబుతున్నామని నర్వస్ ఫీలవుతారు. గనక గుండె కొట్టుకునే వేగం పెరుగుతుంది.

**3.సౌకర్యవంతంగా కూర్చోలేరు.** నిలబడలేదు. ఇబ్బంది ఫీలవుతుంటారు. చేతులను కట్టుకుని ఉంటారు. భుజాలు వణుకుతుంటాయి. శరీరం బిగుసుకు పోయినట్టుగా ఉంటారు.

**4.ఎప్పుడూ అబద్దాలు చెప్పేవారు,**అబద్దాలు చెప్పడంలో దిట్టలైన వారికి కూడా అబద్దాలు చెప్పే సమయంలో విపరీతమైన చెమట వస్తుంది. ఇది చాలా సాధారణంగా ఎవరిలోనైనా జరుగుతుంది.

**5.అబద్ధాలు ఆడే వారు ఎదుట వ్యక్తుల కళ్ళల్లోకి కళ్ళు పెట్టి నేరుగా చూడలేరు.** ఒకవేళ చూసినా వెంటనే చూపు తిప్పుకుంటారు. ఇక కొన్ని సార్లు అబద్ధాలు ఆడేవారు నేరుగా అదే పనిగా ఎదుటివారి కళ్లలో కళ్లుపెట్టి కూడా చూస్తారు.

**6.అబద్ధాలు చెప్పేవారు అసలు విషయం విడిచిపెట్టి వేరే టాపిక్ చేంజ్ అవుతారు.** మాట మారుస్తారు.

**7.అబద్దాలు ఆడేవారు మెడ,వెంట్రుకలు,ముక్కు వంటి భాగాలను పదే పదే టచ్ చేస్తారు.** ఇక నోటికి చేతిని అడ్డు పెట్టుకుంటారు.

**8.అబద్ధాలు ఆడే వారు కొన్ని సార్లు ఎదుటి వ్యక్తులే అబద్ధం చెబుతున్నారని బుకాయిస్తారు**. మాట మార్చేందుకు ప్రయత్నిస్తారు. దీంతోపాటు నీకెందుకు చెప్పాలి? అది అంత ముఖ్యం కాదు తరహా ప్రశ్నలు వేస్తారు.


**9.అబద్ధాలు చెప్పేవారు సడన్‌గా పెద్ద గొంతుతో మాట్లాడు తుంటారు.** వేగంగా మాట్లాడుతారు. అలాంటి సమయంలో తప్పులు చేస్తారు.

**10.అబద్దాలు ఆడేవారు అంత త్వరగా సమాధానం ఇవ్వరు.** ఆలోచించుకోవడానికి సమయం పడుతుంది కనుక కొంత నెమ్మదిగా సమాధానం చెబుతారు.

**యజ్ఞోపవీతం పత్రిక ఉన్న ఇంట సకల సౌభాగ్యాలే !**

# ఈ ఐదు అద్భుతాలను ఇప్పటికీ సైటిస్టులు కనుక్కోలేకపోతున్నారు

ఈ విశ్వమంతా ఇప్పటికీ మిస్టరీనే. సృష్టి జరిగిన్నటి నుంచి ఇప్పటిక వరకు మానవులు ఎన్నో విషయాలను కనుగొన్నారు. తెలుసుకున్నారు. ఈ క్రమంలోనే సైటిస్టులు కూడా రోజుకో కొత్త విషయాన్ని మనకు చెబుతున్నారు. అయితే ఎన్ని విషయాలు చెప్పినా,ఇంకా సైటిస్టులకు అంతుచ్కిని ఎన్నో రహస్యాలు సృష్టిలో దాగి ఉన్నాయి. వాటిలో కొన్నింటిని గురించి ఇపుడు తెలుసుకుందాం! నిజానికి ఈ ప్రదేశాల్లో అలా వింతగా ఎందుకు జరుగుతుందో సైటిస్టులు మాత్రం ఇప్పటి వరకు చెప్పలేకపోతున్నారు.



**1.బ్లడ్ ఫాల్స్,అంటార్కిటికా :-**ఈ ప్రదేశం భూమిపై ఉన్న అత్యంత చల్లని ప్రదేశాల్లో మొదటి స్ధానంలో ఉంటుంది. ఇక్కడ ఉష్ణో&ఓణగ్రతకు-10 డిగ్రీల సెంటీగ్రేడ్ వరకు ఉంటాయి. ఆ స్ధితిలో నీరంతా గడ్డకట్టుకుని ఉంటుంది. కానీ దానిపై ఆశ్చర్మంగా ఎరుపు రంగుతో ఓ ద్రవం ప్రవహిస్తూ ఉంటుంది. అది ఎరుపు రంగులో ఉందో,అలా ఎందుకు ప్రవహిస్తుందో సైంటిస్టులు ఇప్పటికీ తెలుసుకోలేక పోయారు.






**2.గ్రానిటీ హిల్స్,అదాక్,ఇండియా:-**లదాక్‌లోని లెహీ అనే ప్రాంతం వద్ద గ్రావిటీ హిల్స్ ఉన్నాయి. అక్కడ ఏదైనా వాహనాన్ని కొండ కింద దిగువన సూచించిన మార్కెలో పార్క్ చేస్తే,ఆ వాహనం ఆశ్చర్యంగా ఎవరూ నడపాల్సిన,లాగాల్సిన పని లేకుండా దానంతట అదే పైకి వెళ్తుంది. ఇది నిజంగా మిస్టరీనే.



**3.కాస్టల్ ఫ్రాంగోకస్టిల్లా,గ్రేస్:-**ఈ కోటలో ప్రతి ఏమే నెల చివరివారంలో ఓ అద్భుతం జరుగుతుంది.ఈ కోటలోని పలు బొమ్మల నీడలు ఒక ప్రదేశం నుంచి మరొక ప్రదేశానికి అచ్చం మనుషులు వెళ్లినట్లు వెళ్లాయి. చాలా ఆశ్చర్యంగదీన్ని స్ధానికులు చూస్తారు. గతంలో ఒకప్పుడు జర్మన్ సైనికులు ఇది వింత అని తెలియక ఆ బొమ్మల నీడలను మనుషలను అనుకుని వాటిపై తుపాకులతో కాల్పులు జరిపారు.




**4.అమెరికాలో ఎట్రానల్ ఫ్లేమ్ ఫాల్స్:-** ఇక్కడ పారే నీరు ఫాల్స్ వెనుక భాగంలో రాళ్లపై ఆటోమేటిక్‌గా మంటలు వస్తుంటాయి. అయితే ఇందుకు కారణం గ్యాస్ అని సైంటిస్టులు అంటున్నారు. అయినప్పటికీ గ్యాస్ మంటలు అలా ఎందుకు మండుతాయి? అనే విషయాన్ని వారు తేల్చలేకపోతున్నారు. అయితే ఆ మంటలు ఆటోమేటిక్‌గా వస్తుంటాయి, పోతుం టాయి. వాటిని ఎవరూ మండించరు. ఆర్పరు.




**5.కొలంబియాలోని రివర్ ఆఫ్ ఫైవ్ కలర్సు:-**ఈ నదిలో ఎండాకాలం వచ్చిందంటే అనేక రంగులు నీటిలో దర్శనమిస్తాయి. దీనికి కారణాలు మాత్రం తెలియదు. కానీ కొందరు స్ధానికులు మాత్రం ఏమంటారంటే. . .ఇక్కడ కొన్ని వందల ఏళ్ల కిందట ఓ రాజు నది కింద నీటిలో నిధిని పెట్టాడని,అందుకే అలా రంగులు రంగులుగా నీరు కనిపిస్తుందని అంటారు. గ్రీన్,పింక్,బ్లూ, ఎల్లో,రెడ్ కలర్సులో ఈ నది నీరు కనిపిస్తుంది.

ధారా వాహికం



# బ్రాహ్మణౌన్నత్యము

రచన:- శ్రీ మేరికపూడి
సీతాపతిరావు,గుంటూరు

ద్రోణాచార్యులు తన దారిద్ర్యాన్ని గురించి ఆలోచించి, దానికి ఏదైనా పరిష్కారం కనుక్కోవాలనుకుంటుండగా బాల్య మిత్రుడు ద్రుపదుడు గుర్తుకు వచ్చాడు. పైగా ఇప్పుడు రాజుకూడా, తనకు సహాయం చేయవచ్చుననుకుంటూ,అతని రాజధాని కాంపిల్యపురం బయలుదేరాడు. ద్రుపదుని దగ్గరకు వెళ్ళి నేను నీ బాల్య సఖుడుని,ద్రోణుడను,నన్ను ఎరుగుదువా? అని సభలో అడిగెను. దానికి ద్రుపదుని సమాధానం ఇది.

నీ సంగతి, నా సునతి ఎరుగక ఇట్లా మాట్లాడవచ్చునో, మాట్లాడ కూడదో అని ఆలోచించకుండా పలకడం నీకు తగునా? నా స్నేహితుడవంటావా? పేద బ్రాహ్మణునకు రాజులకు ఎక్కడైనా స్నేహం కుదురుతుందా? మాట్లాడకుండా వెంటనే వెళ్ళిపో! ఎక్కడైన బ్రాహ్మణుడు మిత్రుడవుతాడా? భాగ్యవంతునకు బీదవారితో అన్ని విషయములు ఎరిగిన వారితో మూర్ఖుడికి, ప్రశాంతమైన మనసున్న వాడికీ,మూర్ఖుడితో పరాక్రమవంతుడికి తిరిగి సంపదతో సజ్జనుడితో దుర్జనుడికి ఏవిధంగానైనా స్నేహం కుదురుతుందా? సమానమైన శీలము,జ్ఞానము, విద్య కలవారికి సమానమైన ధనం కలవవారికి,సమానమైన నడవడిక కలవాడికి స్నేహం కుదురుతుంది అన్నాడు.ఇంకా అవుల గురించి అడిగే దెక్కడ? ఇటువంటి బాల్యస్నేహితుల జంట మరియొకటి ఉన్నది. కృష్ణుడు, కుచేలుడు.కుచేలుడి విషయంలో అది చూద్దాం.

ద్రోణాచార్యులు చేసేది ఏమీలేక అవమానంతో కలిగిన కోపంతో కుత,కుతలాడుతున్న మనసుతో ఇంటికి చేరి భార్యా, కొడుకు,శిష్యులు,అగ్నిహోత్రులతో హస్తినాపురానికి బయలు దేరెను.కారణం అక్కడ తన సమాన వయస్కుడు భీష్ముడున్నాడు. ఈయన సహాయం చేస్తాడడన్న ఆలోచన.వారిముందుకు వచ్చే టప్పటికి అక్కడ కౌరవ పాండవులు అనుకుంటూ వుంటే వాళ్ళాడే బంగారు బంతి ఒకటి బావిలో పడింది. దానిని తీసుకొనే మార్గం తోచక బావి చుట్టూ మూగి చూస్తున్నారు. ద్రోణాచార్యులు అక్కడి విషయమంతా తెలుసుకున్నారు.వాళ్లతో మీరు భరత కులంలో పుట్టిన వారు. అస్త్ర,శస్త్ర విద్యల్లో మహాపండితుడైన కృపాచార్యుల శిష్యులు. ఇటువంటి మీరు బావిలో పడిన బంతిని తీసుకోవటం చేతకాక,ఒకళ్ళ ముఖాలు ఒకళ్ళు చూసుకుంటూ ఉండడం తగునా? అంటూ భుజానవున్న విల్లు తీసి ఈ బంతిని బాణాలతో తీసి ఇస్తా. ఈవిద్యను మరెవరూ ఎరుగరంటూ ఒక్క భాణం ఎక్కుపెట్టి, బంతిని గుచ్చి ఆ బాణానికి మరొక బాణం గుచ్చి బాణాలు తోడుగా చేసి,పై బాణాన్ని పట్టుకొని, బంతిని పైకి తీసి వాళ్ళకిచ్చాడు. వాళ్ళు ఆశ్చర్యంతో ద్రోణాచార్యులను తమతో తీసుకొని పోయి,తాత భీష్ముడికి పరిచయం చేశారు. ప్రారంభంలోనే మనం చెప్పుకున్నట్లు భీష్ముడు ద్రోణాచార్యుడిని పొగిడి,మీరెక్కడి నుంచి వచ్చారు? ఎక్కడ ఉంటారని అని అడిగాడు. ద్రోణాచార్యుడు ద్రుపదుడి దగ్గర జరిగిన అవమానాన్ని వివరించాడు. భీష్ముడు వెంటనేనాచార్యులకు ధనధాన్యాలు సమకూర్చి ధనలోపం లేకుండా చేసి,తన మనుమళ్ళను చూపి,సమస్త విద్యలు నేర్పమన్నాడు. ఆచార్యులు తన శిష్యులను తీసుకొని వెళ్ళి విద్య నేర్పేముందు నా దగ్గర విద్యలు నేర్పిన తర్వాత నా కోరికను ఎవరు తీర్చుతారుస్తారని అడిగాడు. అందరూ తలలు వంచుకున్నారు. అర్జునుడు సరే! అని ముందుకు వచ్చాడు. ఆచార్యులు అందరికీ విద్యను చేర్పుతున్నాడు. కర్ణుడు కూడా వాళ్ళతో వచ్చి విద్యలన్నీ నేర్చాడు. ఆచార్యులు క్షత్రియోచితమైన సర్వ విద్యలు కలిసి పాండవులకు నేర్పాడు. విద్యాభ్యాస సమయం నుంచే కర్ణుడు అమ్మమీద ఈర్ష్యను, దుర్యోధనుడి మీద స్నేహం పెంచుకున్నాడు. ఒకనాడు అర్జునుడు అన్నం తింటుంటే దీపం ఆరిపోయింది. అయినా అన్నం తిని చీకట్లో కంచంలోని ముద్ద చేత్తో నోట్లో పెట్టుకున్నట్లు చీకట్లో గురి చూచి బాణం ఎందుకు వేయకూడదనుకొని చీకట్లో సాధన చేస్తుంటే,ఆచార్యుడు వచ్చి చూచి,అర్జునుడి ఉత్సాహాన్ని మెచ్చుకొని, నిన్ను సాటిలేని విలుకారుని చేస్తాను అని చెప్పి, అట్లాగే చేశాడు. ఆచార్యులు తమ కొడుకుకు అశ్వత్థామకు కూడా ఇవ్వని బ్రహ్మశిరోనామకాన్ని అర్జునుడికి ఇచ్చాడు. ఇదే సమయంలో ఏకలవ్యుడు ద్రోణాచార్యుని విలువిద్య నేర్పమని కోరితే,ఆయన కాదన్నాడు.వాడు ఆయన మట్టి బొమ్మను ముందుంచుకొని, విద్యనేర్చి,గొప్ప విలుకాడైనాడు.ఆచార్యులు వాడి బొటన వ్రేలు గురుదక్షణగా గ్రహించి,వానిని నిర్వీర్యుడ్ని చేసాడు. సంస్కృత హరి వంశము ప్రకారము ఏకలవ్యుడు యాదవ వంశీయుడు.వాడిని ఒక కిరాతకుడిగా పెంచాడు. ఏకలవ్యుడు బలరామాదులతో యుద్ధం చేశాడు. అది వేరేకథ.

ఆచార్యులు గురుదక్షిణగా ద్రుపదుడిని యుద్ధంలో తెమ్మన్నాడు.కౌరవులు,ద్రుపదుడి చేతిలో ఓడారు.

మిగతా ప్రక్కపేజీలో...

22వ పేజీ తరువాయి. . .

అర్జునుడు భీముడి సహాయంతో వెళ్ళి ద్రుపదుడిని ఓడించి, రథానికి కట్టుకొని వచ్చి, ఆచార్యుల కాళ్ళముందు పడేశాడు. ఆ రూపంలో ఆచార్యులు ప్రతీకారం తీర్చుకొని, ద్రుపదుడ్ని అవమానించారు. ద్రుపదుడు తపస్సుచేసి ఆచార్యులను చంపేసే కొడుకును అర్జునుడిని పెళ్ళాడే కూతుర్ని పొందాడు. **కొడుకే ద్రుష్టద్యుమ్నుడు వాడు తనను చంపడానికి పుట్టాడు అని ఎరిగి కూడా ద్రోణాచార్యులు వారికి కూడా శస్త్రావిద్యలు నేర్పాడు. ఇదే బ్రాహ్మణౌన్న నత్యము.** ద్రోణాచార్యులకు తన అవసరం తీరింది. శిష్యులకు విద్య నేర్పాడు కనుక ఎక్కడికైనా వెళ్ళవచ్చు. కానీ హస్తినలోనే ఉన్నాడు. దానికి ఒకటే కారణం కన్పిస్తుంది. తనకు ఆశ్రయమిచ్చిన భీష్ముడికి సమీపంలో ఉండాలనుకోవడం. దీనికితోడు మరొక విషయం కూడా కన్పిస్తుంది. దుర్యోధనునకు, పాండవులకు వైరం పూనినపుడు వానికి భీష్ముడితోపాటు ద్రోణాచార్యులు కూడా హితవు చెబుతాడు. ఆనాడు రాజుకు హితవులు చెప్పేవారిలో కుల పౌరోహితులు, మంత్రులతోపాటు గురువు కూడా ఉండేవాడు. కనుకనే ఆచార్యులు యుద్ధం వద్దని పాండవుల రాజ్యభారం వారిది వారికి ఇమ్మని దుర్యోధునికి హితవు చెప్పాడు. ఈస్థితిలోనే ద్రోణాచార్యులు కూడా భీష్ముని అనుసరించి, రాజ్యసభలో ఉండడం ఆయనతో కలిసి ఉత్తర గోగ్రణానికి వెళ్లడం భారత యుద్ధంలో పాల్గొనడం చేశాడు.

కౌరవ పాండవులు జూదమాడినపుడు నిండు సభలో ద్రౌపతిని అవమానించినపుడు కూడా భీష్ముడితోపాటు ఆచార్యులు కూడా ప్రక్కనే ఉన్నాడు. కానీ భీష్ముడిలాగే ఆచార్యుడు కూడా మౌనాన్ని పాటించాడు. కానీ నోరు తెరచి ఒకమాట కూడా మాట్లాడలేదు.

శ్రీకృష్ణుడు రాయబారిగా వచ్చినపుడు ఆచార్యులు కూడా అందరిలాగే ఆ దుర్యోధనుడికి తన వచనాలు చెప్పాడు. మిగిలిన మునులు లాగానే శ్రీకృష్ణుడి విశ్వరూపాన్ని దర్శించగలిగాడు. ఆచార్యులననుసరించి ఆయన బావమరిది కృపాచార్యుడు కొడుకు అశ్వత్థామను కూడా భారత యుద్ధంలో పాల్గొన్నాడు.

ఆచార్యుడు అర్జునుడకు ఉత్తరగోగ్రణంలో మొదటిసారిగా యుద్ధం చేశాడు. అర్జునుడు ఆచార్యులకు రెండు పాదాలముందు రెండు బాణాలు వేసిపాదనమస్కారము చేశాడు. రెండు చెవుల పక్కనుంచి రెండు బాణాలు వేసి క్షేమ సమాచారాలు వివరించాడు. ఆచార్యులతో మీరు మా తండ్రి వంటివారు మమ్మల్ని దయ చేయండి. నేను మీ మీద యుద్ధం చేయడానికి అనుజ్ఞ ఇస్తే కానీ యుద్ధం చేయనంటాడు. అపుడు ఆచార్యులు బాణాలతో ముంచివేస్తే సమాధానంగా ఆచార్యుల బాణాలన్నీ మధ్యలో త్రుంచివేసి యుద్ధం చేశాడు. భారత యుద్ధంలో గురుశిష్యులు ఎదురెదురుగా యుద్ధం చేశారు.

యుద్ధానికి ముందు భీష్ముడు కౌరవ, పాండవుల బలాబలాలు వివరించాడు. ద్రోణాచార్యుని అతిరథోత్తముడు అన్నాడు. కృపుడు అతిరథోత్తముడాన్నడు. అశ్వత్థామ అర్జునుడితో సమానమన్నాడు. అర్జునుడిని ఇంతింతవాడని చెప్పడానికి లేదు. తనకు తానే సాటి అన్నాడు. **దీన్నిబట్టి నాటి బ్రాహ్మణులు విద్య బోధించడంలోనే గాక,యుద్ధంలోనూ ఎవరికీ తీసిపోనివారని తెలుస్తుంది.**

యుద్ధప్రారంభంలో ధర్మరాజు కృష్ణార్జునులను తోడుగా తీసుకువచ్చి ద్రోణాచార్యులకు పాదప్రణామము చేసి దీవించమన్నాడు. ఆయన నా దీవెన కోసం రాకపోతే శపించేవాడిని,నీకు జయం కలుగుతుందన్నాడు. వెంటనే ధర్మరాజు నిన్ను చంపే ఉపాయం చెప్పమన్నాడు. ఆచార్యుడు నాచేతిలో ధనుర్బాణాలు ఉన్నంతవరకు నన్ను ఎవరూ చంపలేరు. అసత్యం పలకనివాడు చెప్పినా భరింపరాని కీడు మాటలు వింటే నాచేతి ధనుర్బాణాలు వదిలి ప్రాయోపవేశం చేస్తాను. అపుడు మాత్రమే నన్ను చంపవీలగుతుంది. అయినా కృష్ణుడు నీకు గురువై ప్రక్కనుంటే జయం నీదే కదా అని దీవించి పంపాడు.

చాలా చిత్రమైన విషయము యుద్ధంలో ద్రోణాచార్యుల రథచక్రాలు నేలను తాకకుండా వెళ్ళేవి. చివరలో ధర్మరాజు అశ్వత్థామాపాతహ: అని అన్నప్పుడు ఆ రథచక్రాలు నేలమీదకు దిగినవని తెలుగు భారతం వివరిస్తున్నది.

భీష్ముడు శరతల్ప గతుడైన తర్వాత సేనాధిపతిగా ఎవరిని చేయమంటావని దుర్యోధనుడు కర్ణుడిని అడిగెను. ఆచార్యులు కర్ణునికి శస్త్రవిద్యను మాత్రమే బోధించాడుగానీ సూతుడని అస్త్రవిద్యను బోధించలేదు. కర్ణుడికి మన మనసులో ఆ బాధ ఉన్నా ఆచార్యుల గురించి మాట్లాడుతూ ఆచార్యుడు బ్రాహ్మణుడు,వివిధ రణకోవిదుడు,వయోవృద్ధుడు,అధికబలుడు శూరుడని వర్ణించాడు. కనుక అతనినే సేనాధిపతిని చేయమన్నాడు.

మిగతావచ్చే నెలలో. . .

# ఉపనిషత్కథలు: ఉద్గీథోపాసన



**ఓం**కారాన్ని ప్రణవమని లేదా ఉద్గీథ అని అంటారు. ఓం అనే అక్షరాన్ని అంతటా గానం చేస్తున్నారు కనుక దీనిని ఉద్గీథ అన్నారు.

ప్రాణికోటికి భూమి ఆధారంగా ఉంది. భూమికి నీరు, నీటికి ఓషధులు, ఓషధులకు పురుషుడు,పురుషుడికి వాక్కు,వాక్కుకి ఋగ్వేదం, ఋగ్వేదానికి సామవేదం, సామవేధానికి ఉద్గీథ అంటే ఓంకారం లేదా ప్రణవం ఆధారంగా ఉన్నాయి.

వీటన్నిటీ ఆధారమైన ఓంకారాన్ని ఉపాసించాలి. ఏ కర్మల్ని చేయ్యమని వేదం నిర్దేశిస్తుందో,ఆ కర్మలన్నీ ఓం కారము చేతనే చేయబడుతున్నాయి. తాపాన్ని కలుగజేస్తున్న సూర్యుడిగా భావిస్తూ ఓంకారాన్ని ఉపాశించాలి. **సూర్యుడు ఉదయించగానే చీకట్లు ఎలా మాయమవుతాయో, అదే విధంగా ఓంకారాన్ని ఉపాశించే ఉపాశకుడిలో ఉండే అజ్ఞానం కూడా మాయమవుతుంది.** కనుక ఓంకారాన్ని గానం చేయాలి, ఉపాశించాలి.దేవతులు కూడా మూడు వేదాలకంటే గొప్పదైన ఓంకారాన్నే ఉపాశించారు.

ఎవరైతే నాశనం లేనిది,శాశ్వతమైనది,భయం లేనిది అయిన ఓంకారాన్ని ఉపాశిస్తారో వారు దేవతల్లాగే అమృత తత్వాన్ని పొందుతారు. సూర్యుడు కూడా ఉద్గీథే.

పూర్వం పాంచాల దేశానికి జీవలుడి కుమారుడు ప్రవాహనుడు రాజుగా ఉండేవాడు. అతడు ఆధ్యాత్మికపరంగా గొప్ప జ్ఞానం కలవాడు. అతడ్ని **రాజర్షి** అని పిలిచేవారు. ప్రవాహనుడి సభలో రోజూ ఆధ్యాత్మిక చర్చలు జరుగుతుండేవి.

ఆరోజుల్లో పాంచాల దేశంలో శాలావతుడి కొడుకు శాలవత్యుడు(శిలకుడు) దల్భుడి సంతానానికి చెందిన చికితా యనుడి కొడుకు చైకితాయనుడు.రాజర్షి అయిన ప్రవాహనుడు ఆ ముగ్గురూ ఉద్గీథని ఉపాశించేవాళ్ళల్లోను, దాన్ని గురించి జ్ఞానం కలిగిన వాళ్ళల్లోనూ గొప్పవాళ్ళు. ఒకరోజు ఈ ముగ్గురూ కూర్చొని అనుకున్నారు. **"మనం ముగ్గురం ఉద్గీథ విద్యలో మంచి జ్ఞానం ఉన్నవాళ్లం. కనుక అందరూ ఇష్టనడితే ఉద్గీథ విద్యమీద చెర్చించుకోవచ్చు"** దానికి అందరూ ఇష్టపడి చర్చకు కూర్చున్నారు.

రాజుగారి సభా మందిరంలో ముగ్గురూ సమావేశమయ్యారు. రాజైన ప్రవాహనుడు మిగిలిన ఇద్దరినీ ఉద్దేశించి **"మీరిద్దరూ పూజ్యులైన బ్రాహ్మణులు కనుక ఉద్గీథని గురించిన చర్చను ముందు మీరిద్దరూ మొదలు పెట్టండి. మీరిద్దరి వాదనలు, ప్రతి వాదనలు వింటాను. మీ వంటి గొప్ప పండితుల మధ్య జరిగే చర్చలో నేను కలిగించుకోవడం మంచి పద్దతి కాదు"** అన్నాడు.

ప్రవాహనుడు చెప్పింది శిలకుడు,చైకితాయనుడు విని **"రాజర్షీ! నీవు చెప్పింది బాగానే ఉంది కానీ, ఊరికే మీరు వింటూ కూర్చోవడం కాదు మాచర్చలో ఏదైనా పొరపాటుగా అనిపిస్తే, మీరు కూడా కలుగజేసుకోవచ్చు"** అని అన్నారు.

శాలావతుడి కొడుకు శిలకుడు చైకితాయనుణ్ణి **"మీరు నాకు అనుమతి ఇస్తే నేను మిమ్మల్ని ఒకప్రశ్న అడుగుతాను"** అన్నాడు. అలా అడగడం ఆనాటి పండితులు పాటించే మర్యాద. చర్చ మొదలు పెట్టేటప్పుడు,ముందుగా మొదలు పెట్టేవాళ్ళు సభ అనుమతిని కోరేవాళ్ళు.అది సభా మర్యాద,సంస్కార లక్షణం. చైకితాయనుడు,శిలకుడికి ప్రశ్నించడానికి అనుమతి ఇచ్చాడు.

**శిలకుడు:** మహాత్మా! ఉద్గీథగా చెప్పబడుతున్న సామానికి ఆధారం ఏమిటి?

**చైకితాయనుడు:** సర్వం మీద సామం ఆధారపడి ఉంది. కనుక సామానికి స్వరమే ఆధారం.

**శిలకుడు:** ఆ స్వరానికి ఏమిటి?

**చైకితాయనుడు:** స్వరం ప్రాణబలంతోనే ఉచ్చరింపబడుతోంది. కనుక స్వరానికి ఆధారం ప్రాణం.

**శిలకుడు:** మరి ప్రాణానికి కూడా ఆధారం ఉండాలిగా అదేమిటి?

**చైకితాయనుడు:** ప్రాణానికి ఆధారం అన్నం.

**శిలకుడు:** అన్నానికి ఆధారం ఏమిటి?

**చైకితాయనుడు:** అన్నానికి నీరే ఆధారం. ఎందుకంటే నీటి వల్లే పంటలు పండుతున్నాయి.

**శిలకుడు:** నీటికి ఆధారం ఏమిటి?

**చైకితాయనుడు:** నీటికి ఆధారం స్వర్గలోకం. స్వర్గలోకం నుంచే వర్షాలు కురుస్తున్నాయి కనుక.

**శిలకుడు:** స్వర్గానికి ఆధారం ఏమిటి?

**చైకితాయనుడు:** మనం స్వర్గాన్ని దాటి మాట్లాడకూడదు.

మిగతా ప్రక్క పేజీలో...

24వ పేజీ తరువాయి. ..



ఎందుకంటే సామగానం స్వర్గలోకాన్ని పొగిడి, స్తోత్రం అక్కడితో ఆగిపోయింది. సామవేదాన్ని ఉపాసన చేస్తున్న మనకు స్వర్గలోకమే ఆధారం. స్వర్గాన్ని ఆధారంగా చేసుకుని సామోపాసన చేస్తు న్నాం. కనుక మనకు చివరి లక్ష్యం గాని, ఆశ్రయం గాని స్వర్గమే! ఆపైన మనకు ఏదీ లేదు.

**శిలకుడు:** ఓ చైకితాయనా! నువ్వు చెప్పిన సామో పాసన శాశ్వతం కాని స్వర్గంతోనే ఆగిపోయింది. కనుక అది పూర్తి కాలేదు. నీకున్న ఈ కొంచెం జ్ఞానాన్ని చూసిన సామోపాసకుడు ఎవరైనా, నీ శిరస్సు తెగి కింద పడిపోగలదు! అని శపిస్తే తప్పనిసరిగా అలాగే జరుగుతుంది.కాని నేను మాత్రం అలా శపించడం లేదు అన్నాడు.

**చైకితాయనుడు:** తనకు ఉద్గీథలో పూర్తి జ్ఞానం లేదని తెలుసుకున్నాడు.అందుకే శిలకుడితో ఇలా అన్నాడు. **"ఓ శిలకా! ఈ విషయంలో పరిపూర్ణ జ్ఞానం గల నువ్వే నాకు ఉద్గీథోపాసన సమాప్తిని,గమ్యాన్ని గురించి తెలియ జెయ్యి. సర్గానికి ఉన్న ఆధారం ఏమిటో నువ్వే తెలియజెయ్యి"** అన్నాడు.దానికి శిలకుడు **"అలాగే తెలియచేస్తాను"** అన్నాడు.వాళ్ళిద్దరి మధ్య మళ్ళీ చర్చ మొదలైంది.

**చైకితాయనుడు:** స్వర్గలోకానికి ఆధారం ఏమిటి?

**శిలకుడు:** స్వర్గలోకానికి ఆధారం భూలోకం,భూలోకంలో జరిగే యజ్ఞ యాగాది కర్మల ద్వారానే స్వర్గలోకం పోషింప బడుతుంది.

**చైకితాయనుడు:** మరి భూలోకానికి ఆధారం ఏమిటి?

**శిలకుడు:** సమస్త ప్రాణికోటి ఈ లోకానికి ఆధారం. ఈ భూలోకం అన్నిటికీ ఆశ్రమం. కంటికి కనిపిస్తున్న ఈ లోకాన్ని సామందాటి వెళ్ళ కూడదు.అందుచేత సామాన్ని ఈ లోకంలోనే పరిసమాప్తి చెయ్యాలి. ఈ లోకంలోనే చక్కగా ప్రతిష్ఠిస్తున్నాం. సామం ప్రతిష్ఠ రూపంలోనే స్తుతించ బడుతొంది. కనుక ఉద్గీథ విద్య యొక్క విశ్రాంతి స్థానం ఈ భూలోకమే.

ఉద్గీథ సమాప్తి భూలోకమే అన్న శిలకుడి తీర్పుని, నిర్ణయాన్ని విని ప్రవాహణుడు **"ఓ శిలకా! నువ్వు చెప్పింది సరైంది కాదు. మీ ఇద్దరు చెప్పింది కూడా సరైంది కాదు. ఈ వాదనని అవునంటే మీరు సామానికి హద్దులు ఏర్పరచినట్టే అవుతుంది. మీకున్న కొద్దిపాటి జ్ఞానంతో మీరు అన్న మాటల్ని ఎవరైనా మహాజ్ఞాని వింటే తప్పకుండా మీ తలలు తెగి కింద పడిపోతాయి. కాని,నాకు మీరంటే గౌరవం ఉంది. కాబట్టి నేను మిమ్మల్ని శపించ ట్లేదు"** అన్నాడు.

రాజర్షిప్రవాహణుడు చెప్పినదాన్ని శిలకుడు విన్నాడు. తనకున్న జ్ఞానం ఏపాటిదో అర్థమైంది. తను అజ్ఞానంతో మాట్లాడిన మాటలకి సిగ్గు పడ్డాడు. ప్రవాహణుడితో **"ఓ రాజర్షీ మీరు పరిపూర్ణమైన జ్ఞానం కలవారు. మీరే ఈ ఉద్గీథ యొక్క పరిసమాప్తి ఎక్కడ జరుగుతోందో చెప్పండి. మీ నుంచి సరైన విధంగా ఉద్గీథ విద్యని తెలుసు కోవాలని అనుకుంటున్నాను. దయచేసి ఉప దేశించండి"** అన్నాడు.

**ప్రవాహణుడు:** శిలకా! నీకు కావలసిన విషయం గురించి అడుగు చెప్తాను అన్నాడు.

**శిలకుడు:** మహాత్మా! ఈ భూలోకానికి ఆధారం ఏది? అని అడిగాడు.

ప్రవాహణుడు శిలకుడికి ఈ విధంగా వివరించాడు.ఈ భూలోకానికి ఆధారం ఆకాశం. అంతటా ఆవరించి ఉన్న ఆకాశం పరబ్రహ్మమన్న మాట! ఈ లోకానికి పరబ్రహ్మ రూపమైన ఆకాశమే ఆధారం. ఎందుకంటే,భూమి,నీరు,వాయువు,అగ్ని భూతాలకంటే ఆకాశమే గొప్పది. అన్ని లోకాలకంటే ఆకాశమే గొప్పది. సమస్త భూతాలు,లోకాలు,చరాచర ప్రాణులు ఆకాశ రూపంలో ఉన్న పరబ్రహ్మ నుంచే పుట్టి,అందులోనే నివసించి, అందులోనే లీనమవుతున్నాయి.అన్ని భూతాల పుట్టుక స్థితి లమలకు కారణమైన ఈ ఆకాశం పరబ్రహ్మ స్వరూపమన్న మాట.కనుక ఉపాస్య రూపంలో ఉన్న ఉద్గీథకి కూడా ఆ పరమాకాశమే ఆశ్రయం,ఆధారం. కనుక ఈ ఉద్గీథకి కూడా ఆ పరమాకాశమే ఆశ్రయం,ఆధారం. కనుక, ఈ ఉద్గీథని అంతము లేనిదాని గాను, పరమాత్మ యొక్క స్వరూపంగాను భావించి ఉపాసించినవాడి జీవితం ధన్యమవుతుంది. ఆ పండితుడు తన జ్ఞానంతో బ్రహ్మాకాశం వరకు ఉన్న లోకాలన్నీ జయించ గలడు.

పూర్వం శునకుడి కుమారుడు అతిధన్వుడు తన శిష్యుడు ఉదరశాండిల్యుడికి ఉపదేశించాడు.తరువాత అతడితో **"నీ వంశంలో పుట్టిన సంతతివాళ్ళు ఎప్పటి వరకూ ఈ ఉద్గీథ జ్ఞానాన్ని కలిగి ఉంటారో అంత వరకు ఈ లోకంలో సకల సంపదలు పొందుతారు. అలాగే జీవితాన్ని ముగించాక అన్నింటి కంటే ఉత్తమమైన లోకాలకి చేరుకుంటారు".**

మిగతా వచ్చే సంచికలో. ..

విశ్వాసమన్నది ఒకసారి పోతే మళ్ళీరాదు.

# వ్యక్తిత్వ వికాసం మీకు మీరే వెలుగై ఉండండి!

బుద్ధుని అవసానం సమీపిస్తోంది. అది ఆయనకూ తెలుసు.

ఆయన వద్ద ఉన్న శిష్యులందరూ, **'బుద్ధుని మృత్యువు సమీపిస్తోంది'**అని గ్రహించుకున్నారు.దాంతో వారంతా దిగులులో మునిగిపోయారు.

బుద్ధుని ప్రధాన శిష్యుడు ఆనందుడు,**'బుద్ధుడు మనలను విడిచి పోబోతున్నాడు'**అని తలచుకొని వెక్కి వెక్కి ఏడ్వసాగాడు.

కళ్ళవెంట అశ్రుధారలు ప్రవిస్తుండగా ఆనందుడు గద్గద స్వరంలో బుద్ధునితో, **"మీరు మాకు వెలుగుగా ఉంటూ వచ్చారు. ఆ వెలుగు బాటలో ఇప్పటి వరకు మేము వెళుతూ వచ్చాం. ఇప్పుడు మీరు మమ్మల్ని వదలి వెళితే, మా జీవితంలో వెలుగు ఉండదు, చీకటి క్రమ్ముకొంటుంది"**అని చెప్పాడు.

అది విని బుద్ధుడు, ఆనందుడితో, **"మీకు మీరే వెలుగై ఉండండి"** అని అన్నాడు.

**"ప్రతి ఒక్కరూ తనకు తానే వెలుగై ఉండాలి; తక్కిన వారి సహాయానికై ఎదురుచూడకూడదు. ప్రతి ఒక్కరూ తమ జీవితాలను తామే రూపొందించుకోవాలి. ఎవరి మీదా ఆధారపడకూడదు"**అన్న విషయాన్నే బుద్ధుడు ఆ విధంగా వచించాడు.

బుద్ధుని నిర్యాణానంతరం ఆనందుడు తనను పవిత్రీకరించుకొని తనకు తానే వెలుగై విరాజిల్లాడని ప్రత్యేకంగా చెప్పపనిలేదు.

**'యజ్ఞోపవీతం" జీవితచందా రూ.2000/-మాత్రమే.జీవితచందా చెల్లించిన వారికి యజుర్వేద సంధ్యావందన వి.సి.డి మరియు సంధ్యావంద పుస్తకమును ఉచితంగా పంపబడును.**

## వికాస మంత్రాలు



సరైన నిర్ణయం అనేది సాధారణంగా అనుభవంతోనే సాధ్యం అవుతుంది. అయితే తప్పుడు నిర్ణయాల వల్లే మనకు తరచుగా అనుభవం వస్తూంటుంది!

## అనుభవం


0.ఏ ప్రయత్నంలోనైనా,మనం అనుకున్నది మనకు దక్కనప్పటికీ,మనకు ఒకటి తప్పకుండా దొరుకుతుంది. **దాని పేరే...అ..ను..భ.వం.!**

0.అనుభవాన్ని పొందాలేమో అని భయపడకండి.ఎంత అనుభవం ఉంటే అంత పరిపక్వతను మనం పొందుతాం.ఆస్వాధించేందుకు సమస్యలు,నేర్చుకునేందుకు పాఠాలు,ఆస్వాదించేందుకు **ఎన్నో అనుభవాలతో నిండిన ప్రయాణమే ఈ జీవితం.**

0. మనకు ఎదురయ్యే ఏ ప్రశ్నకైనా,మనలో చాలా మందికి పుస్తకాల్లో ఉండే సమాధానాలు బాగా తెలుసు, అదే మన సమస్య ! ఎందుకంటే. . వాటిలో మన సమస్యలు తీరవు ! అయితే ఈ ప్రపంచం ఓ పాఠశాల, అనుభవం అనే అధ్యాపకుడు,**మన పుస్తక జ్ఞానాన్ని వివేకంగా మారుస్తూ ఉంటాడు.**

0.మూర్ఖులు స్వీయ అనుభవం నుండి మాత్రమే నేర్చుకుంటారు.అయితే **వివేకవంతులు మూర్ఖుల అనుభవాల నుండి ఎక్కువగా నేర్చుకుంటూకుంటూ ఉంటారు.**

# ఎలాంటి వారినైనా మనదారిలో తెచ్చుకోవడం ఎలాగో తెలుసా? చాణక్య చెప్పిన 8 హిప్నాటిజం ట్రిక్స్ తెలుసుకుందాం!



**కోపంగా ఉన్నవారికైతే. . .**

ఇలాంటి మనస్తత్వం ఉన్న వారి ఎదుట చాలా మర్యాదగా, ప్రశాంతంగా ప్రవర్తించాలి. ఎల్లప్పుడూ కోపాన్ని ప్రదర్శించ కూడదు. దీంతో వారు ఆటోమేటిక్ గా కూల్ అయి కొంత శాంతి చెందుతారు. ఆ క్రమమంలో మన దారికి వస్తారు.

**మూర్ఖులైన వారైతే . . .**

మూర్ఖపు స్వభావం ఉన్న వారిని ఎల్లప్పుడూ పొగుడుతూ ఉండాలి. వారినే ఎల్లప్పుడూ ఫాలో కావాలట. దీంతో వారు ఆటోమేటిక్గా కంట్రోల్‌లోకి వచ్చేస్తారు.

**ప్రతిభావంతులైతే. . . .**

ఒకవేళ మన ఎదుట మనకన్నా ప్రతిభావంతులైన వ్యక్తులు ఉంటే వారితో ఎల్లప్పుడూ నిజాలే మాట్లాడాలి. దీంతో వారు మన పట్ల ఆసక్తిని ప్రదర్శిస్తూ మన దారిలోకి వస్తారు.

**ఈగో ఉన్నవారు. . .**

బాగా **ఈగో** మనస్తత్వం ఉన్న వారిని మన దారిలోకి తెచ్చుకోవాలంటే వారితో ఎల్లప్పుడూ మర్యాదగా ఉంటూ, అదేవిధంగా ప్రవర్తించాలి. దీంతో వారు ఆటోమేటిక్గా మన మాట వింటారు.

**స్వార్థం ఉన్నవారు, అత్యాశాపరులు. . .**

ఇలాంటి వారిని సులభంగా బుట్టలో పడేయవచ్చు. వీరికి కొంత ధనం ఆశ చూపితే చాలు,మన దారిలోకి వచ్చేస్తారు.

**పిల్లలు. . .**

చిన్న పిల్లలను తల్లిదండ్రులు ప్రేమ, ఆప్యాతలతో లొంగదీసుకోవచ్చు. 5సం॥ల వయసు వరకు వారిని అమితమైన గారాబంగా,ప్రేమతో పెంచాలి. అదే 10ఏళ్ళ లోపు వారైతే వారితో ఎలాంటి దురుసు ప్రవర్తన చేయకూడదు. ఇక 16 ఏళ్ళ లోపు వారు,ఆపైన వారితో తల్లిదండ్రులు,స్నేహజతుల్లా మెలగాల్సి ఉంటుంది.

**క్లిష్టతమమైన పరిస్థితులు వస్తే...**

పైన చెప్పిన మనస్తత్వాలు ఉన్న వ్యక్తులతోనే కాదు. ఆయా సందర్భాల్లో ఎలా ప్రవర్తించాలో కూడా చాణిక్యుడు చెప్పాడు. ప్రధానంగా చాలా క్లిష్టతరమైన పరిస్థితులు ఉన్నప్పుడు వీలైనంత ఓర్పుతో ఉండాలట. అదే మంచి ఫలితాలను ఇస్తుంది.

**ఒక వ్యక్తి సహజమైన స్వభావాన్ని తెలుసుకోవాలంటే. . .**

ఒక వ్యక్తి ఉన్నటువంటి సహజ సిద్ధమైన అతని స్వభాన్ని తెలుసుకోవాలంటే అతని మాటలు,ప్రవర్తన ఆధారంగా దాన్ని నిర్ణయించవచ్చునట.

**ఆచార్య చాణక్యుడు మానవులకు చెప్పిన కొన్ని ముఖ్యమైన ఆచరించ తగ్గ నీతి సూత్రాలు ఇవే. ...**

ఆచార్య చాణక్యుడు చెప్పిన ప్రకారం అత్యాశ, దురాశ, స్వార్థం వంటి అంశాలను కలిగి ఉన్న వారిని ఎన్న టికీ మార్చలేమట.

**1.**ఎక్కడైతే మనకు మర్యాద, గౌరవం ఉండవో అక్కడ అసలు ఒక్క క్షణం కూడా ఉండకూడదట. అలాగే మనల్ని గౌరవించని వారి దగ్గర కూడా ఉండకూడదట. డబ్బులు రాని దగ్గర కూడా ఉండకూడదట.

**2.**ధనవంతులు నివసించే వద్ద ఉంటే, జ్ఞానం ఉన్న వారి వద్ద జ్ఞానం వస్తాయట.

**3.**నదులు,వైద్యులు ఉన్న ప్రాంతాల్లో మాత్రమే నివసించాలట. అవే నివాసానికి స్థానాలట.

**4.**ఎలాంటి గొడవలు లేకుండా మిక్కిలి ఆహారం,నీరు ఉన్న ప్రదేశాల్లో మాత్రమే ధనం దండిగా ఉంటుందట. సరస్సులో నీరు ఉన్నప్పుడు మాత్రమే వాటిలో ఉండి, నీరు లేనప్పుడు వాటిని విడిచిపెట్టే హంసల్లా మనుషులు జీవించాలట.

**5.**ఓ వ్యక్తిని పది మంది కీర్తిస్తే మనం కూడా కీర్తించాలట. కానీ సొంతంగా ఎవరికి వారే కీర్తించుకోకూడదట.

**6.**మనకు ఉన్న దాంట్లో సంతృప్తిగా జీవిస్తేనే అసలైన ఆనందం కలుగుతుందట.

**7.**మనుషులు తోటి మనుషులకు సాయం చేయకుండా ఉంటే అప్పుడు వారు బతికి ఉన్నా,చనిపోయినవారితో సమానమట.

**8.**విజయాన్ని ఎల్లప్పుడూ వెంట బెట్టుకునే తిరిగే వారిని ఆదర్శంగా తీసుకున్నా, అలాంటి వారి కథలను చదివినా దాంతో మనమూ స్ఫూర్తి పొంది విజయం సాధించాలట. జీవితంలో వచ్చే ప్రతి అవకాశాన్ని కాదనకూడదట. ఎప్పుడూ,ఎవరి జీవితం ఎలా మలుపు తిరుగుతుందో ఎవరూ చెప్పలేరు కదా!

సిగ్గు కోల్పోయినవారిని మరణించిన వారిగా మనం పరిగణించాలి.

# మహనీయులు: విజయకృష్ణ గోస్వామి

*గత సంచిక తరువాయి. ..*



ద్వైత భావన నుండి అద్వైత భావనలోనికి ఆంగ్ల విద్య మార్పులను మత పరంగా కూడా తెచ్చింది. ఆదిశంకరుల అద్వైతభావం క్రైస్తవ,ముస్లీం మత పర విషయాలతో కలిసి బ్రహ్మసమాజంగా ఏర్పడింది.ఇది ఆనాటి యువతరాన్ని ఉత్తేజపరిచింది. ఎందరో అందులోని నిర్గుణ ఏకోశ్వరోపాసన వైపు మొగ్గుచూపారు. అందులో ఒకరు విజయకృష్ణ గోస్వామి.ఆయన బ్రహ్మసమాజమతంలోనికి మారడాన్ని ఆ ఊరు ప్రజలు చుట్టుప్రక్కల ప్రజలు హర్షించలేకపోయారు. చివరకు గోస్వామి కుటుంబాన్ని వెలివేశారు. ఇక ఆయన శాంతిపూర్‌ను విడిచి కలకత్తా నగరం చేరాడు. కుటుంబంతో సహా చేరుకున్నాడు.

కలకత్తాలో బ్రహ్మసమాజంలో ఆయనకు గృహాలను ఇచ్చారు. జీతం మీద బ్రహ్మసమాజ ప్రచారకునిగా చేరాడు. ఆయన వాగ్ధాటి నీతి,నిజాయితీలు ఆయనను ఆచార్య పదవిలో ఉంచాయి.

**ఎంతమార్పు-**

విజయకృష్ణ గోస్వామి కులీన వంశానికి చెందినవాడు. అత్త్వైత గోస్వామి ఆయనకు పదవ తరంలోని వాడు. పరబ్రహ్మను సహకార రూపునిగా, చైతన్య మహా ప్రభువుగా అవనిలో అవతరించేందుకు కారణ భూతుడయ్యాడు. అట్టి వంశములో జన్మించి ప్రస్తుతం నిర్గుణ ఏకేశ్వరో పాసన ప్రచారం చేసే ఆచార్యునిగా ఉండడం ఎవరికైనా ఆశ్చర్యంగా ఉంటుంది.

తన వంశములోని విజయకృష్ణ గోస్వామి కూడా రైతుల నుండి అనుభూతి,అనుభవాల ద్వారా అత్త్వైత స్థితికి చేరాలని ఆకాంక్షించాడు.

విజయకృష్ణ గోస్వామి ఒకనాటి రాత్రి గాధ నిద్రలో ఉన్నాడు. తలుపు కొట్టిన చప్పుడయ్యింది.నిద్రలేచాడు. తలుపు తెరచాడు.

ఎదురుగా దివ్య కాంతితో వెలిగిపోతున్న ముగ్గురు మహనీయులు కన్పించారు.ఆ ముగ్గురిలో వృద్ధుడైన మహనీయుడు తనను అద్వైతాచార్యునిగా పరిచయం చేసుకున్నాడు. మిగిలిన ఇద్దరిలో ఒకరు చైతన్య మహాప్రభు,మరొకరు నిత్యానంద ప్రభువు. విజయకృష్ణ గోస్వామి తన కళ్ళను తాను నమ్మలేక పోయాడు. ఇది కలా, భ్రాంతా అని అనుకున్నాడు. ఇది కలకాదు, అద్వైతాచార్యులు తన వంశములోని పరమ మహనీయుడు. ఆయన కారణం వలననే చైతన్య మహాప్రభు భూమిపై ఆవిర్భవించాడు. చైతన్య మహాప్రభువును గూర్చి ఎవరూ తెలుపనక్కరలేదు.

అద్వైతాచార్యులవారు మధుర కంఠ స్వరముతో ధ్యానం చేసి శుచిగా తయారయిరా! చైతన్య మహాప్రభు నీకు ఉపదేశం ఇస్తారు అన్నారు.

విజయకృష్ణగోస్వామి బావిదగ్గరకు పోయి స్నానం చేసి, తడిబట్టలు విడచి, పొడివి కట్టుకొని శుచిగా తయారయి వచ్చాడు. చైతన్యమహాప్రభు విజయకృష్ణ గోస్వామి చెవిలో మంత్రోపదేశం చేశారు. అనంతరం ఆయన చైతన్యమహాప్రభు పాదాలకు సాష్టాంగ నమస్కారం చేశాడు తర్వాత విజయకృష్ణ ధ్యానంతోని వెళ్ళి పోయాడు.అంతే. ఎంతసేపు ధ్యానంలో ఉన్నాడో తెలియదు. భూమిమీద గడ కర్రవలె సాష్టాంగ పడడం మాత్రం జ్ఞప్తికి ఉన్నది. ఇది కలా నిజమా అర్ధం కాలేదు విజయ కృష్ణకు. కల కాదు అనడానికి తల స్నానం చేసి, విడిచిన తలగుడ్డలు కనిపిస్తున్నాయి. ఒంటి మీద శుభ్రమైన వస్త్రాలు ఉన్నాయి. ఆముగ్గురీ రూపురేఖలు ఇంకా జ్ఞాపకం ఉన్నాయి.ఆ ముగ్గురూ వేరు వేరు రంగుల దుస్తులను ధరించారు కూడా. తల్లి స్వర్ణమాయి అపుడు చెప్పింది గతంలో నాకు కూడా మన వంశీకులైన అత్త్వైతాచార్యులవారి దర్శనం నాకు అభించేది అపుడపుడు. తల్లి చెప్పిన రూపురేఖలు తాను దర్శించిన అత్త్వైతాచార్యుల వలె ఉన్నాయి.



తల్లీ! నీకెప్పుడూ అద్వైతాచార్యుల వారి దర్శనమే కాలేదా అని అడిగింది. అపుడు తానెంత దయనీయ స్థితిలో ఉన్నాడో విజయ కృష్ణ గ్రహించాడు. ఇంతవరకు నిరాకారుడైన బ్రహ్మ మునే ఆరాధిస్తూ వచ్చానని, బ్రహ్మసహకారుడు కూడా అని అర్ధం చేసుకోనందులకు చింతించాడు. అద్వైతాచార్యులకు తన వంశీకుడిపైన ఎంతటి ప్రేమాభిమానాలు చూపారు. స్వయంగా చైతన్య మహాప్రభువు చేతనే తనకు ఉపదేశం ఇప్పించాడు. ఎంత దయకలవాడో. ఈ సంఘటన సగుణ మూర్తిపై తనకు గల ప్రేమను జ్ఞప్తికి తెప్పించింది. గతంలో దైవమైన శ్యామ సుందరుడితో తనకు గల భక్తి ప్రేమలు కన్నులకు కట్టినట్లు కన్పించ సాగింది.

**ఇంకావుంది.**

## ఆరోగ్య యజ్ఞం పళ్ళ మీద మరకలు, పాచిని ఈ సింపుల్ చిట్కాతో నిమిషంలో వదిలించుకోవచ్చు !!

ఇప్పుడు అందమైన మనసు ఉన్నా లేకున్నా అందమైన ఫేస్ ఉంటే చుట్టూ సమాజం నుంచి ఆదరణ లభిస్తోంది ముఖంలో అందమైన పల్ల వరుస ఉంటే వారికి ఉండే క్రేజీయే వేరు. అందమైన పళు ఉన్న వారిని ఉద్దేశించి నవ్వితే నవరాత్నాలు రాలుతాయని అంటుంటారు. చిరునవ్వు నవ్వినా, పెద్దగా ఆవలించినా ముందుగా కనిపించేది పళ్లు మాత్రమే. ముఖంలోని పళ్లు ముత్యాల్లా మెరిసిపోతుంటే పదే పదే చూడాలనిపిస్తుంది. కొన్ని ఆహారపు అలవాట్లు కారణంగా దంతాలు సహజ మెరుపుని కోల్పోతూ ఉంటాయి.. తిరిగి వాటిని అసలు రంగుకి తెప్పించడం చాలా ఈజీ. ఎల్లకాలం పళ్లు అలా మెరుస్తూ అందంగా, ఆరోగ్యంగా ఉండాలంటే కింద చెప్పిన విధంగా అప్పుడప్పుడూ చేస్తూ ఉండే సరిపోతుంది.

ఈ సమస్యకు పరిష్కారం మన ఇంట్లో ఉండే పదార్థాలతోనే కేవలం 3,4 నిమిషాల్లోనే మీ దంతాలను తెల్లగా మిలమిలా మెరిసేలా చేయవచ్చు. పచ్చగా ఉన్న దంతాలను తెల్లగా కనిపించేలా చేసేందుకు కేవలం ఈ రెండు పదార్థాలను తీసుకుంటే చాలు. మీ పళ్ళకి పట్టిన గార తొలగిపోతుంది. అందులో మొదటిది బేకింగ్ సోడా, మరియు నిమ్మరసం. ఒక చిన్నపాటి బౌల్‌లో ఒక స్పూన్ బేకింగ్ సోడాను తీసుకోవాలి. దానికి సగం నిమ్మకాయ నుంచి తీసిన రసాన్ని కొద్ది కొద్దిగా కలపాలి. చివరకు బేకింగ్ సోడా నిమ్మరసంలో పారదర్శకంగా కరిగి ఓ ద్రావణంలా తయారవుతుంది. ఈ ద్రావణంలో కొద్ది భాగాన్ని చేతి వేలిపై తీసుకుని దాంతో దంతాలపై బ్రష్ చేసినట్టు చేయాలి. అనంతరం నీటితో నోటిని పుక్కిలించాలి. అంతే, క్షణాల్లోనే దంతాలు తెల్లగా మారిపోవడం ఖాయం ఇంకెందుకు ఆలస్యం వెంటనే పని ప్రారంభించండి.

**టూత్‌పేస్ట్ తయారు చేసుకోవడానికి కావలిసిన పదార్థాలు:**మెత్తటి ఉప్పు, పసుపు తీసుకోవాలి. ఒక బౌల్ తీసుకుందాం కొద్దిగా మెత్తటి ఉప్పు వేసి అలాగే కొద్దిగా పసుపు వేసి అందులో వాటర్ కలుపుకొని పేస్టులాగా కలుపుకోవాలి. బ్రష్ పైన పెట్టుకోవచ్చు. దీనిని టూత్ పేస్ట్‌గా మీ పళ్ళపై రుద్దితే నోటి దుర్వాసన, దంత సమస్యలన్నీ తొలగిపోతాయి. మీ పళ్ళు చాలా అందంగా, తెల్లగా మెరుస్తాయి.

## అనారోగ్యాలను నయం చేసే ఫైర్ థెరపీ వచ్చింది తెలుసా..? మంటతో శరీరానికి వేడి తగిలించి రోగాలను నయం చేస్తారు.. !

యోగా, నాచురోథెరపీ, ఆయుర్వేద, ఆక్యుప్రెషర్... లాంటి వైద్య విధానాలను వదిలేయండి. ఎంచక్కా ఫైర్ థెరపీ చేయించుకోండి. అనారోగ్యాల నుంచి సురక్షితంగా ఉండండి. ఏంటి కొత్తగా ఫైర్ థెరపీ అనుకుంటున్నారా..?అవును, నిజంగా ఈ వైద్య విధానం ఉంది. మీరు విన్నది నిజమే. ఫైర్ థెరపీ ద్వారా ఇప్పుడు చాలా మంది అనారోగ్యాలను నయం చేసే కొత్త విధానాన్ని పాటిస్తున్నారు. అయితే ఫైర్ థెరపీ అన్నాం కదా అని చెప్పి నిజంగా శరీరానికి మంట పెడతారు అనుకునేరు, అలా కాదు, కానీ.. అందుకు పలు ప్రత్యేక సేఫ్టీ పద్ధతులు పాటిస్తారు. అయితే ఈ థెరపీని అసలు ఎలా చేస్తారో, దీన్ని ఎవరు ఎక్కువగా వాడుతున్నారో, ఎలాంటి వ్యాధులు ఈ థెరపీ వల్ల తగ్గుతాయో ఇప్పుడు తెలుసుకుందామా...!

ఫైర్ థెరపీని చైనాలో ఇప్పుడు ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. దీన్ని ఎలా చేస్తారంటే ముందుగా రోగిని బట్టలు లేకుండా ఓ బల్లపై పడుకోబెడతారు. ఆ తరువాత అతని శరీరానికి పలు మూలికలతో తయారు చేసిన మిశ్రమాన్ని శరీరం అంతటా పూస్తారు. ఆ తరువాత శరీరానికి ఓ ప్లాస్టిక్ కవర్‌ను చుడతారు. అనంతరం దానిపై టవల్స్ వేస్తారు. ఆ తరువాత టవల్స్‌పై ఆల్కహాల్ పోసి అప్పుడు మంట పెడతారు. దీంతో మంట మండుతుంది. అలా కొంత సేపు ఉంచి కొద్ది సేపయ్యాక దీన్ని మళ్లీ చేస్తారు. ఇలా రోగికి ఉన్న రోగాన్ని బట్టి ట్రీట్‌మెంట్ టైమ్ మారుతుంది.

మహిళా పేజి

# దేవయాని



దేవయాని బ్రాహ్మణ కన్యక. భృగు వంశీయుడు మరియు దానవుల గురువైన శుక్రాచార్యులవారి అనుంగు పుత్రిక. ఈమెను భార్గవి అనికూడా అనెదరు. తల్లి ఊర్జస్వతి. దేవయాని సద్గుణరాశి,రూపవతి. గుణములకు పదుపు అన్నట్లు రోషవతి కూడాను. ఈమె యదు వంశస్థాపకుడు మరియూ యయాతి మహారాజు కుమారుడైన యదువు తల్లి. ఈ వంశములోనే శ్రీకృష్ణ పరమాత్మ ద్వాపర యుగంలో దేవకి వసుదేవులకు జన్మించాడు. కాన ఈమె చరిత్ర చదివినా, స్మరించినా, వ్రాసినా చాలా పుణ్యము.

**ఇక దేవయాని వృత్తాంతము:-** కృత యుగము జరుగుతూ ఉంది. దేవ దానవుల యుద్ధం రగులుతూనే ఉంది. చనిపోయిన దానవులను శుక్రాచార్యులవారు తనకు మాత్రమే తెలిసిన మృతసంజీవని విద్యతో బ్రతికించే వాడు. ఇది దేవతల యొక్క అపజయ కారణమైంది. వీరు తమ గురువైన బృహస్పతి కుమారుడు కచుని శుక్రాచార్యుని శిష్యుడై ఎలాగైనా మృతసంజీవని విద్యను గ్రహించుమని ఒప్పించి పంపాడు. కచుడు శుక్రా చార్యుని శిష్యుడై సకల విధములైన పరిచర్యలు చేస్తూ, ఇటు దేవయానికి గృహకృత్యములలో,హోమ విధులలో సహాయపడుతూ,వారి కుటుంబములో ఒక సభ్యుడయ్యాడు.దేవయాని పరిపూర్ణ యవ్వనవతి. దేవతా పురుషుడైన కచుని ప్రేమించి,మోహించింది. కానీ బయటపడలేదు. సమయం రాలేదు. పరిస్థితులు ఇలా ఉండగా దానవులకు,కచుని శిష్యత్వం ప్రమాదమని తలచి,సమయం చూచుకొని కచుని చంపి అతని మృతదేహమును అడవిలో ఒక చెట్టుకు బిగించి పోయారు. కచుడు ఎంతసేపటికి ఇంటికి రానందువల్ల దేవయాని భయపడి తన తండ్రితో మొరపెట్టుకొనగా శుక్రాచార్యులవారు తన దివ్యదృష్టితో విషయం తెలుసుకుని తన మృతసంజీవనీ విద్య ప్రసారంతో కచుని బ్రతికించగా అతను బయటపడడం జరిగింది. దేవయాని సంతోషించింది.దానవులు అంతటితో ఊరుకోలేదు. మరలా సమయం చూచుకొని కచుని చంపి కాల్చి భస్మం చేసి,సదరు భస్మమును శుక్రాచార్యులవారు సేవించే సురలో కలిపారు. కచుడు ఎంత సేపటికీ రానందుకు దేవయాని దు:ఖించి నిరాహారం ఉంది, తండ్రితో మరలా మొరపెట్టుకుంది. శుక్ర చార్యులవారు తన దివ్యదృష్టితో విషయం గమనించి తనదేహంలో ఇమిడివున్న కచునికి మృతసంజీవని విద్యను బోధించి తన ఉదరము చీల్చుకొని రమ్మన్నాడు. కచుడు అవిధంగానే బయటపడి స్మృతి కోల్పోయిన శుక్రాచార్యులవారిని బ్రతికించాడు. ఇట్టి ప్రమాదకరమైన పరిస్థితులలో మృతసంజీవని విద్య కచునికి దక్కింది. ఇక కచుడు దేవలోకానికి ప్రయాణమవుతుండగా దేవయాని తన ప్రేమను బయటపెట్టి తనను వివాహం చేసుకోమని కోరగా,కచుడు ఆమె తనకు సోదరి అని,ధర్మము కాదని నిరాకరించి తుదకు తన కృతజ్ఞ తకు దేవయాని వలన శాపగ్రస్తుడై దేవలోకమునకు వెళ్ళిపోయాడు. మృతసంజీవని విద్య కచునికి ఫలించదని శపించింది.

తదుపరి నిరాశాయుక్తురాలైన దేవయాని అనివార్యపరిస్థితులలో తనను రక్షించిన యయాతి మహారాజును తన తండ్రి అనుమతితో చేపట్టింది. వారికి యదువు అను పుత్రుడు జన్మించాడు. యదువంశము మొదలైంది. ఈ వంశమునకు తల్లి దేవయానియే.

యయాతి తన ధర్మపత్నియైన దేవయానితో బహుకాలం సుఖజీవనం చేసి,యజ్ఞయాగాదులు మొదలైన దైవ కార్యములు విరివిగా చేసి,తన పుణ్యాతిరేకమున స్వర్గపదవిని అధిష్టించాడు.

భార్గవి సర్వసంగమములు విడచి హరిపదధ్యానియై శ్రీహరిని కలిసింది.

- శ్రీకంఠంరాజు వెంకటేశ్వర్లు,నెల్లూరు.

మనల్ని మనం పాలించుకునేలా నేర్పేదే అతిశ్రేష్ఠమైన ప్రభుత్వం.

# పుట్టినతేదీతో మీ లక్కీని తెలుసుకోండి!

**పుట్టిన తేదీతో మీ లక్ ఎలా ఉందో. లక్కీ థింగ్స్ ఏమిటో తెలుసుకోండి....**

పుట్టిన తేదీ ప్రకారం మీ లక్ ఎలా ఉందో తెలుసుకోవచ్చు. మీ లక్కీ నెంబర్. వీక్ తెలుసుకోవచ్చు. ఈ లక్కీ థింగ్స్ ను ఫాలో అయితే మీ లకను రెట్టింపు అవుతుందని జ్యోతిష్య శాస్త్రం చెబుతోంది.

సంఖ్యా జ్యోతిష్య ఫలితాలు 2 రకాలుగా తెలుసుకోవచ్చు:

1.బర్త్ డేట్ ఆధారంగా రిజల్ట్స్ చూడడం

2.బర్త్ డేట్ లేకుంటే పేరులోని అక్షరాల ఆధారంగా చూడడం

**1.**బర్త్ డేట్ ఆధారంగా ఫలితాలు:

**ఉదా:**ఎన్.టి. రామారావు జన్మ తేదీని చూద్దాం..

28-5-1923 జననం. బర్త్ డేట్ ని సింగిల్ డిజిట్ చేయాలి. అలా చేస్తే 2+8+5+1+9+2+3=30, 3+0 =3 మాజీ ముఖ్యమంత్రి సినీ నటుడు శ్రీ ఎన్.టి. రామారావు లక్కీ నంబర్ 3. దీని అధిపతి గురుడు. ఉన్నత కీర్తి ప్రతిష్టలకు, లోకపూజ్యత పొందేందుకు, ప్రజాకర్షణకు నవ గ్రహాల్లోని ఈ గురుడే పరిపూర్ణ శుభగ్రహమని శాస్త్రం చెబుతోంది.

**2. పేరు బట్టి ఫలితాలు:**

ఇది ఎక్కువగా ఇంగ్గీషు అక్షరములతోనే చూస్తారు.

**TARAKARAMARAO**

**4 1 2 1 1 1 2 1 3 1 2 1 7**

**4+ 1+ 2+ 1+ 1+ 1+ 2+ 1+ 3+ 1+ 2+ 1+ 7=27,2+7=9**

అనగా కుజుడు 9కి అధిపతి కుజుడు. నవగ్రహముల్లో కుజుని శక్తి అమోఘం. పట్టుదలకు మారుపేరు కుజుడు తాను అనుకున్నది సాధించేవరకు నిద్రపోని మనస్తత్వం కలిగి ఉంటారు.

**మీ లక్కీ నంబర్లకు గ్రహాల నిర్ణయం ఇలా..**

1 రవి, 4 రాహువు, 7 కేతువు, 2 చంద్రుడు, 5 బుధుడు, 8 శని, 3 గురుడు, 6 శుక్రుడు, 9 కుజుడు.

ఇంగ్లీషు అక్షరాలకు అంకెలు:-

**A-1, B-2, C-3, D-4, E-9, F-8, G-7, H-6, I-5, J-1, K-1, L-2, M-3, N-5, P-8, Q-1, R-2, S-3, T-4, U-6, V-6, W-6, X-5, Y-1, Z-**7,

దీని ఆధారంగా ప్రతివారి పేర్ల ఫలితాలను, మిగిలిన విషయాల్లో సులభంగా తెలుసుకోవచ్చు. ఏ సంఖ్యకు ఏ గ్రహమో తెలుసుకోవాలి. వాటి కారకత్వంగా కూడా ఇలా తెలుసుకోవచ్చు.

**1వ సంఖ్య::-**1 సంఖ్య అధిపతి రవి. ఏ నెలలో అయినా 1, 10,19, 28 తేదీల్లో జన్మించిన వారి జన్మ సంఖ్య 1 అవుతుంది. వీరికి ఒకటి అదృష్ట సంఖ్య. ఆది. సోమవారాలు అదృష్ట దినాలు. వీరికి 2,4,7 తేదీలు అదృష్టదినాలు. **వీరు కెంపులు ధరిస్తే జీవితంలో అనుకున్నది సాధిస్తారు.**

**2వ సంఖ్య::-**2,11,20, 29 తేదీల్లో జన్మించిన వారికి అదృష్ట సంఖ్య 2. అధిపతి చంద్రుడు. వీరికి 1,4,7 తేదీలు అనుకూలమైనవి. వీరికి ఆది, సోమ, శుక్రవారాలు అనుకూలమైనవి. **వీరు ముత్యం ధరిస్తే అదృష్టవంతులవుతారు.**

**3వ సంఖ్య::-**3,12,21, 30 తేదీల్లో జన్మించిన వారికి అదృష్ట సంఖ్య3. వీరికి 3,6,9 తేదీలు అనుకూలమైనవి. వీరికి మంగళ,గురు, శుక్రవారాలు అను కూలమైనవి.ఆ వారాలు 3,12,21,30 తేదీలు అయి నచో మరీ అదృష్టం. ఆసంఖ్యకు అధిపతి గురుడు. **వీరు కనకపుష్యరాగం ధరిస్తే అదృష్టవం తులవుతారు.**

**4వ సంఖ్య:-**ఈ సంఖ్యకు అధిపతి రాహువు. ఏ నెలలోనైనా 4,13,22,31 తేదీల్లో జన్మించిన వారికి అదృష్ట సంఖ్య 4. వీరికి సోమ,ఆది,శనివారాలు అను కూలం. ఆ వారాలు 4,13,22,31 తేదిల్లో వస్తే మరీ శుభం. **వీరు ఉంగరంలో గోమేధిక రత్నం ధరి స్తే అదృష్టం.**

**5వ సంఖ్య:-**5,14,23 తేదీల్లో జన్మించిన వారి అదృష్ట సంఖ్య 5. ఈ సంఖ్యకు అధిపతి బుధుడు. వీరికి ఆది,బుధ, శుక్ర వారాలు అదృష్టదినాలు. ఆ వారాలు కూడా 5, 14, 23 తేదిల్లో వస్తే మరింత శుభం. **వీరు ఉంగరంలో పచ్చ ధరిస్తే కలిసి వస్తుంది.**

**6వ సంఖ్య:-**6,15,24 తేదీల్లో జన్మించిన వారి అదృష్ట సంఖ్య 6. ఈ సంఖ్యకు అధిపతి శుక్రుడు. వీరు యితరుల అభిమానాన్ని సులభంగా పొందు తారు. మంగళ, గురు, శుక్రవారాలు అనుకూలమైనవి.వీరు వజ్రం ధరిస్తే మంచిది.

**7వ సంఖ్య:-**7,16,25 తేదీల్లో జన్మించిన వారి జన్మ సంఖ్య 7.ఈసంఖ్యకు అధిపతి కేతువు. వీరికి ఆది, సోమ వారాలు 7,16, 25,29 తేదీల్లో వస్తే అదృష్టం. **వీరు ఉంగరంలో వైఢూర్యం ధరిస్తే మంచిది.**

**8వసంఖ్య:-**8,17,26 తేదీల్లో జన్మించిన వారి అదృష్ట సంఖ్య 8. దీనికి అధిపతి శని. **ఉంగరంలో ఇంద్రనీలం అనే రాయి ధరిస్తే మంచిది.** వీరికి శని, సోమ, ఆదివారాలు అనుకూలమైవి.

**9వ సంఖ్య:-**9,18,27 తేదీల్లో జన్మించిన వారి అదృష్ట సంఖ్య 9. దీనికి అధిపతి కుజుడు. వీరికి జీవితంలో 30 యేళ్ల వయసు వచ్చేవరకు కష్టాలుంటాయట. తర్వాత స్వయం కృషితో ఉన్నత స్థాయికి చేరుకుంటారట. వీరికి మంగళ, గురు, శుక్రవారాలు అనుకూలం.**వీరు ఉంగరంలో పగడం ధరిస్తే మంచిది.**

# విద్యా,ఉద్యోగ సమాచారం

## తెలంగాణాలో ....

8వేల 792 టీచర్ పోస్టులకు తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది.వీటిలో 5వేల415మంది ఎస్.జి.టిలు,1941 స్కూలు అసిస్టెంట్స్,1011 లాగ్వేజ్ పండిట్స్,416 పి.ఇ.టి.పోస్టులు. వయసు:18-44సం॥లు, ఎస్టీ,యస్.టీ.బి.జీలకు సడలింపు కలదు.
ఆన్‌లైన్ అప్లికేషన్ పంపుటకు చివరి తేది:30-11-2017.రాతరీక్ష: ఫిబ్రవరి రెడవ వారం.
ఆన్‌లైన్ ప్రాసెసింగ్ ఫీజు: రూ.200/-,పరీక్షఫీజు : రూ.80/-

**టి.ఎస్.పీ.ఎస్.సీలో ఏఈవో పోస్టులు**
ఖాళీలు: 851,వయోపరిమితి: 18-44సం॥లు,
విద్యార్హత: బి.యస్సీ (అగ్రికల్చరల్)
దరకాస్తు రుసుము: 280/-,దరకాస్తు ఆన్‌లైన్ ద్వారా.దరకాస్తు చివరితేది 31 -10- 2017.

## కేంద్రప్రభుత్వ నోటిఫికేషన్లు:-

**స్టాఫ్ సెలక్షన్ కమిషన్ జూనియర్ ఇంజనీర్స్‌నోటిఫికేషన్**
చివరితేది:రవంబరు 17.-రాత పరీక్ష: జనవరి 2నుంచి 8వరకు.
విద్యార్హత:ప్లొమా ఇన్ సివిల్ ఇంజనీర్/మెకానికల్/ఎలక్ట్రికల్ నుండి ఉత్తీరణత.
దరకాస్తు ఫీజు:.100/-
ఆర్.బి.ఐ.అసిస్టెంట్స్ నొటిఫికేషన్-

**రిజర్వు బ్యాంకులో అసిస్టెంట్ పోస్టులు:623.**
విద్యార్హత: 50శాతంమార్కులు ఏదైనా డిగ్రీ.
వయసు: 1-10-17నాటికి 20-28.
దరకాస్తు ఫీజు: 450/-
ఆన్‌లైన్ దరకాస్తుకు చివరి తేది: 10-11-2017.
ఆన్‌లైన్ ప్రిమిలినరీ పరీక్ష: 27,28-11-2017.

**ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ లిమిటెడ్‌లో 5,655 పోస్టులు.**
అర్హత: టెన్త్/ఇంటర్/ఐ.టి.ఐ/బీఎస్సీ/బికామ్ ఉత్తీర్ణత.
వయసు: 24సం॥లు.ఎంపిక: అకడమిక్ ప్రతిభ,మెడికల్ టెస్ట్ ద్వారా.
దరకాస్తు: వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకున్న దరకాస్తుకు,ఇతర ధ్రువపత్రాలు జత చేసి సంబంధిత ఆ సెట్‌ను పోస్టులో పంపాలి. చివరి తేది: 3-11-2017.

ఐ.ఐ.టి హైదరాబాద్ నుంచి 114 పోస్టులు-
దరకాస్తుకు చివరి తేది: నవంబరు 22.


**బి.హెచ్.ఇ.యల్‌లో ఇంజనీరింగ్ పోస్టులు:-**
ఖాళీల సంఖ్య:50,పోస్టుపేరు: ఇంజనారింగ్ ట్రైనీ.(మెకానికల్ ఎలక్ట్రికల్).
వయోపరిమిత: 27సం॥
విద్యార్హత: గుర్తింపు పొందిన సంస్థ నుండిఇంజనీవఆరింగ్ డిగ్రి మరియు గేట్2018 పరీక్ష రాసి ఉండాలి.
దరకాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా.దరకాస్తుకు చివరి తేది: 3-2-2018.

**ఎన్ఐటిలో ప్రాజెక్టు సైంటిస్ట్‌టెక్నీషియన్ పోస్టులు-**
ఖాళీల సంఖ్య:203,దరకాస్తుకు చివరి తేది: 6-11-2017.ఐటీబిపిలో హెడ్ కానిస్టేబుల్ పోస్టులు-
ఇండో-టిబెటియన్ బోర్డర్ ఫోర్స్‌లో -ఖాళీలసంఖ్య:62,వయసు:18-25,విద్యార్హత:ఇంటర్,
దరకాస్తు రుసుము: రూ.100/-దరకాస్తుకు చివరి తేది: 13-11-2017.ఆన్‌లైన్ దరకాస్తులో పంపుకోవాలి.

రెగ్యులర్

**చిన్నారులపేజి**

# శ్రీకృష్ణలీలలు-బకాసుర వధ



**యో**గీశ్వరేశ్వడైన శ్రీకృష్ణుడు బాలునివలె గోపాలురతో యమునాతీరమున తిరుగుతూ ఆడుచూ ఉండెను. అప్పుడు కైలాస పర్వతమంత ఎత్తుగా ఉన్న ఒక పెద్ద కొంగ అక్కడికి వచ్చెను. మేఘగర్జన వలె నున్న దాని అరుపు విని గోపాలురు భయభ్రాంతులైరి.ఆ మహాబకము తన ముక్కుతో పరమాత్మను నోటిలోకి వేసుకొని మ్రింగెను.

లోకరక్షకుని రక్షించుటకై దేవేంద్రుడు వజ్రప్రయోగము చేసెను.విధాత దండమును విసరెను.ఆ బకాసురునికి ఏ హాని జరగలేదు.పరమేశ్వరుడు త్రిశూలముయే దాని రెక్క విరుగ గొట్టెను. వాయుదేవుని వాయవ్యాస్త్రము యముని దండము సూర్యుని వేయి బాణములు చంద్రుని నీహారాస్త్రము ఆ బకాసురునిపై పనిచేయలేదు.

ఆగ్నేయాస్త్రముతో అగ్నిదేవుడు ఆ బకుని రొమ్ములను కాల్చెను. వరుణదేవుడు పాశముతో భద్రకాళితో కొట్టగా ఆ బకాసురుడు మూర్ఛనొందెను. కొంతసేపటికి తేరుకున్న బకుని కాలు విరగగొట్టెను. తన శక్త్యాస్త్రముతో కుమారస్వామి ఒంటికాలితోనే మింటికెగసి ఆ బకాసురుడు దేవతలను తరిమికొట్టెను.

మహర్షులు వేదవేద్యుడైన శ్రీకృష్ణస్వామిని ధ్యానించగా బకాసరుని ఉదరములోనున్న స్వామి వాడి పొట్ట ఉబ్బినట్లు చేసెను.ఊపిరాడక బకుడు ముక్కుపుటములను చీల్చెను. మరణించిన బకాసురుని చూచి దేవతలు పరమాత్మపై పుష్పవృష్టి కురిపించిరి.బకునిలోని తేజస్సు కృష్ణపరమాత్మలో కలసెను.

***బకాసురుని వృత్తాంతము:-***


హయగ్రీవుడనే రిక్షసుని ఉత్కలుడు,వాడు తన బలపరాక్రమాలతో దేవేంద్రుని జయించి స్వర్గాధిపతి అయ్యెను. ఇట్లు నూరేండ్లు త్రిలోకాధిపతియై శోభిల్లెను.అన్ని ఏండ్లు దేవేంద్ర పదవిని పొందియూ బుద్ధిమాంధ్యముచే ఆతడు మహాతేజస్వి అయిన జాబిలి మహర్షి ఉత్కలుని చూచి **“ఓయి! నీకిట్టి జీవహింస చేయ తగునా? వంశానుక్రమమున నీకు లభించిన సంస్కారమేమి? నీవు చేయుచున్న పని ఏమి? జీవహింస మహాపాపమని ఎరుగవా?** అని మందలించెను.మూర్ఖుడైన ఉత్కలుడు మహర్షి మాటలను విశ్వసించక జీవహింస కొనసాగించుచుండెను. అంతట జాబిలి మహర్షి **“కొంగవలె చేపలు పట్టుచుంటివి కావున బకుడవు కమ్ము”** అని శపించెను.పశ్చాత్తా పముతో మహర్షిని శరణు వేడినాడు ఉత్కలుడు. అప్పుడు మహర్షి **“వత్సా! కర్మ ఫలితమును అనుభవింపక తప్పదె కదా! పశ్చాత్తాముతో పునీతుడిపైన నీకు శ్రీకృష్ణ సందర్శనము కలుగును.ముక్తిని పొందెదవు”**అని అనుగ్రహించినాడు.

***పిల్లలూ! ఈ కథలోని నీతిని మరొక్కమారు చూద్దాము:-***

**అహింసాపరమో ధర్మ:। ధర్మహింసా తథైవచ॥-1.** ఈ సూక్తికి అద్దంపట్టే కథ బకాసుర వధ. ఇంద్ర పదవిని చేపట్టి తన సంస్కారానికి విరుద్ధముగా చేపలను పట్టుకుని ఉత్కలుడు జీవహింస చేసేవాడు.అందులకు జాబిలి మహర్షి అతనిని శపించాడు. కావున మనము జీవహింస ఎన్నడూ చేయరాదు.

**2.** దుష్టుడు లోకహింసా పరాయణుడు అయిన ఉత్కలుని సంహరించి శ్రీకృష్ణపరమాత్మ ధర్మసంస్థాపన చేసినాడు.శ్రీకృష్ణుడు చేసినది ధర్మహింస అయినది. పైన చెప్పిన సూక్తి ప్రకారము అహింస పరమ ధర్మము,అహింస అంతే గొప్పది ధర్మహింస.

నీకు చదవడం తెలిస్తే , ప్రతి మనిషీ ఒక పుస్తకమే.



# నవంబర్ నెల రాశి ఫలాలు

## పంచాంగకర్త : డా॥ శంకరమంచి రామకృష్ణశాస్త్రి (ద్రివమ్ సౌజన్యంతో)

**మేషం :**



క్రమంగా దైవబలం పెరుగుతుంది. భవిష్యత్తుకు సంబంధించిన విషయాల్లో స్పష్టత వస్తుంది.సకాలంలో పనులు పూర్తిచేసుకోవాలి. ఇంట్లో శుభకార్యాలు జరుగుతాయి. పెద్దల ఆశీస్సులు ఉంటాయి. ఆర్థికంగా అభివృద్ధిని సాధిస్తారు.ఆరోగ్యం సహకరిస్తుంది. కీలక సమయాల్లో ధైర్యంగా వ్యవహరిస్తారు. కలహాలకు తావివ్వరాదు. చేయని పొరపాటుకు బాధ్యత వహించాల్సి వస్తుంది. శ్రీలక్ష్మీగణపతి ఆరాధన శుభప్రదం

**వృషభం:**



ప్రతికూల పరిస్థితులు ఎదురైనప్పటికీ ఆత్మస్థైర్యంతో అనుకున్నది సాధిస్తారు. దేహారోగ్యం కలదు. వస్త్ర,ధాన్యాధి లాభాలు కలవు. నీ పై అధికారులతో సత్సంబంధాలు ఏర్పరచుకోవాలి. డబ్బులను పొదుపుగా వాడుకోవాలి. విరోధాలకు దూరంగా ఉండాలి. కుటుంబ బాధ్యతలను స్వీకరిస్తారు. ప్రయాణ సౌఖ్యం ఉంది. ఆరోగ్యం సహకరిస్తుంది. శివారాధన శుభప్రదం.

**మిధునం:**



పనులను వాయిదా వేయకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలి. బంధుమిత్రులతో ఆనందంగా గడుపుతారు. అధికారుల సహాయంతో ఒకపని చేస్తారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి. కుటంబ సభ్యులతో జాగ్రత్తగా వ్యవహరించాలి. తల్లితండ్రుల ఆశీర్వచనములతో సమస్యలు తగ్గుముఖం పడతాయి.

**కర్కాటకం:**



మీరు చేసే పనుల్లో ఓర్పు,సహనం,పట్టుదల చాలా అవసరం అవతాయి. నీలోని ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. వస్త్ర,ధాన్యాది లాభాలు ఉంటాయి. గిట్టని వారితో మితభాషణ అవసరం. స్థాన చలన సూచితం. అప్పుల వల్ల వత్తిడి పెరగకుండా చూసుకోవాలి. ఆరోగ్యం సహకరిస్తుంది. ప్రయాణాలు అనుకూలిస్తాయి. ఆంజనేయస్వామి ఆరాధన శుభదాయకం.

**సింహం :**



సరికొత్త ఆలోచనలను ఆచరణలో పెడతారు. మీ మీ రంగాల్లో భవిష్యత్తు ప్రణాళికను రచిస్తారు. శత్రువులపై మీదే విజయం.ఒక వ్యవహారంలో డబ్బు చేతికి అందుతుంది. చిన్న చిన్న అనారోగ్య సమస్యలు ఇబ్బంది పెడతాయి. నష్టాలను నివారించే దిశగా ఆలోచనలు చేస్తారు. సమయానికి మంచి భోజనాన్ని తీసుకోవాలి,మనసు చెడును శంకిస్తుంది. ఆర్థిక నియంత్రణ అవసరం.అధికారుల వల్ల కోపం,అస్థిరబుద్ధి వల్ల లేనిపోని ఇబ్బందులు వస్తాయి. మనస్తాపానికి గురౌతారు.సాయినామస్మరణ వల్ల మేలు జరుగుతుంది.

**కన్య :**



ప్రయత్నాలు సఫలమవుతాయి. ఆరోగ్యం మిశ్రమంగా ఉంది.విందు,వినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు. సుఖసం తోషాలతో గడుపుతారు.ఆర్థికంగా ప్రయోజనాలుంటాయి.అవరోధాల్ని బుద్ధిబలంతో అధిగమించి అనుకున్నది సాధిస్తారు. అధికారులతో అప్రమత్తంగా ఉండాలి.వివాదస్పద వ్యక్తులకు దూరంగా ఉండాలి. గణపతి ఆరాధన మేలు చేస్తుంది.

**తుల :**



మిశ్రమ ఫలితాలున్నాయి.పనిలో నిబద్ధత అవసరం.ఒంటరి పోరాటం చేయవలసి వస్తుంది. కాలాన్ని సద్వినియోగం చేసుకోవాలి. ఆర్థిక సమస్యలు తలెత్తకుండా ఖర్చులు అదుపులో ఉంచుకోవాలి. బంధువుల వల్ల సమస్యలు రావచ్చు. ఇబ్బంది పెట్టేవారున్నారు.ఆరోగ్యంపై శ్రద్ధ అవసరం.మనసు చెడును శంకిస్తుంది.నారాయణ అష్టాక్షరీ జపం చేస్తే శుభం చేకూరుతుంది.


**వృశ్చికం:**



తలపెట్టిన కార్యాన్ని పూర్తి చేస్తారు. కీర్తిప్రతిష్టలు పెరుగుతాయి. ఆదాయ మార్గాలను పెంచుకుంటారు. మితంగా ఖర్చు చేయాలి.భోజన సౌఖ్యం కలదు.ఆరోగ్యం సహకరిస్తుంది.శ్రమ అధికమవుతుంది. కుటుంబ సభ్యులతో ప్రేమగా మెలగాలి. మొహమాటం వల్ల సమస్యలు వస్తాయి. ప్రయాణాల్లో అప్రమత్తంగా ఉండాలి. సాయి నామాన్ని స్మరించండి.

మిగతా ప్రక్క పేజీలో...

శారీరక శ్రమ దేవుడిచ్చిన గొప్ప బహుమానం.

| | |
|---|---|
| **ధనుస్సు :**  | **బు**ద్ధి బలంతో ఇబ్బందులను అధిగమిస్తారు. ధనలాభం,స్వకులాచారం,ఇంట్లో శుభకార్యక్రమాల గురించి చర్చిస్తారు. ఆర్థికఫలితాలు అనుకూలంగా ఉంటాయి.ఆరోగ్యం సహకరిస్తుంది.అశ్రద్ధ,అనర్థాలకు దారి తీస్తుంది.విఘ్నాలను కలిగించేవారు పక్కనే ఉంటారు.విష్ణు సహస్రనామ పారాయణం మంచిది. |
| **మకరం :**  | **మీ**కు అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వర్తిస్తారు. దేహారోగ్యం,సంతోషం,వస్త్రధాన్యాధి లాభాలు సిద్ధిస్తాయి. ఆదాయ మార్గాలను పెంచుకుంటారు. ఆమేరకు కొత్త నైపుణ్యాన్ని సంపాదిస్తారు. ఆత్మీయులతో విభేదాలు రాకుండా చూసేకోవాలి. అనారోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకండి. నిరుత్సాహాన్ని విడనాడాలి.పై అధికారులతో జాగ్రత్తగా వ్యవహరించాలి. సాయిసచ్చరిత్ర పారాయణ శుభప్రదం. |
| **కుంభం :**  | **అ**ధ్యయన పూర్వకంగా పనులను పూర్తి చేస్తారు.నూతన బాధ్యతలను స్వీకరిస్తారు.వృత్తి,ఉద్యోగ,వ్యాపారాల్లో ప్రోత్సాహకరమైన వాతావరణం ఉంటుంది. విందు,వినోదాల్లో పాల్గొంటారు.ఒక వార్త కుటుంబంలో ఆనందం, మనోధైర్యం కలుగజేస్తుంది. ఆరోగ్యం సహకరిస్తుంది.ఉద్యోగంలో స్థానచలన పూచన.శత్రుపీడ ఇబ్బంది పెడుతుంది. విరోధాలకు తావివ్వరాదు.హనుమదారాధన చేయాలి. |
| **మీనం :**  | **స**మన్వయంతో ముందుకు సాగాలి. ప్రతి అడుగు జాగ్రత్తగా వేయండి. ఆవేశంతో నిర్ణయాలు తీసుకోరాదు.చెడు సావాసాలు చేయరాదు.మాట విలువను కాపాడుకోవాలి.కలహాలకు దూరంగా ఉండాలి.ఆత్మీయులతో విభేదాలు రాకుండా చూసుకోవాలి.అనారోగ్య సమస్యలు ఇబ్బంది పెడతాయి. నిరుత్సాహాన్ని విడనాడాలి.ఆర్ధిక అవసరాలు పెరుగుతాయి.ప్రయాణాల్లో ఆటంకాలు కలగకుండా జాగ్రత్తపడాలి. శుభఫలితాలు పొందడానికి విష్ణు సహస్రనామం చదువుకోవాలి. |


## యజ్ఞోపవీతం వారి వివాహబంధం-4+5

వెయ్యిమందికి పైగా వధువుల జాబితా వివాహబంధ:-4.
600మంది వధూవరుల జాబితా అన్ని శాఖల వారికి,అన్ని వయస్సుగల వారికి
ఉపయోగపడుతుంది. రెండూకలిపి
వెల రూ.500/-,కావలసిన వారు సంప్రదించగలరు-
*యజ్ఞోపవీతం: సెల్: 9966250595/ 9440458966/9912417906.*


## సంపాదకునితో ముఖాముఖి

ఈ శీర్షికను అతి త్వరలో ప్రారంభిస్తున్నాము. ఏ విషయాలపై అయినా మీరు క్లుప్తంగా, గుండ్రటి అక్షరాలతో వ్రాసి పంపండి.
ప్రశ్న అర్ధవంతంగా ఉండాలి.
ఒక పోస్టుకార్డు మీద మాత్రమే వ్రాసి పంపాలి.
*సంపాదకులనితో ముఖాముఖి,కేరాఫ్ యజ్ఞోపవీతం,శివాలయం వాధి,మార్కాపురం-523313,ప్రకాశంజిల్లా,ఏ.పి.కు పంపండి.*


## ఇంటర్‌నెట్‌లో మీ అబ్బాయి/అమ్మాయి వివరాలు

యజ్ఞోపవీతం ఇన్‌నెట్‌లో
"యజ్ఞోపవీతంవివాహబంధం"లో
మీ అబ్బాయి/అమ్మాయి ఫోటోతో
వివరాలు ఉంచడమేగాక,3నెలల
పాటు యజ్ఞోపవీతం పత్రికలో
ఫోటోతో
ఉచితంగా ప్రచురిస్తూ,3నెలలు
పత్రికను
ఉచితంగా మీకు
పంపబడుతుంది.
కేవలం **రూ.1050/-** మాత్రమే.
**వివరాలకు:**
సెల్:9966250595

# యజ్ఞోపవీతం వివాహబంధం

## వధువు కావలెను

**1.**వైదికి-వెలనాడు-కౌసికస-మల్లాది రాజా వంశీకృష్ణ-8-9-1991-ఉ ద॥ 10.30ని॥లకు-సింహరాశి-పుబ్బా-2వ పాదం-బి.టెక్-కార్జినెంట్ సాఫ్టువేర్ కంపెని-నెలకు రూ. 25వేలు-**కా.వి:** బి.టెక్/బి.యస్.సి., సాంప్రదాయం,**కాంటాక్టు:** యం.శ్రీనివాస మూర్తి,సెల్:9989578337. మేనత్త: చింతలపాటి అమరనాధ్, రామకృష్ణాపురం,3వలైన్,దేవీనగర్ రోడ్,విజయవాడ-సెల్:9247806695, తల్లి:8179495262.(6-4)

**2.**ఆరువేలనియోగి-ఆత్రేయస-కొనికి మనోజ్ పవన్‌కుమార్-30-1-1987-ధనిష్ట-3వ పాదం-యం.టెక్., యం.బి.ఏ.,- 5.6"-మంచి రంగు-అసిస్టెంట్ ప్రొఫెసర్,నెలకు రూ. 30వేలు-**కా.వి:** ఉద్యోగస్తురాలు,బి.టెక్/యం.టెక్, లేదా ఏదైనా పి.జి.,సాంప్రదాయంగల అమ్మాయి,**కాంటాక్టు:** కె.రాంబాబు,సి-బ్లాక్,502 ఫ్లాట్,రాధాకృష్ణ టవర్సు,విద్యానగర్,4వలైన్,గుంటూరు,సెల్:7661023111.(6-1).

**3.**ఆరువేల నియోగి-కపిలస-మాచవరం సాయిశశికర్-7-7-1990-పూర్వాషాడ-2వ పాదం-ఐ.ఐ.ఐ,(బి.ఏ), ఐ.టి.ఐ(బి.ఏ),-5.4"-చామనఛాయ-ఏ.బి.సి వారి టెంట్ హౌస్ మరియు అర్చకత్వం-నెలకు.రూ. 12వేలు-**కా.వి:** మంచికుటుంబం,భక్తిభావన ఉండాలి,శాఖాభేధం లేదు,**కాంటాక్టు:** మాచవరం వెంకట సత్యనారాయణ,శ్రీచౌడేశ్వరి ఆలయం,సాయినగర్, కోవూరురోడ్,కందుకూరు-523105,ప్రకాశంజిల్లా-523105,సెల్:9505318213/ 8106237518.(6-1)

## వరుడు కావలెను

**1.ద్వితీయ వివాహం**-ఆరువేలనియోగి-ప్రథమ శాఖ-అనంతవరం ఉమాదేవి-పూర్వాషాఢ-5.3"-తెలుపు-యం.సి.ఏ., సాఫ్టువేర్ ఇంజనీర్,**కా.వి:** ద్వితీయ వివాహం,మంచి ఆదాయం ఉండాలి,శాఖా భేదం లేదు.**కాంటాక్టు:** ఏ.అన్నపూర్ణ,కేరాఫ్ ఏ.జనార్ధనరావు,11-26-2,రామిరెడ్డి పేట,నరసరావుపేట,గుంటూరుజిల్లా,సెల్: 9642963814/9989960864.

**2.**వైదికి-వెలనాడు-శ్రీవత్సస-జనస్వామి భాగ్-31-5-1991-మధ్యా॥ 12.25-తెనాలి-పూర్వాషాడ-1వ పాదం-5.6"తెలుపు-బి.టెక్.,చెన్నైయ్‌లో సాఫ్టువేర్- సం॥కి రూ.5లక్షలు,**కా.వి:** ఫెయిర్,బి.టెక్‌తో ఉద్యోగి/ లేకపోయినా,**కాంటాక్టు:** వెంకటే శ్వర శర్మ-74-73-69,వై.వెంకటప్పయ్యస్ట్రీట్,విజయవాడ-సెల్:9490880785.

**3.**వైదికి-వెలనాడు-కౌండిన్యస-పెద్దిబొట్ల రామలింగేశ్వరశర్మ-18-10-1987-రాత్రి.10.30-ఉయ్యూరు-పుబ్బా-1వ పాదం-6"-చామనఛాయ-బి.యస్.సి.,యం.బి.ఏ.,రీసెర్చి అసోసియేట్,యస్ అండ్ పి గ్లోబల్,హైదరాబాద్,సం॥ రూ. 5లక్షలు-**కా.వి:** ఫెయిర్,ఏదైనా డిగ్రి,**కాంటాక్టు:** పి.బసవశర్మ,2-36,మాదివాడ,కృష్ణాజిల్లా,సెల్:9441608379.

**4.**వైదికి-వెలనాడు-గౌతమస-పిసుపాటి వెంకటేష్-11-1-1980-తెల్లా॥ 5.00-స్వాతి-2వ పాదం,5.8"-తెలుపు-బి.కామ్.,హొటల్ గ్రాండ్ నాగార్జున,హైదరాబాద్,నెలకు రూ. 25వేలు,**కా.వి:** ఫెయిర్,10వతరగతి,**కాంటాక్టు:** పిసుపాటి కామేశ్వరశాస్త్రి,ఏ516యల్,6వ ఫేస్,జనప్రియ రెసిడెన్సీ,మియాపూర్,హైదరాబాద్-సెల్:9052975653.

**బ్రాహ్మణుడిగా జన్మించినందుకు గర్వపడు !**
**బ్రాహ్మణునిగా మనం ఆచరించాల్సిన**
**సంప్రదాయాలను ఆచరించు !**
**ఆదర్శవంతునిగా ప్రవర్తించు ! .**
**ఇదే మన పూర్వీకులు ఇచ్చిన ఆస్థి !!**

### చందాదారులకు గమనిక:-

మీకు "యజ్ఞోపవీతం"పత్రిక ప్రతినెలా 20వ తేదీలోగా అందకపోతే దయచేసి ఫోన్లు చేయకుండా.మీ అడ్రసు తెలుపుతూ.మీకు ఏ నెల పత్రిక రాలేదో తెలియజేసి మా సెల్: **9966250595**కు యస్.యం.యస్ పంపండి.మేము తిరిగి **30**వతేదీలోగా పత్రిక మరోకాపి పంపుతాం లేదా కొత్త సంచికతోపాటు మీకు అందలేదన్న ఆ పత్రికను కలిపి పంపుతాం. *పుస్తకం అందనివారు దయచేసి ఫోన్లు చేయక, యస్.యం.స్ మాత్రమే పంపండి.*
ఈ విషయం చందాదారులు గమనించ ప్రార్ధన. -సంపాదకులు

వ్యక్తి చిరునవ్వుని బట్టి అతని వ్యక్తిత్వాన్ని కొంతమేరకు అంచనా వేయవచ్చు.

# వధువుల సమాచారం

**1.**వైదికి-వెలనాడు-కాశ్యపస-అద్దేపల్లి దుర్గా వెంకట నాగ కృష్ణ సతీష్ శర్మ-14-7-1979-రాత్రి. 9.15-మచిలీపట్నంపూర్వాభద్ర-4వ పాదం-5.2''-బి.యస్.సి,ఎలక్ట్రానిక్- వి.జి.డి.సి.ఏ.,టైప్ హెచ్.ఆర్.ఇంజనీరింగ్,డేటాఎంట్రీ ఆపరేటర్-నెలకు.రూ.10వేలు,**కాంటాక్ట్:** అద్దేపల్లి యజ్ఞనారాయణ,41-20/1-22ఏ,గుంటూరివారి వీధి,కృష్ణలంక,విజయవాడ, సెల్:9963701113.

**2.**వైదికి-తెలగాణ్యులు-శ్రీవత్సస-శిరసనగండ్ల పవన్‌కుమార్-8-11-1988-రాత్రి.6.33- విజయవాడ-స్వాతి-2వ పాదం-5.5"-చామఛాయ-బి.యస్.సి.,, కంప్యూటర్స్.,యం.బి.ఏ.,ఆఫీసు అడ్మినిస్ట్రేషన్-ఐ.యం.ఐ.యస్,ఫార్మా, ఉండవల్లి, నెలకు రూ.12వేలు,**కా.వి:** డిగ్రీ/పి.జి,5-8సం॥ల వయసు తేడా,**కాంటాక్ట్:** శిరసనగండ్ల వెంకటసుబ్బయ్య,48-11/1-2/1,శాఖమూడి శివయ్య స్ట్రీట్,కరెన్సీ నగర్,విజయవాడ,సెల్:9704772546.

**3.**వైదికి-వెలనాడు- ఆత్రేయస-తాడేపల్లి అశ్వనీకుమార్-1-7-1986-ఉద॥ 10.36-విజయవాడ-అశ్వని-3వ పాదం- 5.8" -తెలుపు-బి.టెక్.,టీమ్‌లీడర్,ఇన్‌ఫోర్సెస్,సం॥కి 10లక్షలు,**కా.వి:** ఫెయిర్,బి,టెక్.,/ఏదైనా డిగ్రీ-**కాంటాక్ట్:** టి.నాగరాజ్యం,23-140-22ఏ,శింగరయ్య స్ట్రీట్,పైపులరోడ్,విజయవాడ,సెల్:8179817453.

**4.**వైదికి-వెలనాడు-శ్రీవత్సస-గుంటూరు నాగ వెంకట పవన్‌కుమార్-2-5-1987-రాత్రి॥ 10.42-మచిలీపట్నం-హస్త- 3వ పాదం-5.5"-చామనఛాయ-బి.టెక్.,సాఫ్టువేర్ ఇంజనీర్-టోరిహరీస్,బెంగళూరు,సం॥కి 6లక్షలు,**కా.వి:** ఫెయిర్,బి.టెక్/యం.బి.ఏ.,/యు.సి.ఏ,సాఫ్టువేర్ ఇంజనీర్-**కాంటాక్ట్:** జి.వి.లక్ష్మీనారాయణ,23-23-57,శివరావ్ స్ట్రీట్,యస్.యన్.పురం, విజయవాడ,సెల్:9912577925.

**5.**వైదికి-వెలనాడు-కౌశికస-తోపాలి యజ్ఞనారాయణ-4-6-1986-రాత్రి.7.30-ఉయ్యూరు-భరణి-2వ పాదం- 5.11"-బి.ఇ.,కెమికల్,టెక్నికల్ ఎనలిస్ట్,ఇన్‌ఫోసిస్,ఆస్ట్రేలియా-సం॥కి రూ.15లక్షలు.**కా.వి:** బి.ఇ.,/బి.టెక్/ఏదైనా పి.జి,**కాంటాక్ట్:** తోపాలి రామబ్రహ్మం-27-12-3/1,ఆలీభాగ్ స్ట్రీట్,విజయవాడ,సెల్: 9246499211.

**6**.వైదికి-వెలనాడు- కాశ్యపస-అరవల్లి ప్రతాప్‌కుమార్-9-11-1985-మధ్యా॥ 2.15-విజయనగరం-ఉత్తర -4వ పాదం-5.9"-చామనఛాయ-**పౌరోహిత్యం**-నెలకు రూ.40వేలు-**కా.వి:** యస్.యస్.సి.,**కాంటాక్ట్:** ఏ.ఏ.సూర్యనారా యణ,7-1-185(పి),గోధుమగుమ రామనగర్,హైదరాబాద్,సెల్:9642197922.

**7.**వైదికి-వెలనాడు-కాణ్యన-గుర్లా రాఘవేంద్ర రవికుమార్-12-3-1985-సా॥4.10-గుంటూరు-అనూరాధ-1వ పాదం,5.6",ఎరుపు-బి.కామ్.,ఐటి.ఐ, డిప్లోమా, షోరూం మేనేజర్,హీరోహోండా,నెలకు రూ.15వేలు,**కా.వి:** ఫెయిర్,10/ఇంటర్,**కాంటాక్ట్:** డి.వి.సత్యనారాయణ,25-19-80,సంపత్‌నగర్,గుంటూరు,సెల్:9885646402.

**8.**వైదికి-వెలనాడు-హరితస-మల్లాది వెంకట నాగ సాయిరామ్-రాత్రి.2.45-విశాఖ-3వ పాదం-5.8" -చామనఛాయ-ఇంటర్,స్మార్తం**(పురోహితం)**,విజయవాడ,నెలకు రూ.20వేలు,స్వంత ఇల్లు,బాడుగలు రూ.13వేలు,**కా,వి:** 10వతరగతికంటే తక్కువ,గృహిణి,**కాంటాక్టు:** మల్లాది రామగోపాలశర్మ, 11-126-19, డబ్ల్యు.డి.రామవరప్పాడు,విజయవాడ,సెల్: 99491 41206.

**9.**వైదికి-వెలనాడు-హరితస-చింతలపాటి లక్ష్మీపతిశాస్త్రి-9-1-1988-మధ్యా॥ 2.00,మంగళగిరి-పుబ్బా-3వపాదం - 5.7"-ఎరుపు-బి.టెక్.,-టి.సి.యస్.గుర్గాన్,బిజినెస్ ఎనాలజిస్ట్-సం॥కి రూ.10లక్షలు-**కా.వి:** ఫెయిర్,బి.టెక్‌తో ఉద్యో గం,**కాంటాక్ట్:** సిహెచ్.శ్రీరామప్రసాద్,23-24-23,బి.టి.స్ట్రీట్,యస్.యన్.పురం, విజయవాడ,సెల్:9849940614.

తక్కువగా మాట్లాడడం,ఎక్కువగా పనిచేయడం ఉత్తముల లక్షణం.

# నరసరావు పేటలో డిసెంబరు5న వివాహ పరిచయవేదిక

గుంటూరు జిల్లా నరసరావుపేటలోని ప్రకాష్ నగర్,భువన చంద్ర టౌన్ హాల్‌లో శ్రీసాయిఉచిత బ్రాహ్మణ వివాహ సమాచార కేంద్రం వారి ఆధ్వర్యంలో 15వ రాష్ట్రస్థాయి బ్రాహ్మణ వధూవరుల వివాహ పరిచయవేదికను డిసెంబరు 3వతేదిన(ఆదివారం) ఉదయం ఉ॥ 8గం॥ల నుండి సా॥ 5గంటల వరకు జరుగుతుందని వేదిక అధ్యక్షులు ముప్పాళ్ళ శివప్రసాదరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరిచయవేదికకు అఖిల భారత బ్రాహ్మణ వివాహ సమాచార కేంద్ర సమాఖ్య అధ్యక్షులు కొప్పనపు వెంకట బలరామకృష్ణమూర్తి ముఖ్య అతిధిగాను,ప్రముఖ నేత్రవైద్యులు డా॥పోపూరి గోపాల కృష్ణమూర్తి,నరసరావుపేట హిందూ హైస్కూలు డైరెక్టర్ పి.వి.రావు,శ్రీవెంకటేశ్వర టీ ట్రేడర్స్ అధినేత మంచికంటి వెంకటేశ్వరరావు పాల్గొననున్నారు.వివరాలకు: 9247332807,9550209374,9849215014 సంప్రదించవచ్చు.

# చెన్నైయ్‌లో నవంబరు 5వ వివాహవేదిక

శ్రీలక్ష్మీనారాయణ పరిణయ వేదిక వారి ఆధ్వర్యంలో తెలుగు బ్రాహ్మిణ్ పరిచయవేదిక నవంబరు 5వతేదీన చెన్నైయ్‌లోని అవడి పూనమల్లి అవడి హైస్కూలు సమీపంలోని వివేకానంద నగర్,జైగోపాల్ గరోడియా వివేకానంద విద్యాలయలోని ఆది శంకరాచార్య కల్చరల్ రీసెర్చ్ ట్రైనింగ్‌లో ఏర్పాటు జరిగింది. వివరాలకోసం: 09989991112,7331115662ను సంప్రదించవచ్చు.

## జనవరి 28 చెన్నైయ్‌లో వధూవరుల పరిణయ వేదిక

చెన్నైయ్‌లోని తెలుగు బ్రాహ్మణ మహాసభవారి ఆధ్వర్యంలో జనవరి 28వతేదీన వధూవరుల పరిణయ వేదిక టి.నగర్‌లోని 72బాజుల్లారోడ్,శ్రీరామకృష్ణ మిషన్ మెట్రిక్యులేషన్ హయ్యర్ సెకండరీ స్కూలులోగల ఇన్‌ఫోసెస్ హాలునందు జరుగును.వివరాలకు: 040--24742091,సెల్:9962768780.ను సంప్రదించవచ్చు.

**ఈకూపన్ పంపుతూ మీ అబ్బాయి లేదా అమ్మాయి వివరాలు మాత్రమే ప్రచురించుటకు రూ.100/- (నెలకు)ఫోటోతో అయితే రూ.200/- పంపితే ప్రచురిస్తాము.వరుసగా 6నెలలకు రూ.500/-, ఫోటోతో 6నెలలకు రూ.1000/- చెల్లించాలి.**

ఇంటిపేరుతోసహాపూర్తిపేరు:..........................................................................................

పుట్టిన తేది:..........................

నెల:...............................సంవత్సరం:..................................

శాఖ..................................       గోత్రం:..............................

నక్షత్రం:..................................

చదువు:........................................

ఎత్తు:..................................రంగు:............................

ఉద్యోగ వివరాలు:.......................................................జీతం వివరాలు (నెలకు)రూ..................

కావలసిన వధువు/వరునికి ఉండాల్సిన లక్షణాలు:......................................................................

..........................................................................................................................

పూర్తి చిరునామా::-...................................................................................................

..........................................................................................................................

ఫోన్:.............................. సెల్:..................................

సంబంధిత వ్యక్తి సంతకం

Edited,Printed,Published & Owned by Oruganti Mallik,5/51,Sivalayam Street, Markapur- 523316,Prakasam Dt,A.P.Cell:9966250595,
Printed at Sri Saisannidhi Offset,5/51,Sivalayam Street, Markapur- 523316,Ph:08596-222325,Editor:Oruganti Mallik

Type-5

## బ్రాహ్మణ సేవా సంఘ నిర్వాహకులకు శుభవార్త.

యజ్ఞోపవీతం పత్రికకు 10 మంది వార్షిక చందాలు రూ. 2000/- కట్టించిన వారికి ఒకరికి ఏడాది పాటు పత్రిక ఉచితంగా పంపగలం. అలా 20 మందికి ఇద్దరికి, 30 మందికి ముగ్గురికి, 40 మందికి 4 గురికి, 50 మందికి 5 మందికి యజ్ఞోపవీతం పత్రిక ఉచితంగా పంపబడును. అంతేగాక సంఘ అధ్యక్ష, కార్యదర్శులు, కోశాధికారుల ఫోటోలతో సంఘం గురించి, సంఘ కార్యక్రమాలను ఒక పేజీల్లో ఉచితంగా ప్రచురించబడును.

Type-6

## యజ్ఞోపవీతం మరియు సాయిసన్నిధి రెండు పత్రికలకు

జీవిత చందా రూ. 2000/-, రూ. 2000/- మొత్తం రూ. 4000/- చెల్లిస్తే యజుర్వేద సంధ్యా వందనం వి.సి.డి. + సంధ్యా వందన పుస్తకం + గాయిత్రీమాత ఫోటో + శ్రీ సాయి సత్‌చరిత్ర పారాయణ గ్రంథం + బాబా ఒరిజనల్ ఫోటో + బాబా మల్టీకలర్ ఫోటో పంపుతూ మీరు సూచించే ఇద్దరు వ్యక్తులకు సాయిసన్నిధి, యజ్ఞోపవీతం పత్రికలు ఏడాది పాటు ఉచితంగా పంపబడును.

ఈ సదవకాశం అక్టోబరు 1 నుండి డిశంబరు 31 వరకు మాత్రమే.

యజ్ఞోపవీతం + సాయిసన్నిధి పత్రికలు 2 సం॥రాలు రూ. 800/-లు చెల్లించిన సాయిబాబా పారాయణ గ్రంథం + బాబా ఫోటో ఉచితంగా పంపబడును.

# యజ్ఞోపవీతం వారి వివాహ బంధం - 5




ఈ ప్రత్యేక సంచికలో సుమారు 600 మంది అమ్మాయిలు, అబ్బాయిల వివరాలు, వారి చిరునామా, సెల్/ఫోన్ నెంబర్లతో కలదు. ఈ జాబితాలో అన్ని వయసులవారు, అన్ని శాఖలవారికి ఉపయోగపడును. ఈ ప్రత్యేక సంచిక ఈ ఇంటి వివాహ బంధం ఏర్పరచుతుంది.

ఇక ఎందుకు ఆలస్యం వెంటనే మాకు రూ. 300/- M.O. / D.D. పంపిన D.T.D.C. కొరియర్‌లో పుస్తకం పంపబడును. ఇతర గ్రామాలు మరియు రాష్ట్రాల వారు 320/- కట్టిన రిజిష్టర్ పోస్టు ద్వారా పంపబడును




**యజ్ఞోపవీతం వివాహ బంధం- 4** 988 మంది వధూవరుల జాబితా రూ. 300/-

**యజ్ఞోపవీతం వివాహ బంధం- 4 + 5** తీసుకునే వారికి కేవలం రూ. 500/-లు పంపిన కొరియర్‌లో పంపగలరు. గ్రామీణ ప్రాంతాలవారు, ఇతర రాష్ట్రాలవారు రూ. 30/- అధనంగా పంపవలెను.

Licensed to Post Without Prepayment No. PMCK/RNP/Yagnopaveetham -2016-2018 Despatch Date : every Month 4th
November 2017 YAGNOPAVEETAM R.N.I. No. : APTEL 20595/2007, Postal Licence No. LRNP/YV/NDL 2/1-1-2017 to 31-12-2018

Website : www.tripuranthakambrahmanasatram.com
E-Mail : abnas.tripuranthakam@gmail.com

Cell : 9966250595
9440458966





# అఖిల బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం

రి.నెం. 49/11

## శ్రీ బాలత్రిపుర సుందరీదేవి దేవస్థానం దగ్గర, త్రిపురాంతకం, ప్రకాశం జిల్లా.

అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయం : 5/51, శివాలయం వీధి, మార్కాపురం. ప్రకాశం జిల్లా.

శ్లో॥ వారణాశ్యామ్ ఏకలక్షంతు । గయాయాం ద్విలక్షకం ॥ ప్రయాగే సప్త లక్షంతు ।
గోసమేతంతు శ్రీ గిరౌ ॥ పశ్చిమోత్తం పూర్వంచ । దక్షిణ ద్వారమేవచ ॥

భావం : కాశిలో లక్ష మందికి, గయలో 2 లక్షల మందికి, ప్రయాగలో 7 లక్షల మందికి భోజనం పెట్టిన ఎంత పుణ్యమో, శ్రీశైల ప్రాగ్ద్వారము గు ఈ త్రిపురాంతక క్షేత్రమునందు ' ఒక ముద్ద ' పెట్టినను అంతటి పుణ్యం లభించును.

మీ పెళ్ళి రోజు, పుట్టిన రోజు లేదా మీ పితరుల జ్ఞాపకార్థం మీరు కోరిన తిథి లేదా తేదిన **శాశ్వత అన్నదానము** ఒక రోజు అన్నదానం జరుగుటకు రూ. 2,116/- లు.



**మన సత్రంలో గోశాల వున్నది.**
**గోశాలకు విరాళము ఇవ్వదలచినవారు**
ఒక నెల పశు గ్రాసమునకు : రూ. 5,116/- లు,
గో పూజకు : రూ. 216/- లు, చెల్లించవలయును.

**కార్తీకమాస సందర్భముగా వచ్చే భక్తులకు ఒకరోజు అన్నదానం నిర్వహించుటకు దాత పేరు మీద రూ. 2,000/- చెల్లించిన వారి పేరు గోత్ర నామాలతో నిర్వహించి, ప్రసాదం, ఫోటో పంపబడును.**

**అపర కర్మ కార్యక్రమాలు :** తద్దినం / ఏడూడి కార్యక్రమములు ఈ సత్రంలో నిర్వహించుకునే వసతి కలదు. ముందుగా మాకు తెలిపిన ఆ తేదీల యందు రిజర్వేషన్ చేసి అన్ని వసతులు కల్పించబడును.

అఖిల బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం SBI Markapur Online SB A/c. No. 32192389779 / IFS Code SBIN0012918 లో జమచేసి మాకు తెలిపిన మీకు రిజిష్టర్ పోస్ట్‌లో శాశ్వత అన్నదాన బాండును, రశీదును పంపబడును. SBI Online Tripuranthakam Current A/c No. 34626606882, IFS Code SBIN0003728 కు నేరుగా జమ చేయవచ్చు.

అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్ : 5/51, శివాలయం వద్ద, మార్కాపురం-523 316. ప్రకాశం జిల్లా. సెల్ :9966250595

ఇట్లు : **అఖిల బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం, త్రిపురాంతకం, ప్రకాశం జిల్లా.**

Cover Page Designed & Printed at : Sri Gopikrishna Offset, Markapur

Edited, Printed, Published & Owned by :Oruganti Mallik, 5/51,Sivalayam Street, Markapur-523316., Prakasam Dt., Cell : 9440458966,
Printed at Sai sannidhi offset , 5/51, Sivalayam Street, Markapur, Ph:08596-222325. Editor : ORUGANTI MALLIK